
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మహబూబ్‌నగర్


సంబరాల జీవితం సౌభాగ్యాల సౌరభం
KAPIL GROUP కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital

Published from Mahabubnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

24-12-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 323 పేజీలు: 10+4 వెల: 6.50

## 'ముఖ గుర్తింపు'తో కాలేజీలు కళకళ



ప్రభుత్వ జూ. కాలేజీల్లో పని తీరు మెరుగుపడిందన్న అధికారులు

డిఐఇ శాఖల్లో కీలక సంస్కరణలు

విద్యార్థులు గైర్హాజరైతే తల్లిదండ్రులకు తెలుగు, ఇంగ్లీషులో సందేశాలు

బోధన, బోధనేతర సిబ్బందిలో కూడా పెరిగిన హాజరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు 23:** గతానికి భిన్నంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మెరుగైన పనితీరుతో ముందుకు సాగుతున్నాయి. ప్రతి పనిలో కచ్చితత్వం, పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలనే ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచనలకు అనుగుణంగా డైరెక్టరేట్ ఆఫ్ ఇంటర్మీడియట్(డిఐఇ)ముందుకు సాగుతోంది. విద్యార్థుల హాజరు శాతం పెంపు, పకడ్బందీగా ప్రాక్టికల్స్, పరీక్షల నిర్వహణ... బోధన, బోధనేతర సిబ్బందికి (టీచింగ్, నాన్‌టీచింగ్) అవసరమైన పాలనపరమైన సేవలను అందు బాటులోకి తీసుకొచ్చారు. మానవ వనరుల నిర్వహణ వ్యవస్థ (హెచ్‌ఆర్‌ఎంఎస్) బలోపేతంతో పాటు డిఐఇలో తీసుకువచ్చిన పలు మార్పులతో మంచి ఫలితాలు వస్తుండడంతో మిగతా శాఖలు సైతం వాటిని అందిపుచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి, ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రంలో ఉన్న 430 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ముఖ గుర్తింపును (ఫేషియల్ రిక్నగైజేషన్) కచ్చితంగా అమలు చేస్తున్నారు. దీంతో ఇంటి దగ్గర నుంచి కళాశాలకు బయలుదేరిన విద్యార్థులు నేరుగా కళాశాలలకే వస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం ముఖ గుర్తింపు.. దాని ఆధారంగా కళాశాల నుంచి తల్లిదండ్రుల మొబైల్ ఫోన్లకు వెళుతున్న సందేశం.. ఒక వేళ విద్యార్థి కళాశాలకు రాకపోతే ఆ సమాచారం తెలుగు/ఇంగ్లిషు భాషల్లో తల్లిదండ్రులకు వెళుతోంది. దాంతో తల్లిదండ్రులకు తమపిల్లలు కళాశాలకు వెళ్లింది లేనిది తెలిసి >>2



మంగళవారం కార్యదర్శుల సమావేశంలో మాట్లాడుతున్న సిఎం రేవంత్

క్యూర్, ప్యూర్, రేర్ అభివృద్ధికి అన్ని విభాగాలు సిద్ధం కావాలి

3 నెలలకోసారి కార్యదర్శుల పనితీరుపై సమీక్షిస్తా

26లోపు అద్దెభవనాల్లోని ప్రభుత్వ ఆఫీసులు ఖాళీ చేయాలి

ఉద్యోగుల వివరాలు జనవరి 26లోగా అందించాలి

కార్యదర్శులతో సమీక్షలో సిఎం రేవంత్

## 'విజన్'పై తక్షణ కార్యాచరణ



సమావేశానికి హాజరైన కార్యదర్శులు, పోలీసు అధికారులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్23:** అన్ని విభాగాలు సమత్వయంతో సమర్థవంతంగా పనిచేస్తే తెలంగాణ రైజింగ్ విజన్ 2047 భవిష్యత్తు లక్ష్యాలను అలవోకగా సాధించగలమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. విజన్ అంటే కేవలం ప్రచారానికి పరిమితమనే అపోహను తిప్పికొట్టేలా, విజన్లో ఉన్న ప్రతి అంశం అమలు చేసేందుకు వెంటనే నడుం బిగించాలని అన్ని విభాగాల ఉన్నతాధికారులకు సీఎం అప్రమత్తం చేశారు. రాష్ట్రానికి ఒక భవిష్యత్తు ప్రణాళిక, కార్యాచరణ దిశగా ప్రభుత్వం అమలు చేస్తున్న క్యూర్, ప్యూర్, రేర్ అభివృద్ధికి అన్ని విభాగాలు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో సిఎం రేవంత్‌రెడ్డి అన్ని శాఖల ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు.ఈ రెండేళ్లలో కొన్ని విజయాలు సాధించాం, కొన్ని ప్రణాళికలు రూపొందించుకున్నాం. గతంలో ఎనర్జీ, ఎడ్యుకేషన్, ఇరిగేషన్, హెల్త్ లాంటి వివిధ శాఖలకు సంబంధించి ఒక పాలసీ లేకపోవడంతో కొన్ని సమస్యలు వచ్చాయి. అందుకే ముఖ్యమైన విభాగాల్లో పాలసీలు అమలు చేశాం.. అని సీఎం అన్నారు.

రాష్ట్రానికి పాలసీలతో పాటు భవిష్యత్తు ప్రణాళిక ఉండాలని తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసుకున్నామని సీఎం గుర్తు చేశారు.రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించుకుంటున్నామని, ప్రభుత్వం ఎంత గొప్ప కార్యాచరణ తీసుకున్నా, అది నూటికి నూరుపాళ్లు విజయవంతం కావాలంటే అధికారుల >>2



ఆకాశాన్ని తాకిన పసిడి ధరలు 2లో

రూ. 1.40 లక్షలు దాటిన పదిగ్రాములు



మంగళవారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీని మర్యాదపూర్వకంగా కలిసిన జావెలిన్ ఛాంపియన్ నీరజ్ చోప్రా - 2 లో

వాయు కాలుష్యంతో ఢిల్లీ ఉక్కిరిబిక్కిరి 5లో

ప్రమాదకర స్థాయికి చేరిన గాలి నాణ్యత






## మేము నేరస్తులమే.. భారత్ నుంచి పారిపోయి వచ్చాం

లలిత్‌మోడీ, విజయ్‌మాల్యల సంచలన విడియో

**లండన్, డిసెంబరు 23:** బ్యాంకులను మోసం చేసి రుణాలు ఎగ్గొట్టినట్లు అభియోగాలు ఎదుర్కొంటున్న విజయ్‌మాల్యా, ఐపిఎల్ కుంభకోణం ప్రధాన నిందితుడు లలిత్‌మోడీలు ఇద్దరూ కూడా బ్రిటన్‌లో బసచేసిన సంగతి తెలిసిందే. ఇటీవల ఒక ఈవెంట్‌లో పాల్గొన్న వీరు తామిద్దరం భారత్‌నుంచి ఉద్దేశ్యపూర్వకంగా పరారీలో ఉన్న నేరస్తులం అని అని చెప్పుకుంటూ సోషల్ మీడియాలో ఒక వీడియోను షేర్ చేశారు. దీంతో ఇది సోషల్ మీడియాలో వైరల్ కాగా కేంద్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. లలిత్ మోడీ తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ వీడియోను పోస్ట్ చేస్తూ నేను మళ్లీ ఇంటర్‌నెట్‌ను షేక్ చేయడానికి ఏదైనాచేస్తాను. మీకోసం ఇది. అసూయతో మీ గుండెలు మండిపోని >>2

## విబి జీ రామ్‌జీతో గ్రామాల్లో నవశకం

సోనియా, రాహుల్, ప్రియాంక నిజంగా గాంధీ కుటుంబమా?

కెసిఆర్ పాలమూరు ద్రోహి: మీడియాతో ఎంపి డికె అరుణ



**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 23,ప్రభాత వార్త:** ఇందిరా గాంధీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఏమైనా గాంధీ కుటుంబమా అని మహబూబ్‌నగర్ ఎంపీ డికె అరుణ ప్రశ్నించారు. గాంధీ దేశం మొత్తం ఆరాధిస్తుందని ఆయన అదరు ఆయనను గౌరవిస్తారని వారి సొంతం కాదని చెప్పారు. మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. వికసిత్ భారత్ జీ రామ్ జీ బిల్లుతో గ్రామాల్లో నూతనశకం మొదలైందని ఎంపీ అన్నారు. బీహార్ ఎన్నికలల్లో ఎస్‌ఐఆర్ అంశంతో కేంద్రం పైన బురదజల్లే ప్రయత్నం చేశారని చెప్పారు. బిజెపి మూడవ సారి అధికారంలోకి వస్తే ఓటు చోరీ అంటున్నారని కదా, 60 ఏళ్ల కాంగ్రెస్ అధికారంలో ఉంది.. మరి అప్పుడు ఓటు చోరీ అయ్యిందా.. కాంగ్రెస్ నేతలు చెప్పాలన్నారు. పేదలకు పని కల్పించాలని కేంద్రం సంకల్పంతో ఉపాధి హామీ పథకంలో మార్పులు తెస్తూ.. జీ రామ్ జీ బిల్లును కేంద్రం చట్ట సవరణ చేసిందన్నారు.

గ్రామాల్లో వ్యవసాయ పనులు ఉన్నప్పుడూ.. నాట్లు, కోతల సమయంలో 60 రోజులు హాలీడే ఇవ్వడం..రైతులకు కూలీల కొరత లేకుండా తీసుకున్న నిర్ణయమని స్పష్టంచేశారు. గతంలో వంద రోజులు పని కల్పిస్తే..ప్రస్తుతం 125 రోజులకు పని రోజులు పెంచడం జరిగిం దన్నారు. కెసిఆర్ మరోసారి పాలమూరు ప్రాజెక్ట్ గురించి మాట్లాడుతున్నారని, పాలమూరు జిల్లాకు న్యాయం చేయాలనే చిత్తశుద్ధి లేదన్నారు. ఆర్డీ ఎస్‌తో ఆంధ్రా-తెలంగాణ సెంటిమెంట్ రెచ్చగొట్టా రని, పదేళ్లలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌లో మిగిలిన 10శాతం పనులు పూర్తి చేయలేదు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్‌కోసం తాను మంత్రిగా పట్టుబట్టి జీవో తెస్తే...కెసిఆర్ అధికారం లోకి వచ్చాక.. పాలమూరు ప్రాజెక్ట్ డిపిఆర్ మొత్తం మార్చారని వివరించారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ డిపిఆర్ ఒక్కటే కేంద్రం పంపారా.. చెప్పాలని డిమాండ్ చేశారు.



మంగళవారం హత్యకేసులో తొమ్మిదిమంది ముద్దాయిలను రిమాండుకు తరలిస్తున్న పోలీసులు

## ముగ్గురి హత్యకేసు 9 మందికి జీవిత ఖైదు

భూపాలపల్లి కోర్టు సంచలన తీర్పు


**కాటారం, డిసెంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గంగారం గ్రామంలో భూతగాదాల కక్ష్యలో ముగ్గురిని దారుణంగా నరికి చంపిన తొమ్మిది మంది ముద్దాయిలు అయిన లావుడ్య మహంకాళి నాయక్, లావుడ్య భాస్కర్, లావుడ్య సర్దార్, లావుడ్య బాపు నాయక్, లావుడ్య కౌసల్య, లావుడ్య సారయ్య, లావుడ్య బాపు నాయక్, లావుడ్య సమ్మయ్య, అజ్మీర రాజ్ కుమార్ లకు జీవిత ఖైదు విదిస్తూ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ రమేష్ బాబు మంగళవారం సంచలన తీర్పు ఇచ్చారు. కేసు యొక్క పూర్వోపరాల ప్రకారం..కాటారం >>2

## మాజీ డిజిపి మహేందర్ రెడ్డి మరో దఫా విచారణ?

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్‌ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావు విచారణ కొన సాగుతోంది. పోలీసు కస్టడీలో వున్న ప్రభాకర్ రావును జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌లో మంగళవారం సిట్ బృందంలోని సభ్యుడైన రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సహా మరో ఇద్దరు అధికారులు ఏడు గంటలకు పైగా విచారించారని తెలిసింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ప్రభాకర్‌రావును రెండవ దఫా పోలీసు కస్టడీలోకి తీసుకున్న తరువాత వరుసగా నాలుగవ రోజు కూడా ఆయనను సిట్ బృందం అధికారులు విచారించారు.

ఈ క్రమంలో బిఆర్‌ఎస్ హయాంలో కీలక స్థానాల్లో వున్న ఐఎఎస్, ఐపిఎస్ అధికారులకు సిట్ బృందం తాఖీదులు జారీ చేసి ఇందులో కొందరి వాంగ్మూలం తీసుకోవడం విదితమే.

ఇందులో భాగంగా మాజీ డిజిపి మహేందర్ రెడ్డి వాంగ్మూలాన్ని మ రోసారి తీసుకోవాలని సిట్ బృందం భావిస్తున్నట్లు సమాచారం. ఒకటి రెండు రోజుల్లో ఆయనను విచారించి ఫోన్ >>2





మంగళవారం సింగరేణి జెవిఆర్ ఓపెన్ మైన్‌ను పరిశీలిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి

# సింగరేణి జెవిఆర్ ఓపెన్ మైన్‌ను పరిశీలించిన డి.సిఎం భట్టి

**సత్తుపల్లి డిసెంబర్ 23 ప్రభాతవార్త:** సత్తుపల్లి సింగరేణి ఏరియాలోని జలగం వెంగళరావు ఓపెన్ మైన్‌ను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క, అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. మొదట వ్యూపాయింట్ నుంచి మైన్ పరిశీలించిన డిప్యూటీ సిఎం తదుపరి మైన్ లోపలికి వెళ్లారు. ఓపెన్ మైన్‌ను ఎలా ప్రారంభిస్తారు, ఎన్ని పొరలు ఉన్నాయి, మైన్‌లో బొగ్గు ఎలా తీస్తారు, ఏ రకమైన బొగ్గు ప్రస్తుతం ఇక్కడ లభిస్తుంది, తీసిన బొగ్గును ఎలా బయటికి పంపిస్తారు, 24 గంటల పాటు మైన్ పనిచేస్తున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాకి సంబంధించి సౌకర్యాలు ఎలా ఉన్నాయి తదితర విషయాలను డిప్యూటీ సిఎం సింగరేణి అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొత్తం వాహనాలు ఎన్ని వినియోగిస్తున్నారు, శాశ్వత సిబ్బంది, కాంట్రాక్టు సిబ్బంది ఎంతోమంది ఉన్నారు .వారి వేతనాల చెల్లింపు ఏ లెక్కల్లో చేస్తారు అనే విషయాలను డిప్యూటీ సిఎం సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం మైన్‌లో ఉత్పత్తి అవుతున్న బొగ్గుకు మార్కెట్లో ఏ ధర పలుకుతుంది, బొగ్గు తీసే క్రమంలో రవాణా నేపథ్యంలో ఎలాంటి రక్షణ చర్యలు చేపడుతున్నారు వంటి విషయాలు అడిగి తెలుసుకున్నారు. మైన్ నుంచి బయటికి వచ్చిన తర్వాత నేరుగా కోల్ డిస్పాచ్ సెంటర్ కు వెళ్లి అక్కడి నుంచి బొగ్గు ఎలా బయటికి వెళ్తుంది ఏఏ ప్రాంతాలకు వెళ్తుంది తదితర వివరాలను డిప్యూటీ సిఎం అధికారులను అడిగి తెలుసుకున్నారు. డిప్యూటీ సిఎం వెంట వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సిఎండి కృష్ణ భాస్కర్, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, సింగరేణి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్, జే వి ఆర్ ప్రాజెక్ట్ అధికారి ఎన్వీఆర్ ప్రహ్లాద్ ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానిమోడీని కలిసిన జావెలిన్ ఛాంపియన్ నీరజ్‌చోప్రా

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** జావలిన్‌ప్రపంచ ఛాంపియన్ నీరజ్‌చోప్రా తన భార్య హిమానిమోర్‌తో కలిసి ప్రధాని నరేంద్రమోడీని ఆయన నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసారు. క్రీడాంశాలతోపాటు వివిధ దేశాల్లో జరిగిన క్రీడా ఈవెంట్లపైనా ఇద్దరిమధ్య విస్తృత స్థాయిలోచర్చకు వచ్చింది. 2020 టోక్యో ఒలింపిక్స్‌లోనే చోప్రా భారత జావెలిన్ క్రీడలో చరిత్రసృష్టించారు. ప్రపంచ అథ్లెటిక్స్‌లో ప్రపంచ స్థాయి స్వర్ణపతకం సాధించారు. 2023 ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లోకూడా స్వర్ణపతకం సాధించిన చోప్రా 2024 ప్యారిస్ ఒలింపిక్స్‌లో వెండి పతకంతోనే సరిపెట్టుకోవాల్సివచ్చింది. అథ్లెటిక్స్‌లో ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన మొట్టమొదటి జావెలిన్ క్రీడాకారుడుగా నీరజ్‌చోప్రా నిలిచారు. 27 ఏళ్ల చోప్రా అనేక బంగారు పతకాలు ఆసియాక్రీడలు, కామన్వెల్త్‌క్రీడల్లోను సాధించారు. అలాగే డైమండ్‌లీగ్ టోర్నమెంట్లలో కూడా సాధించారు. జావెలిన్‌ను 90.23 మీటర్లు విసిరి క్రీడల్లోనే రికార్డుసాదించారు. హర్యానాలోని ఖాంద్రాలో జన్మించిన నీరజ్‌చోప్రా జావెలిన్‌లో తన ప్రతిభను దశదిశలా చాటిచెప్పారు. నీరజ్‌చోప్రాను లోక్‌కల్యాణ్‌మార్గ్ నివాసంలో కలిసానని, ఇరువురిమధ్య క్రీడలతోపాటు అనేక అంశాల్లో అర్ధవంతమైన చర్చలుజరిగాయని ప్రధానిమోడీ తన సోషల్‌మీడియాలో పోస్టుచేసారు.

# కోర్ అర్బన్ ఏరియాలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు: సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు23:** కోర్ అర్బన్ ఏరియాలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సీఎం ఎ.రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. కార్పొరేట్ తరహాలో సర్కారు స్కూళ్లలో నమోదు శాతం పెంచేందుకు రవాణా సదుపాయం, బ్రేక్ ఫాస్ట్, మిడ్ డే మీల్స్ అమలు దిశగా ప్రణాళికలుండాలని సూచించారు. మంగళవారంకార్యదర్శులతో సమావేశం సందర్భంగా పలు కీలక అంశాలను సమీక్షించారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీలన్నింటా టీచింగ్ హాస్పిటల్సును అద్భుతమైన వైద్యసేవలందించేలా తీర్చిదిద్దాలని సీఎం సూచించారు.

# కాలేజీలు కళకళ

>> పోతోంది. వారి దృష్టి తమపై ఉందనే విషయం పిల్లలకు తెలియడంతో కళాశాల పేరుతో విద్యార్థులు బయటకు వెళ్లే అవకాశం తగ్గిపోయింది. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 430 ప్రభుత్వ కళాశాలల్లో 1,47,465 మంది విద్యార్థులున్నారు. వీరిలో ప్రతి రోజు 90 శాతానికి మంది కళాశాలలకు హాజరవుతున్నారు. విద్యార్థుల మాదిరే అన్ని కళాశాలలు, కార్యాలయాల్లోని బోధన, బోధనేతర సిబ్బంది హాజరును ముఖ గుర్తింపు తీసుకుంటున్నారు. దీంతో ఉద్యోగుల హాజరుశాతం మెరుగుపడడంతో పాటు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, సహకార, కెజిబివి, సంక్షేమ గురుకులాలల పరిధిలోని కళాశాలల్లో గతంలో ప్రాక్టికల్స్ నిర్వహణ నామమాత్రంగా సాగేది. కానీ ప్రాక్టికల్స్ కచ్చితంగా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సిఎం ఎ.రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రాక్టికల్స్‌లో పాల్గొనకపోతే విద్యార్థులకు ఆయా అంశాల్లో జ్ఞానం కొరవడి అది ఉన్నత విద్య సమయంలో ఇబ్బందికరంగా తయారవుతున్న విషయం సీఎం దృష్టికి వచ్చింది. సీఎం ఆదేశాల మేరకు అన్ని కళాశాలల్లో ప్రాక్టికల్స్ పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. ఫైనల్ ఎగ్జామినేషన్ సమయంలోనూ ప్రాక్టికల్స్ విషయంలో ఏమాత్రం అలసత్వం చేయకూడదని సీఎం స్పష్టం చేశారు. ప్రాక్టికల్స్ నిర్వహణలో తీసుకువచ్చిన ఈ మార్పులతో రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల పరిధిలోని 10 లక్షలకుపైగా ఇంటర్ విద్యార్థులకు థియరీతో పాటు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెరుగుతోంది. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ గతంలో ఓ ప్రహసనంగా ఉండేది. పరీక్ష పేపర్ల తయారీ కేంద్రం నుంచి స్ట్రాంగ్ రూంకి. అక్కడి నుంచి జిల్లా కేంద్రాల్లోని పోలీస్ స్టేషన్లకు అక్కడి నుంచి కళాశాలలకు తరలింపు ఉండేది. ఈ క్రమంలో సరైన ఏర్పాట్లు లేకపోవడంతో పలుమార్లు లీకేజీల సమస్య ఉండేది. విద్యార్థులు తీవ్రంగా నష్టపోయేవారు. ఇప్పుడు తయారీ కేంద్రం నుంచి పరీక్ష నిర్వహణ కేంద్రం వరకు ప్రతి దశలో తరలింపునకు సంబంధించి వాహనానికి జీపీఆర్ఎస్ ఏర్పాటు చేసి దానిని మానిటరింగ్ చేస్తారు. అలాగే విద్యార్థులకు ఇచ్చే పరీక్ష పేపర్, బుక్‌లెట్ పై కోడ్ ఏర్పాటు చేస్తారు. దీంతో ఏ దశలో ఎక్కడ అది తొలుత స్కాన్ అయింది వెంటనే తెలిసిపోతుంది. నీళ్లలో పడినా తడిచిపోని బుక్‌లెట్‌ను విద్యార్థులకు ఈ దఫా ఇవ్వనున్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు సంబంధించి ప్రతి ఏటా పలు రకాల సమస్యలు ఎదురవుతున్నాయి. ఇందులో ప్రధానమైనది పలు కళాశాలల్లో విద్యార్థుల నుంచి ఫీజు వసూలు చేసినా సకాలంలోనో లేక అసలో ఆ ఫీజును బోర్డుకు చెల్లించడం లేదు. ఫలితంగా పరీక్షల ప్రారంభమయ్యే రోజు వరకు హాల్ టిక్కెట్ల విషయంలో గందరగోళం నెలకొంటోంది. పరీక్షలకు ముందు రోజు విషయం బయటకు తెలుస్తుండడంతో అప్పటికప్పుడు బోర్డు కొత్తగా పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి వస్తోంది. ఇక ముందు ఆ సమస్య తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం ఎంత మంది విద్యార్థులున్నారు.. ఎంత మంది ఫీజు చెల్లించారనేది ఎప్పటికప్పుడు దాని కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మాడ్యూల్‌లో అప్‌డేట్ అవుతోంది. నిర్దేశిత సమయంలోగా ఎక్కడైనా విద్యార్థులు ఫీజులు చెల్లించకపోతే అందుకు సరైన కారణాలను ప్రిన్సిపల్ తెలియజేయాల్సి ఉంటుంది. వెంటనే సంబంధిత విద్యార్థుల తల్లిదండ్రులకు ఆ సమాచారం అందుతుంది. దీంతో గతంలో మాదిరి సమస్యలు తలెత్తవు. అలాగే చాలా మంది విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరంలో కొన్ని సబ్జెక్టుల్లో ఫెయిల్ అవుతారు, కానీ ఆ విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేయరు, సెకండ్ ఈయర్ విద్యార్థులకు ఇచ్చే హాల్ టిక్కెట్లలో మొదటి సంవత్సరం ఏ సబ్జెక్టులో ఎన్ని మార్కులు వచ్చాయి, పాసయ్యారా, ఫెయిలయ్యారా అనేది ఉంటుంది. దాంతో విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు ఆ అంశంపై ముందుగానే స్పష్టత ఉంటుంది.

# మరో దఫా విచారణ?

>> ట్యాపింగ్ కేసులో అప్పట్లో ఏం జరిగిందనే దానిపై వాంగ్మూలం తీసుకునే వీలుంది. దీంతో పాటు ఇందులో ప్రభాకర్ రావు పాత్ర గురించి కూడా వివరాలు తీసుకునే వీలుందని సమాచారం. ఫోన్ ట్యాపింగ్ కేసులో అప్పట్లో ఎస్ఐబి బాస్‌గా వున్న ప్రభాకర్ రావు అతి చేసినట్లు పలువురు బ్యూరోక్రాట్లు ఇప్పటికే సిట్ అధికారులకు వాంగ్మూలం ఇచ్చినట్లు సమాచారం. తాము కొన్ని ఫోన్‌లకు అనుమతులు ఇవ్వగా ప్రభాకర్ రావు అంతకు పదింతల ఫోన్‌లను ట్యాపింగ్ చేసినట్లు వారు వాంగ్మూలంలో వెల్లడించినట్లు తెలిసింది. ఈ నెల 25వ తేదీతో ప్రభాకర్‌రావు పోలీసు కస్టడీ ముగియనుండడంతో ఈ లోపు ఆయన నుంచి మరింత సమాచారం రాబట్టడంతో పాటు బిఆర్ఎస్ హయాంలో కీలక స్థానాల్లోవున్న బ్యూరోక్రాట్లందరి వాంగ్మూలం తీసుకోవాలని సిట్ అధికారులు భావిస్తున్నారు. దీని తరువాత ప్రభాకర్‌రావు వెల్లడించిన వివరాలు, అప్పట్లో కీలక స్థానాల్లో వున్న బ్యూరోక్రాట్లు ఇచ్చిన వాంగ్మూలాలను సుప్రీం కోర్టుకు సిట్ బృందం అందించనుంది. అనంతరం ప్రభాకర్ రావు విషయంలో ఏం చేయాలనే దానిపై తుది నిర్ణయం తీసుకునే వీలుంది.

# ఎస్సెల్బీసీ మూడేళ్లలో పూర్తి: మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** ఎస్ఎల్ బిసి రాబోయే మూడేళ్లలోనే పూర్తి చేసి ఉమ్మడి నల్లగొండకు నీటిని ఇస్తామని ఉమ్మడి మహబూబ్ నగర్,నల్లగొండకు జీవనరేఖలాంటి కృష్ణానదిని ఆంధ్రకు ధారదత్తంచేసి కుట్రలు చేసిన ఘనులు కెసిఆర్, హరీష్‌రావులని తెలంగాణ నీటిపారుదల పౌర సరఫరాలశాఖమంత్రి నల్లమడ ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం సచివాల యంలో మాట్లాడుతూ కెసిఆర్ హయాంలో శ్రీశైలం నుంచిరోజుకు 13.35 టిఎంసిల నీరు తరలించు కొనిపోయే మౌలిక వసతులు నిర్మాణం చేయబడ్డా యని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో పదేళ్లలో ఆంధ్రప్రదేశ్ 727 టిఎంసిలు తరలించుకుపోతే కెసిఆర్ హయంలో 1442టిఎంసిల నీరు అక్ర మంగాతరలించుకుపోయిందని ఆవేదన చెందారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంకు కెసిఆర్ ప్రభుత్వం సిడబ్ల్యుసికి రూ.55.86 కోట్లు అంచనా వ్యయం అవుతోందని డిపిఆర్‌లో పేర్కొందని అందులో ఆయన ఖర్చుచేసింది 27వేలకోట్ల లైనపుడు ఎలా 90శాతం పనులు పూర్తిచేశారని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రశ్నించారు.

# తక్షణ కార్యాచరణ

>> సహకారం ఉండాలని అభిప్రాయపడ్డారు. ఇప్పటికంటే పనితీరు మరింత మెరుగుపరుచుకోవాలని అధికారులను హెచ్చరించారు. పనితీరులో మార్పు రాకపోతే, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే గరం..నరం.. బేషరమ్గా వ్యవహరించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇకపై ప్రతీ నెల కార్యదర్శుల పనితీరుపై సమీక్ష ఉంటుందని, కార్యదర్శులందరూ తమ పనితీరు, శాఖల పురోగతిపై సీఎస్‌కు ప్రతీ నెల రిపోర్ట్ సమర్పించాలని ఆదేశించారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి మీ పనితీరుపై స్వయంగా తాను సమీక్ష నిర్వహిస్తానని సీఎం అన్నారు. ఐఏఎస్ అధికారులు ప్రతి పది రోజులకోసారి క్షేత్రస్థాయికి వెళ్లాలని, నెలలో కనీసం మూడు సార్లు తమ శాఖ పరిధిలో ఏం జరుగుతుందో క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాలని సీఎం ఆదేశించారు. అన్ని విభాగాల ఉన్నతాధికారులు జవాబుదారీతనంతో పని చేయాలన్నారు.శాఖల మధ్య, శాఖల అధికారుల మధ్య సమన్వయం లేకపోతే ఆశించిన ఫలితాలు రావని సీఎం అభిప్రాయపడ్డారు. అభివృద్ధి విషయంలో శాఖల మధ్య సమన్వయం చేసుకునేందుకు ఒక మెకానిజం ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించారు. రైజింగ్ విజన్ అమలుకు అన్ని విభాగాలు నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సీఎం రేవంత్రెడ్డి వివిధ అంశాలపై అన్ని శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, ఉన్నతాధికారులకు దిశా నిర్దేశం చేశారు. సచివాలయంలో మూడు గంటలకుపైగా జరిగిన ఈ సమావేశంలో సిఎం రామకృష్ణారావుతో స్పెషల్ సీఎస్లు, సీఎంవో అధికారులు, అన్ని శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీలు, సెక్రెటరీలు పాల్గొన్నారు. సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వ విభాగాలు, శాఖల్లో రెగ్యులర్, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన దాదాపు 10 లక్షల మంది ఉద్యోగులు పని చేస్తున్నారని అన్నారు. రెగ్యులర్,ఔట్ సోర్సింగ్,కాంట్రాక్ట్ ఉద్యోగులకు సంబంధించిన పూర్తి వివరాలు జనవరి 26 లోగా సీఎస్ కు అందించాలని అధికారులను ఆదేశించారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అందాల్సిన జీతాలు, ఈపీఎఫ్ అందుతున్నాయో లేదో సంబంధిత శాఖల అధికారులు పరిశీలించాలని సిఎం హెచ్చరించారు. ఉద్యోగాల డేటా విషయంలో పూర్తి బాధ్యతను అధికారులదేనని సీఎం హెచ్చరించారు. హైదరాబాద్తో పాటు రాష్ట్రమంతటా ప్రభుత్వ కార్యాలయాలు ఇకపై అద్దె భవనాల్లో ఉండకూడదని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. జనవరి 26 లోపు అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ ఆఫీసులను ఖాళీ చేసి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని ఆదేశించారు. ఖాళీ భవనాలు అందుబాటులో లేకపోతే, అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాలను గుర్తించాలని సీఎం అన్నారు. ఖాళీ స్థలాల్లో సొంత భవనాల నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయాలని చెప్పారు. నిర్ణీత గడువులోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఉన్న 113 మున్సిపల్ ఆఫీసులకు సొంత భవనాలున్నాయా.. ఎక్కడెక్కడ అద్దె భవనాలున్నాయో వెంటనే గుర్తించి నివేదిక అందించాలన్నారు. ప్రజలకు సేవలందించే ఆఫీసులు పట్టణాల్లో అందరికీ అందుబాటులో ఉండేలా కొత్త భవనాలు నిర్మించాలని ఆదేశించారు. ఇతర విభాగాలు, శాఖలకు చెందిన భవనాలుంటే వాటిని వినియోగించుకోవాలని, లేదంటే ఖాళీగా ఉన్న స్థలాలను గుర్తించి వెంటనే నిర్మాణాలకు అంచనాలు రూపొందించాలని సిఎం చెప్పారు. మున్సిపల్ ఆఫీసులతో పాటు అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ హాస్టళ్లు, అంగన్వాడీలు అన్నింటికీ సొంత భవనాలు ఉండేలా వెంటనే ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం సూచించారు. అందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేస్తుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల (సీఎస్ఎస్) నుంచి వచ్చే నిధులను అన్ని శాఖలు సద్వినియోగం చేసుకోవాలని సీఎం చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు వాటాగా చెల్లిస్తే, కేంద్రం దాదాపు 60 శాతం ఈ పథకాలకు నిధులు ఇస్తుంది. ఈ పథకాలతో దాదాపు రూ.3 వేల కోట్లు తెచ్చుకునే వీలుందని, అందుకు వీలుగా అన్ని శాఖలు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని, కేంద్ర ప్రభుత్వ విభాగాలతో సంప్రదింపులు జరపాలని సీఎం ఆదేశించారు. సీఎస్ఎస్ నుంచి వచ్చే నిధులకు అవసరమైన రాష్ట్ర వాటాను ఎప్పటికప్పుడు విడుదల చేయాలని ఆర్థిక శాఖను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన అనుమతులు, వివిధ విభాగాలకు సంబంధించి కేంద్రం వద్ద పెండింగ్లో ఉన్న అంశాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అందుబాటులో ఉంచాలని, వాటి పురోగతిని ప్రతి వారం సమీక్షించుకోవాలని సీఎం ఆదేశించారు.అన్ని ప్రభుత్వ శాఖలు జనవరి 31లోగా ఈ ఫైలింగ్ సిస్టమ్ అమలు చేయాలని సీఎం గడువు నిర్ణయించారు. కాగితాలు, ఫైళ్ల పట్టుకొని తిరిగే పరిస్థితి ఉండకుండా అన్ని ఆన్లైన్లోనే జరగాలని సీఎం ఆదేశించారు. అన్ని విభాగాలు తమ శాఖ పరిధిలోని కార్యక్రమాల అమలుకు సంబంధించి డాష్ బోర్డు సిద్ధం చేయాలని చెప్పారు. డాష్ బోర్డును సీఎస్, సీఎంవో డాష్ బోర్డులకు అనుసంధానం చేయాలని సూచించారు. దీంతో అన్ని శాఖల పర్యవేక్షణ సులభతరం అవుతుందని, పనితీరు మెరుగుపడుతుందని సీఎం అన్నారు.

# కృష్ణా బేసిన్ రైతాంగానికి మరణశాసనం రాసిన కెసిఆర్

## కేంద్ర జలశక్తి మాజీ సలహాదారు, మహారాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వెదిరే శ్రీరామ్

**హైదరాబాద్,డిసెంబరు 23,ప్రభాతవార్త:** కృష్ణానీటి పంపకాలలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఏకపక్షంగా వ్యవహరించి ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్లగొండజిల్లాలరైతాంగంకు మరణశాసనం రాశాడని కేంద్ర జలశక్తి మాజీ సలహాదారు, మహారాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వెదిరే శ్రీరామ్ ఆరోపించారు. మంగళవారం శ్యాం ప్రసాద్ ముఖర్జీ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తూ పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పరిగణలోకి తీసుకోకుండా 299 టిఎంసిలకు అపెక్స్‌కమిటీ మీటింగ్‌లో ఒప్పుకొని తెలంగాణలోని కృష్ణాబెసిన్ రైతాంగంకు తీరని అన్యాయం చేశారని దుయ్యబట్టారు.

ఎన్నికల సమయంలో కెసిఆర్ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పంపును ఒకదానిని ఆన్‌చేసి హడావుడి చేయడం తప్ప ఏ ఒక్క ఎకరానికి కూడా నీరు చేరలేదని శ్రీరామ్ విమర్శించారు. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ 1050 టిఎంసి నీటిని ప్రామాణికంగా తీసుకొని రెండు తెలుగు రాష్ట్రాలకు నీటిని కేటాయింపు చేయాలని కేంద్రప్రభుత్వం ట్రిబ్యునల్ విచారణ చేపట్టిందని తెలిపారు. రెండు రాష్ట్రాల నీటి కేటాయిం పులపై కొత్తగా ట్రిబ్యునల్‌వేయడం కేంద్రప్రభుత్వ గొప్పతనం అని స్వోత్క ర్షలు చెప్పకొన్నారు. ఆట్రిబ్యునల్‌లో ప్రణాళిక బద్ధంగా అడ్వకెట్లను పెట్టుకొని వాదించుకుంటే 650 టిఎంసి పైగా తెలంగాణకు నీటి వాటా వచ్చే అవకాశం ఉందన్నారు శ్రీరామ్ అభిప్రాయపడ్డారు. కృష్ణా నీటి పంప కాల విషయంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా చేసుకున్న 299 టిఎంసిల అగ్రిమెంటే తెలంగాణకు మరణశాసనంగా మారిందనిఇప్పుడు ఆయనగగ్గోలు పెట్టడం తగదనిఅన్నారు.

## వారం - వర్జ్యం

24-12-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం
హేమంత ఋతువు, శుక్లపక్షం
చవితి మ.1.08, మూల కార్తె
శ్రవణ ఉ.7.07, వర్జ్యం : ఉ.11.19-12.59
దు.ఉ.11.45 - 12.30
శుభసమయం : ఉ.9.30-10.15
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** ఇంటియందు శుభకార్యాలు దిగ్విజయంగా పూర్తి చేస్తారు. పుస్తక పఠనం యందు ఆసక్తిగా వుంటారు. వస్త్రలాభం.

**వృషభం:** పాలసీ రెన్యువల్ పట్ల అప్రమత్తత వహించండి. చేపట్టిన కార్యక్రమాలు నిదానంగా పూర్తి చేస్తారు.సభలలో పాల్గొంటారు.

**మిథునం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. నూతన విద్యావకాశాలు లభిస్తాయి.కాంట్రాక్టులు దక్కుతాయి.

**కర్కాటకం:** ఇంటా బయటా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆప్తుల నుండి సహాయ సహకారాలు అందు కుంటారు.

**సింహం:** సంబంధ బాంధవ్యాలు మెరుగ్గా ఉంటాయి. మిత్రులతో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. వాహనయోగం కలదు.

**కన్య :** అనుకోని అవకాశాలు దగ్గరకు వస్తాయి. దూరపు ప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకుంటారు. సోదరుల కలయిక.

**తుల :** కాలానుగుణంగా పరిస్థితులను మార్చుకోగలుగుతారు. వృత్తి, ఉద్యోగాలు, వ్యాపారాలు సానుకూలంగా ఉంటాయి. వస్త్రలాభం.

**వృశ్చికం:** కుటుంబ పురోభివృద్ధి. సంఘంలో గౌరవ మర్యాదలు పెంపొందుతాయి. స్పెక్యులేషన్ లాభించదు.

**ధనుస్సు:** కార్యాలయంలో సెలవు కోసం మీరు చేసే యత్నాలు ఫలవంతం కాకపోవచ్చు. ప్రయాణాలు.శుభకార్యాలలో పాల్గొంటారు.

**మకరం:** మధ్యవర్తిత్వాలు చేయడం, మానుకోవడం చెప్పదగిన సూచన. శుభ ఆహ్వానాలు అందుకుంటారు.వాహనయోగం.

**కుంభం:** ప్రయాణాలలో వస్తుభద్రత పట్ల జాగ్రత్తలు పాటించండి. నూతన పదవీ ప్రాప్తి కలుగుతుంది.ఇంటా బయటా ప్రోత్సాహం.

**మీనం:** పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడుతాయి. ఆ పరిచయాలు మీకు అనుకూలంగా మారుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



మంగళవారం న్యూఢిల్లీలో రాష్ట్రీయ విజ్ఞాన్ పురస్కారాలు ప్రదానం చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

# 9 మందికి జీవిత ఖైదు

>> మండలం గంగారం గ్రామములో లావుడ్య మాంజ్యా నాయక్ అనతనికి సర్వే నెంబర్ 365లో 20 ఎకరముల వ్యవసాయ భూమి ఉంది. ఇట్టి భూమి విషయములో మాంజ్యా నాయక్, అతని తమ్ముని కొడుకులకు గత కొన్ని సంవత్సరాలుగా తగాదాలు నడుస్తున్నాయి. ఇరువర్గాల వారు మంథని కోర్టును ఆశ్రయించగా కోర్టు మాంజ్యా నాయక్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. అప్పటి నుండి పగతో రగిలిపోయిన మాంజ్యానాయక్ తమ్ముని కొడుకు లావుడ్యా మహంకాళి నాయక్, మాంజ్యా నాయక్ అతని కుటుంబ సభ్యులను చంపి భూమి కాజేయాలనే దుర్బుద్ధితో పథకం ప్రకారం తేదీ 19.06.2021 రోజున మాంజ్యా నాయక్ అతని కొడుకులు లావుడ్య సమ్మయ్య, లావుడ్య భాస్కర్ భాస్కర్ భార్య సునిత వారి కొడుకు సాయి పల్లున కలిసి వారి వ్యవసాయ భూమిలో పనులు చేసుకొంటుండగా ఉదయం 11 గంటల సమయంలో పథకం ప్రకారం లావుడ్య మహంకాళి నాయక్ అతని ముగ్గురు కొడుకులు లావుడ్య భాస్కర్, లావుడ్య సర్జన్ అలియాస్ సర్దార్, లావుడ్య బాపు నాయక్ ఇంకా కొంతమందితో గొడ్డండ్లు, కర్రలు, కారంపొడితో వచ్చి పొలం పనులు చేస్తున్న మాంజ్యా నాయక్, అతని కుటుంబ సభ్యులపై దాడి చేసి కళ్లల్లో కారంచల్లి గొడ్డండ్లతో నరకగా, తీవ్రమైన గాయాలతో మాంజ్యానాయక్ అతని కొడుకులు సారయ్య, భాస్కర్‌లు అక్కడికక్కడే చనిపోయారు. మాంజ్యానాయక్ పెద్ద కొడుకు సమ్మయ్య, భాస్కర్ భార్య సునీతలకు తీవ్ర గాయాలు అయి అక్కడి నుండి తప్పించుకొని పారిపోయి ప్రాణాలు కాపాడుకున్నారు. ఇట్టి కేసులో ప్రత్యక్ష సాక్షి గాయపడిన మృతుడు లావుడ్య మాంజ్యా నాయక్ పెద్ద కొడుకు లావుడ్య సమ్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి కాటారం ఎస్సై సాంబమూర్తి, హత్యలో పాల్గొన్న 9 మందిపై హత్యకేసు నమోదు చేశారు. తదుపరి ఇట్టి కేసులో అప్పటి కాటారం డిఎస్పీ బోనాల కిషన్ దర్యాప్తు ప్రారంభించి నిందితులు తొమ్మిది మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. తదుపరి పక్కా సాక్ష్యాధారాలలో తొమ్మిది మందిపై కోర్టులో చార్జ్‌షీట్ ఫైల్ చేశారు. కోర్టులో విచారణ సమయంలో లైజన్ ఆఫీసర్ గాండ్ల వెంకన్న ఆధ్వర్యంలో సిడిఓ కె. రమేష్ కోర్టులో సాక్షులను ప్రవేశ పెట్టారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్ పగడ్బందిగా వాదనలు వినిపించారు. నిందితులపై నేరం రుజువు అయినందున న్యాయమూర్తి పై శిక్షను ఖరారు చేసినట్లు వెల్లడించారు. ఇట్టి కేసులో నేరస్తులకు శిక్ష పడేలా దర్యాప్తు చేసిన అధికారులను, కేసు విచారణ సమయంలో ప్రత్యేకంగా పర్యవేక్షి ంచిన ప్రస్తుత కాటారం డిఎస్పీ ఎ. సూర్యనారాయణ, ప్రస్తుత కాటారం సిఐ ఈ.నాగార్జునరావు, ప్రస్తుత కాటారం ఎస్సై ఏకుల శ్రీనివాస్‌లను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అభినందించారు.

# ఆకాశాన్ని తాకుతున్న పసిడి ధరలు

## రూ. 1.40 లక్షలు దాటిన పది గ్రాములు

**హైదరాబాద్, డిసెంబరు 23:** బులియన్ మార్కెట్‌లో బంగారంధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. దేశరాజధాని ఢిల్లీలో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి ఒక్కరోజులోనే రూ.2650 పెరిగి రూ.1,40,850లకు అన్నీ పన్నులు కలిపిన ధరను ప్రకటించారు. ఆలిండియా సరఫా అసోసియేషన్ వివరాలప్రకారం సోమవారం 99.9 కేరట్ల బంగారం రూ.1,38,200గా నిలిచింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లోమంగళవారం సాయంత్రానికి 10 గ్రాములధర రూ.1,40,820 పలుకుతోంది. ఈ ఒక్క ఏడాదిలోనే బంగారం రూ.61,900పెరిగింది. 2024 డిసెంబరు 31న 10గ్రాముల పసిడి రూ.78,950 ఉండగా 78శాతంపెరిగి రూ.1.50 లక్షలదిశగా వెలుతోంది. ఇపుడు వెండికూడా కొత్తరికార్డులు నమోదుచేస్తోంది. ఢిల్లీలో కిలో వెండి ఒక్కరోజులోనే రూ.2750 పెరిగి రూ.2,17,250కి చేరింది. ఈకేలండర్‌సంవత్సరంలోనే వెండి సుమారు రూ.1,27,550 పెరిగింది. గత ఏడాది డిసెంబరు 31నాటికి కిలో వెండిధర రూ.89,700గా ఉంటే సుమారు 142.2శాతం వృద్ధినమోదుచేసింది. గ్లోబల్ మార్కెట్‌లో ఔన్స్ బంగారం 4500 డాలర్లకు సమీపించడంతో దేశీయంగా అదేస్థాయిలో ధరలు ఉన్నాయి. వెండిధరలు కూడా మార్కెట్‌లోఔన్స్ ఒక్కింటికి 70 డాలర్లుగా ఉంది.

# భారత్ నుంచి పారిపోయి వచ్చాం

>> వ్వండి అని క్యాప్షన్ పెట్టారు. ఈ వీడియోలో, లలిత్ మోడీ, విజయ్ మాల్యా పక్కపక్కనే ఉండి భారతదేశానికి చెందిన మేము ఇద్దరం పరారీలో ఉన్న నేరస్తులం అని చెప్పడం స్పష్టంగా వినిపిస్తోంది. ఈ వీడియోపై నెటిజన్లు తీవ్రంగా స్పందించారు. వీళ్ల భారత ప్రభుత్వాన్ని ఎంత ఎగతాళి చేస్తున్నారో చూడండి అని ఒకరు, నువ్వు ఇంటర్నెట్‌ను బద్దలు కొట్టలేవు, చప్పుడు చేయకుండా కూర్చో అని మరొకరు ఇలాపోస్టులు చేసారు. ఇలాంటి వీడియో చేయడానికి వాళ్ల ధైర్యం చేస్తున్నారంటే భారత చట్టాలకు సిగ్గుచేటు అని ఒక నెటిజన్ వీళ్ల భారత సిబిఐ, ఇడిలను చూసి నవ్వుకుంటున్నారు అని మరో నెటిజన్ విమర్శలు గుప్పించారు. విజయ్ మాల్యాపై అనేక రుణాల ఎగవేత ఆరోపణలు, మనీలాండరింగ్ కేసులు ఉన్నాయి. మార్చి 2016లో దేశం నుంచి పారిపోయిన ఆయనను 2019 జనవరిలో ప్రత్యేక కోర్టు ఆర్థిక నేరగాడిగా ప్రకటించింది. ఇక, లలిత్ మోడీ కూడా 2010లో భారతదేశం విడిచి వెళ్లారు. ఆయనపై పన్ను ఎగవేత, మనీలాండరింగ్, ఐపీఎల్ సొమ్ము సంబంధించిన అవకతవకలు వంటి ఆరోపణలు ఉన్నాయి. 2009లో ఐపిఎల్ ప్రసార హక్కుల కేటాయింపు ప్రక్రియలో లలిత్ మోడీ అవకతవకలకు పాల్పడ్డారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆరోపించింది. విదేశాల్లో దర్జాగా తిరుగుతూ ఇప్పుడు భారత్ మమ్మల్ని ఏం చేయలేకపోయిందనట్టు వ్యవహరిస్తున్నారు.

# నీటిపారుదలకు డిమాండ్ చార్జీలు, యూనిట్ టారిఫ్ తగ్గించండి

## టిజిఇఆర్‌సికి నీటిపారుదలశాఖ లేఖ

**హైదరాబాద్, డిసెంబరు 23,ప్రభాతవార్త:** తెలంగాణలోసాగు,తాగునీటి అందించే ఎత్తిపోతల పథకాలకు డిమాండ్ చార్జీలు ,కరెంటు యూనిట్ టారిఫ్‌లు తగ్గించాలని తెలంగాణ నీటిపారుదలశాఖ టిజిఇఆర్‌సి లేఖరాసింది. తెలంగాన నీటిపారుదలశాఖ అధికారులు మంగళవారం లేఖరాస్తూ పవర్ జనరేటింగ్ కంపెనీ మిలియన్ యూనిట్ కరెంటు ఉత్పత్తికి వెయ్యి రూపాయలు రాయితీని నీటిపారుదల ఆయకట్టు శాఖకు రిజర్వాయర్ లోని నీటిని వాడుకొన్నందుకు ఇస్తుందని అదే తరహాలో మియూ చార్జీలు వేయానలి లేఖలో కోరింది. లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్‌కు డిమాండ్ ఛార్జీలు రద్దు చేయాలనే ప్రతిపాదనతోపాటు యూనిట్‌కు రూ.6.30 విద్యుత్ టారిఫ్ రేటు తగ్గించాలని లేఖలో పేర్కొంది. ఎత్తిపోతల పథకాలను ఋతుపవనా కాలంలో కేవలం 45 నుంచి 60 రోజులు మాత్రమే పనిచేస్తాయని తెలిపారు.

మిగిలిన 10 నెలలు పంపింగ్ స్టేషన్లు దాదాపు ఐడిల్‌లోనే ఉంటాయని చెప్పుకొచ్చారు. వర్షాకాలసమయంలో గ్రిడ్‌పై విద్యుత్ డిమాండ్ తక్కువగా ఉంటుందని స్పష్టం చేశారు. జలవిద్యుత్ అందుబాటులో ఉన్న సమయంలోనే లిఫ్ట్ ఇరిగేషన్‌లు నడపాలని సూచించారు. ఎత్తిపోతల పథకాల వల్ల రైతుల పంపుసెట్లు భారీగా ఆఫ్ అవుతాయనే అంచనా వేశామని అన్నారు. వ్యవసాయ విద్యుత్ వినియోగంలో 25 నుంచి 40 శాతం తగ్గుదల అవకాశం ఉందని తెలిపారు.

రైతులకు ఇచ్చే టారిఫ్‌నే ఎత్తిపోతలకు వర్తింపజేయాలనే డిమాండ్ ఉందని అన్నారు.

గ్రిడ్ స్థిరత్వానికి ఎత్తిపోతలు కీలకంగా మారతాయని నివేదికలో ఉందని తెలంగాణ నీటిపారుదల శాఖ అధికారులు పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘ కార్యాలయం : మిర్యాలగూడ, జిల్లా నల్లగొండ
ఇన్విటేషన్ ఆఫ్ కొటేషన్ నోటీస్
రేఖ నెం. యం.a/516/యం.యం/2025 తేది: 22.12.2025
పురపాలక సంఘం మిర్యాలగూడ-వాటర్ సప్లయ్ మెయింటెనెన్స్ కొరకు అంచనా ఖర్చు వేయడానికి Invitation of Quotations from various firms and Agencies వారి నుండి పిలువడం జరుగుతుంది. ఈ క్రింద చూపిన మెటీరియల్స్‌కి కొటేషన్లు కోరబడుచున్నవి. 1. 40HP motors, Pumps with cable, Filter media CI Valves, Repairs material of flash mixer gate, mechanical flaculater gate, Panel board, 10 MLD WTP plant, GI pipe etc., వాటర్ సప్లయ్ మెయింటెనెన్స్ కొరకు. పైన చూపబడిన 40HP motors, Pumps with cable, Filter media CI Valves, Repairs material of flash mixer gate, mechanical flac-ulater gate, Panel board, 10 MLD WTP plant, GI pipe etc., వాటర్ సప్లయ్ మెయింటెనెన్స్ కొరకు మెటీరియల్ రేట్స్ 3 రోజులలో అనగా 22.12.2025 నుండి 24.12.2025 వరకు మున్సిపాలిటీ కార్యాలయములో ఇవ్వగలరు.
సం/-, కమిషనర్, మిర్యాలగూడ మునిసిపాలిటీ.
DIPR.NO. 12500-PP/CL/ADVT/1/2025-26 తేది: 23.12.2025


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్
: fb.com/vaartha Digital

సంబరాల జీవితం సౌభాగ్యాల సౌరభం
KAPIL GROUP కపిల్ చిట్స్ 45 years
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
24-12-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 323 పేజీలు: 10+4 వెల: 6.50

## 'ముఖ గుర్తింపు'తో కాలేజీలు కళకళ



**ప్రభుత్వ జూ. కాలేజీల్లో పని తీరు మెరుగుపడిందన్న అధికారులు**

**డిఐసి శాఖల్లో కీలక సంస్కరణలు**

**విద్యార్థులు గైర్హాజరైతే తల్లిదండ్రులకు తెలుగు, ఇంగ్లీషులో సందేశాలు**

**బోధన, బోధనేతర సిబ్బందిలో కూడా పెరిగిన హాజరు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు 23:** గతానికి భిన్నంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మెరుగైన పనితీరుతో ముందుకు సాగుతున్నాయి. ప్రతి పనిలో కచ్చితత్వం, పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలనే ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచనలకు అనుగుణంగా డైరెక్టరేట్ ఆఫ్ ఇంటర్మీడియట్(డిఐఇ)ముందుకు సాగుతోంది. విద్యార్థుల హాజరు శాతం పెంపు, పకడ్బందీగా ప్రాక్టికల్స్, పరీక్షల నిర్వహణ... బోధన, బోధనేతర సిబ్బందికి (టీచింగ్, నాన్‌టీచింగ్) అవసరమైన పాలనపరమైన సేవలను అందు బాటులోకి తీసుకొచ్చారు. మానవ వనరుల నిర్వహణ వ్యవస్థ (హెచ్ఆర్ఎంఎస్) బలోపేతంతో పాటు డిఐఇలో తీసుకువచ్చిన పలు మార్పులతో మంచి ఫలితాలు వస్తుండడంతో మిగతా శాఖలు సైతం వాటిని అందిపుచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి, ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రంలో ఉన్న 430 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ముఖ గుర్తింపును (ఫేషియల్ రిక్నగైజేషన్) కచ్చితంగా అమలు చేస్తున్నారు. దీంతో ఇంటి దగ్గర నుంచి కళాశాలకు బయలుదేరిన విద్యార్థులు నేరుగా కళాశాలలకే వస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం ముఖ గుర్తింపు.. దాని ఆధారంగా కళాశాల నుంచి తల్లిదండ్రుల మొబైల్ ఫోన్లకు వెళుతున్న సందేశం.. ఒక వేళ విద్యార్థి కళాశాలకు రాకపోతే ఆ సమాచారం తెలుగు/ఇంగ్లిషు భాషల్లో తల్లిదండ్రులకు వెళుతోంది. దాంతో తల్లిదండ్రులకు తమపిల్లలు కళాశాలకు వెళ్లింది లేనిది తెలిసి >>2



మంగళవారం కార్యదర్శుల సమావేశంలో మాట్లాడుతున్న సిఎం రేవంత్

**క్యూర్, ప్యూర్, రేర్ అభివృద్ధికి అన్ని విభాగాలు సిద్ధం కావాలి**

**3 నెలలకోసారి కార్యదర్శుల పనితీరుపై సమీక్షిస్తా**

**26లోపు అద్దెభవనాల్లోని ప్రభుత్వ ఆఫీసులు ఖాళీ చేయాలి**

**ఉద్యోగుల వివరాలు జనవరి 26లోగా అందించాలి**

**కార్యదర్శులతో సమీక్షలో సిఎం రేవంత్**

# 'విజన్'పై తక్షణ కార్యాచరణ



సమావేశానికి హాజరైన కార్యదర్శులు, పోలీసు అధికారులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్23:** అన్ని విభాగాలు సమత్వయంతో సమర్థవంతంగా పనిచేస్తే తెలంగాణ రైజింగ్ విజన్ 2047 భవిష్యత్తు లక్ష్యాలను అలవోకగా సాధించగలమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. విజన్ అంటే కేవలం ప్రచారానికి పరిమితమనే అపోహను తిప్పికొట్టేలా, విజన్లో ఉన్న ప్రతి అంశం అమలు చేసేందుకు వెంటనే నడుం బిగించాలని అన్ని విభాగాల ఉన్నతాధికారులకు సీఎం అప్రమత్తం చేశారు. రాష్ట్రానికి ఒక భవిష్యత్తు ప్రణాళిక, కార్యాచరణ దిశగా ప్రభుత్వం అమలు చేస్తున్న క్యూర్, ప్యూర్, రేర్ అభివృద్ధికి అన్ని విభాగాలు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో సిఎం రేవంత్‌రెడ్డి అన్ని శాఖల ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు.ఈ రెండేళ్లలో కొన్ని విజయాలు సాధించాం, కొన్ని ప్రణాళికలు రూపొందించుకున్నాం. గతంలో ఎనర్జీ, ఎడ్యుకేషన్, ఇరిగేషన్, హెల్త్ లాంటి వివిధ శాఖలకు సంబంధించి ఒక పాలసీ లేకపోవడంతో కొన్ని సమస్యలు వచ్చాయి. అందుకే ముఖ్యమైన విభాగాల్లో పాలసీలు అమలు చేశాం.. అని సీఎం అన్నారు.

రాష్ట్రానికి పాలసీలతో పాటు భవిష్యత్తు ప్రణాళిక ఉండాలని తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసుకున్నామని సీఎం గుర్తు చేశారు.రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించుకుంటున్నామని, ప్రభుత్వం ఎంత గొప్ప కార్యాచరణ తీసుకున్నా, అది నూటికి నూరుపాళ్లు విజయవంతం కావాలంటే అధికారుల >>2



**ఆకాశాన్ని తాకిన పసిడి ధరలు** 2లో

**రూ. 1.40 లక్షలు దాటిన పదిగ్రాములు**



మంగళవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీని మర్యాదపూర్వకంగా కలిసిన జావెలిన్ ఛాంపియన్ నీరజ్ చోప్రా - 2 లో

**వాయు కాలుష్యంతో ఢిల్లీ ఉక్కిరిబిక్కిరి** 5లో

**ప్రమాదకర స్థాయికి చేరిన గాలి నాణ్యత**




# ఎస్సెల్బీసీ మూడేళ్లలో పూర్తి

**ఉమ్మడి నల్లగొండకు నీటిలోటు రానివ్వం**

**రూ. 27 వేల కోట్లు ఖర్చుచేసినా ఒక్క ఎకరాకు నీరివ్వని గత ప్రభుత్వం**

**పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలపై కెసిఆర్ చెప్పేవన్నీ అబద్ధాలే**

**నీటిపారుదల శాఖను చరిత్రలో నిలిచిపోయేట్లు చేస్తా: మంత్రి ఉత్తమ్**




**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** ఎస్ఎల్‌బిసి రాబోయే మూడేళ్లలోనే పూర్తి చేసి ఉమ్మడి నల్లగొండకు నీటిని ఇస్తామని ఉమ్మడి మహబూబ్ నగర్,నల్లగొండకు జీవనరేఖలాంటి కృష్ణానదిని ఆంధ్రకు ధారదత్తంచేసి కుట్రలు చేసిన ఘనులు కెసిఆర్, హరీష్‌రావులని తెలంగాణ నీటిపారుదల పౌర సరఫరాలశాఖమంత్రి నల్లమడ ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం సచివాలయంలో మాట్లాడుతూ కెసిఆర్ హయాంలో శ్రీశైలం నుంచిరోజుకు 13.35 టిఎంసిల నీరు తరలించు కొనిపోయే మౌలిక వసతులు నిర్మాణం చేయబడ్డాయని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో పదేళ్లలో ఆంధ్రప్రదేశ్ 727 టిఎంసిలు తరలించుకుపోతే కెసిఆర్ హయంలో 1442టిఎంసిల నీరు అక్రమంగాతరలించుకుపోయిందని ఆవేదన చెందారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంకు కెసిఆర్ ప్రభుత్వం సిడబ్యుసికి రూ.55.86 కోట్లు అంచనా వ్యయం అవుతోందని డిపిఆర్‌లో పేర్కొందని అందులో ఆయన ఖర్చుచేసింది 27వేలకోట్ల రూపాయలైనపుడు ఎలా 90 శాతం పనులు పూర్తిచేశారని కేవలం అబద్దాలతో ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రశ్నించారు.

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు గత ప్రభుత్వం 27వేలకోట్లు ఖర్చుచేసి ఒక్క ఎకరాకు నీళ్ల ఇవ్వలేదని ఆరోపించారు. బిఆర్ఎస్ నాయకులు దూర్మార్గంగా బరితేగించి అబద్ధాలు చెప్పున్నారని దుయ్యబట్టారు. పాలమూరు ప్రాజెక్ట్ కోసం రెండేళ్లలో 7వేల కోట్లు ఖర్చు చేసామని ఆయన వివరించారు. పాలమూరు ప్రాజెక్ట్ కోసం ఏ అనుమతులు లేవని కెసిఆర్ అబద్ధాలు చెప్పారని తెలిపారు. పిఆర్ఎల్ఐఎస్‌కు 45 టిఎంసిలకి ఒప్పుకున్నారు అనేది అవాస్తవమని అన్నారు.

హరీష్ తెలివితో మాయమాటలు చెప్పున్నారు.హరీష్ రావు విచిత్ర, వికారం మాటలను ఖండిస్తున్నామని చెప్పారు.కెసిఆర్ ప్రభుత్వానికి పాలమూరు కట్టాలని లేదు. 2020లో సెంట్రల్‌కు పంపిన నీటి వాటాల పంపకాల్లో పాలమూరు, ఎస్ఎల్ బిసి డిండికి నీళ్ల అడుగలేదు. పదేళ్లలో >>2



**మేము నేరస్తులమే.. భారత్ నుంచి పారిపోయి వచ్చాం**

**లలిత్‌మోడీ, విజయ్‌మాల్యల సంచలన విడియో**

**లండన్, డిసెంబరు 23:** బ్యాంకులను మోసం చేసి రుణాలు ఎగ్గొట్టినట్లు అభియోగాలు ఎదుర్కొంటున్న విజయ్‌మాల్యా, ఐపిఎల్ కుంభకోణం ప్రధాన నిందితుడు లలిత్‌మోడీలు ఇద్దరూ కూడా బ్రిటన్‌లో బసచేసిన సంగతి తెలిసిందే. ఇటీవల ఒక ఈవెంట్‌లో పాల్గొన్న వీరు తామిద్దరం భారత్‌నుంచి ఉద్దేశ్యపూర్వకంగా పరారీలో ఉన్న నేరస్తులం అని అని చెప్పుకుంటూ సోషల్ మీడియాలో ఒక వీడియోను షేర్ చేశారు. దీంతో ఇది సోషల్ మీడియాలో వైరల్ కాగా కేంద్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. లలిత్ మోడీ తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ వీడియోను పోస్ట్ చేస్తూ నేను మళ్లీ ఇంటర్‌నెట్‌ను షేక్ చేయడానికి ఏదైనాచేస్తాను. మీకోసం ఇది. అసూయతో మీ గుండెలు మండిపోని >>2

# విబి జీ రామ్‌జీతో గ్రామాల్లో నవశకం

**సోనియా, రాహుల్, ప్రియాంక నిజంగా గాంధీ కుటుంబమా?**

**కెసిఆర్ పాలమూరు ద్రోహి: మీడియాతో ఎంపి డికె అరుణ**



**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 23,ప్రభాత వార్త:** ఇందిరా గాంధీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఏమైనా గాంధీ కుటుంబమా అని మహబూబ్‌నగర్ ఎంపీ డికె అరుణ ప్రశ్నించారు. గాంధీ దేశం మొత్తం ఆరాధిస్తుందని ఆయన అదరు ఆయనను గౌరవిస్తారని వారి సొంతం కాదని చెప్పారు. మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. వికసిత్ భారత్ జీ రామ్ జీ బిల్లుతో గ్రామాల్లో నూతనశకం మొదలైందని ఎంపీ అన్నారు. బీహార్ ఎన్నికలల్లో ఎస్ఐఆర్ అంశంతో కేంద్రం పైన బురదజల్లే ప్రయత్నం చేశారని చెప్పారు. బిజెపి మూడవ సారి అధికారంలోకి వస్తే ఓటు చోరీ అంటున్నారని కదా, 60 ఏళ్ల కాంగ్రెస్ అధికారంలో ఉంది.. మరి అప్పుడు ఓటు చోరీ అయ్యిందా.. కాంగ్రెస్ నేతలు చెప్పాలన్నారు. పేదలకు పని కల్పించాలని కేంద్రం సంకల్పంతో ఉపాధి హామీ పథకంలో మార్పులు తెస్తూ.. జీ రామ్ జీ బిల్లును కేంద్రం చట్ట సవరణ చేసిందన్నారు.

గ్రామాల్లో వ్యవసాయ పనులు ఉన్నప్పుడూ.. నాట్లు, కోతల సమయంలో 60 రోజులు హోలీడే ఇవ్వడం..రైతులకు కూలీల కొరత లేకుండా తీసుకున్న నిర్ణయమని స్పష్టంచేశారు. గతంలో వంద రోజులు పని కల్పిస్తే..ప్రస్తుతం 125 రోజులకు పని రోజులు పెంచడం జరిగిం దన్నారు. కెసిఆర్ మరోసారి పాలమూరు ప్రాజెక్ట్ గురించి మాట్లాడుతున్నారని, పాలమూరు జిల్లాకు న్యాయం చేయాలనే చిత్తశుద్ధి లేదన్నారు. ఆర్డీ ఎస్‌తో ఆంధ్రా-తెలంగాణ సెంటిమెంట్ రెచ్చగొట్టా రని, పదేళ్లలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌లో మిగిలిన 10శాతం పనులు పూర్తి చేయలేదు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్‌కోసం తాను మంత్రిగా పట్టుబట్టి జీవో తెస్తే...కెసిఆర్ అధికారం లోకి వచ్చాక.. పాలమూరు ప్రాజెక్ట్ డిపిఆర్ మొత్తం మార్చారని వివరించారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ డిపిఆర్ ఒక్కటే కేంద్రం పంపారా.. చెప్పాలని డిమాండ్ చేశారు.



మంగళవారం హత్యకేసులో తొమ్మిదిమంది ముద్దాయిలను రిమాండుకు తరలిస్తున్న పోలీసులు

**ముగ్గురి హత్యకేసు**

## 9 మందికి జీవిత ఖైదు

**భూపాలపల్లి కోర్టు సంచలన తీర్పు**

**కాటారం, డిసెంబరు 23, ప్రభాతవార్త:** రాష్టంలో సంచలనం సృష్టించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గంగారం గ్రామంలో భూతగాదాల కక్ష్యలో ముగ్గురిని దారుణంగా నరికి చంపిన తొమ్మిది మంది ముద్దాయిలు అయిన లావుడ్య మహంకాళి నాయక్, లావుడ్య భాస్కర్, లావుడ్య సర్దార్, లావుడ్య బాపు నాయక్, లావుడ్య కౌసల్య, లావుడ్య సారయ్య, లావుడ్య బాపు నాయక్, లావుడ్య సమ్మయ్య, అజ్మీర రాజ్ కుమార్ లకు జీవిత ఖైదు విదిస్తూ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ రమేష్ బాబు మంగళవారం సంచలన తీర్పు ఇచ్చారు. కేసు యొక్క పూర్వోపరాల ప్రకారం..కాటారం >>2

**మాజీ డిజిపి మహేందర్ రెడ్డి**

# మరో దఫా విచారణ?

**రేపటితో ముగియనున్న ప్రభాకర్‌రావు కస్టడీ**

**బిఆర్ఎస్ హయాంలోని మరికొందరు బ్యూరోక్రాట్లను కూడా ప్రశ్నించాలని సిట్ నిర్ణయం**

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావు విచారణ కొన సాగుతోంది. పోలీసు కస్టడీలో వున్న ప్రభాకర్ రావును జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌లో మంగళవారం సిట్ బృందంలోని సభ్యుడైన రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సహా మరో ఇద్దరు అధికారులు ఏడు గంటలకు పైగా విచారించారని తెలిసింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ప్రభాకర్‌రావును రెండవ దఫా పోలీసు కస్టడీలోకి తీసుకున్న తరువాత వరుసగా నాలుగవ రోజు కూడా ఆయనను సిట్ బృందం అధికారులు విచారించారు. నాలుగవ రోజు విచారణలో ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి సాంకేతిక అంశాలపై సిట్ బృందం దృష్టి సారించినట్లు తెలిసింది. ఈ కేసులో తన పాత్ర ఏమీ లేదని, అంతా చట్టప్రకారమే జరిగిందని, నాటి పాలకులు, పై అధికారుల ఆదేశాల మేరకే ఇదంతా సాగిందని ప్రభాకర్ రావు పదే పదే చెబుతుండడం తెలిసిందే. ఈ



మాజీ డిజిపి మహేందర్ రెడ్డి



ప్రభాకర్ రావు

క్రమంలో బిఆర్ఎస్ హయాంలో కీలక స్థానాల్లో వున్న ఐఎస్, ఐపిఎస్ అధికారులకు సిట్ బృందం తాఖీదులు జారీ చేసి ఇందులో కొందరి వాంగ్మూలం తీసుకోవడం విదితమే. ఇందులో భాగంగా మాజీ డిజిపి మహేందర్ రెడ్డి వాంగ్మూలాన్ని మరోసారి తీసుకోవాలని సిట్ బృందం భావిస్తున్నట్లు సమాచారం. ఒకటి రెండు రోజుల్లో ఆయనను విచారించి ఫోన్ >>2

**భారత్, పాక్ అణుయుద్ధం ఆపింది నేనే** 5లో

**మళ్లీ చెప్పిన ట్రంప్**

**మాజీ ప్రధాని పివికి పలువురి నివాళులు** 6లో

**హెచ్‌సియులో ఎఐతో హైటెక్ మాస్ కాపీయింగ్** 8లో

వార్త

మిక్కిలి ధనంకాని, గొప్ప విద్య కాని, గొప్పఅధికారం కాని పొందినప్పటికి గర్వంలేక ఏ వ్యక్తి ప్రవర్తిస్తాడో అతడే పండితుడు.

-అరిస్టాటిల్

# ఆదాయ వనరుగా ఇ-వ్యర్థాలు


ఇ వ్యర్థాలతో అనర్థాలు ఉన్నట్లు ఈ మధ్య కాలంలో కొంత సమాచారాన్నిచ్చి ప్రభుత్వమే హెచ్చరిస్తోంది. కాగా ఇవేవ్యర్థాలు వేలం వేస్తే ప్రభుత్వానికి బోలెడంత రాబడి వచ్చింది. దీంతో సృష్టిలో వ్యర్థమైనవేవీ ఉండవని తేలిపోయింది. పనికి రానివని బయట వదిలేసిన ఈవ్యర్థాలు వల్ల అనర్థాలతో పాటు, వాటిని అమ్మేస్తే కొనుక్కునే వాళ్ళుకూడాఉంటారని తేటతెల్లమవుతోంది. ఈ వేలంలో వ్యర్థాల విక్రయంతో కేంద్రనికి రూ.2200కోట్ల రాబడులు వచ్చాయి. ప్రభుత్వ విభాగాల్లో తొలగించిన ఈవేస్ట్, ఇతర వ్యర్థాలను తొలగించడం లేదా వేలం ద్వారా మొత్తం రూ.2200 కోట్ల రూపాయలు రాబట్టగలిగింది. గత ఏడాది కూడా మంచి ఆదాయమే వచ్చింది. 2021 డిసెంబరు నుంచి ఈ ఏడాది నవంబరు నెలాఖరు వరకూ నిర్వహించిన బిడ్డింగ్ ప్రక్రియలో ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, వివిధ ప్రభుత్వ శాఖల్లో వ్యర్థాలన్నింటినీ ఈవేలం వేయడంతో రూ.220 కోట్లు సమకూరింది. ప్రభుత్వ ఈ మార్కెట్స్(జిఇఎం) ఈ ప్రక్రియ నిర్వహించగా, మొత్తం 13 వేలకు పైగా వేలాలు నిర్వహిస్తే సుమారు 23వేలమంది కన్నా ఎక్కువ సంఖ్యలో రిజిస్టరు బిడ్డర్లు పాల్గొన్నారు. అలాగే 17 వేల మంది వేలం పాటదారులు కూడా ఈ నాలుగేళ్ల వ్యవధిలో ప్రభుత్వ స్క్రాప్‌ను కొనుగోలు చేసారని అంచనా. లక్నోలో ఆలిగంజ్లో 100కు పైగా ఈడబ్ల్యుఎస్ ప్లాట్లను ఎస్బిఐ వేలం వేస్తే సుమారు రూ.3453 కోట్లు రాబడులు వచ్చాయి. అలాగే నేషనల్ జూలాజికల్ పార్క్‌లో కూడా అత్యధిక బిడ్ వచ్చింది. జిప్సమ్ వేలంలో 3.35 కోట్లు ఆరావళి జిప్సమ్ మినరల్స్ ఇండియా కంపెనీ 216 కాలం చెల్లిన వాహనాలు జమ్ము డివిజన్లోను, బోర్డర్ రోడ్స్‌సంస్థలో సాల్వేజ్ ఉత్పత్తులు, గుల్మర్ డార్మిటరీని ఐదేళ్లకాలానికి లీజు వంటివి ఈ వేలంలోనే జరిగాయి. ఇలా ప్రభుత్వ శాఖల్లో వృథాఅయిన వ్యర్థాలు, గవర్నమెంట్ ఈ మార్కెట్స్ వేలం ద్వారా విక్రయిస్తోంది. మొత్తం ఈ వ్యవస్థను ఇకపై జిఇఎం పర్యవేక్షించడంవల్ల పారదర్శకతతో పాటు రికవరీ రాబడులు కూడా అత్యధికంగానే ఉంటున్నాయి. భారతదేశంలో విసర్జన వ్యర్థాల నుంచి కేంద్ర ప్రభుత్వానికి వచ్చే ఆదాయం స్పష్టంగా ఒకే సంఖ్యలో ఇవ్వడం కష్టం, ఎందుకంటే ఇది పలు వివిధ కారకాలు, విధానాలు, వ్యర్థాల నిర్వహణ విధానాలపై ఆధారపడి ఉంటుంది. అయితే, ఆ ఆదాయం భారతదేశంలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణకు సంబంధించి, ప్రభుత్వం ఎక్స్టెండెడ్ ప్రొడ్యూసర్ రస్పాన్సిబిలిటీవిధానం ప్రారంభించింది. ఈ విధానం ప్రకారం, ప్లాస్టిక్ ఉత్పత్తి చేసేవారు వాటి సేకరణ, పునర్వినియోగానికి బాధ్యులవుతారు. ఈ విధానం ద్వారా, ఉత్పత్తి చేసే వారికి చెల్లించాల్సిన ఫీజులు, క్రీడా పథకాలు, పునర్వినియోగ కేంద్రాల స్థాపన వల ప్రభుత్వానికి ఆదాయంఅందిస్తాయి. భారతదేశంలో వ్యర్థాల నుంచి శక్తిని ఉత్పత్తి చేసే పథకాలు పెరిగిపోతున్నాయి. కొన్ని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు ఈ ప్రాజెక్టుల ద్వారా ఆదాయం పొందుతాయి. వాటి ద్వారా పన్నులు కూడా ప్రభుత్వానికి వస్తాయి. శహరీ వ్యర్థాల నిర్వహణ నగరాల్లోని వ్యర్థాల నిర్వహణకు సంబంధించి, మునిసిపల్ సంస్థలు వసూలు చేసే ఫీజులు కేంద్ర ప్రభుత్వానికి వేర్వేరు పన్నులు, ఫైనాన్స్ అండ్ గ్రాంట్స్ రూపంలో ఆదాయం అందిస్తాయి. రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా భాగస్వామ్యం ఉంటుంది. ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ కోసం ,ప్లాస్టిక్ ఉత్పత్తులపై ఉన్న పన్నులు, నూతన పథకాల ద్వారా వచ్చిన ఆదాయం ఇలాంటి మార్గాలలో కేంద్ర ప్రభుత్వం ఆదాయం పొందుతుంది. దేశంలో విసర్జన వ్యర్థాల నుంచి ప్రత్యక్షంగా ఎలాంటి ఒక అంచనా ఇవ్వడం కష్టం. అయితే, ప్రభుత్వానికి వచ్చే ఆదాయం ప్రధానంగా పన్నులు, ఫీజులు, పెట్టుబడులు, శక్తిఉత్పత్తి ప్రాజెక్టుల ద్వారావస్తుంది. విసర్జన వ్యర్థాల నిర్వహణ ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రత్యక్షంగా ఆదాయం పొందుతుంది. అవి స్థానికప్రభుత్వాలు, ప్రైవేట్ రంగసంస్థలు, పునర్వినియోగ ప్రక్రియలు, వ్యర్థాల నిర్వహణ విధానాలపై ఆధారపడి ఉంటాయి. ప్లాస్టిక్ ఉత్పత్తి చేసే కంపెనీలు వాటి సేకరణ, రీసైక్లింగ్ బాధ్యతను తీసుకోవాలి. ఈ ప్రక్రియ ద్వారా ప్రభుత్వం పలు ఫీజులు, పన్నులు వసూలు చేస్తుంది. ప్రస్తుతం, దేశంలో 2.5మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరిస్తే, ఈ వ్యర్థాల నిర్వహణకు అవసరమైన వనరుల కోసం 10వేల కోట్ల రూపాయల వరకు ఆదాయం వచ్చిందని అంచనా. దేశంలో ప్రతి యేటా 50మిలియన్ టన్నుల మునిసిపల్ వ్యర్థాలు ఉత్పత్తి అవుతాయి. వ్యర్థాల నిర్వహణ పథకాలు ద్వారా 8వేల కోట్లు పైగా ఆదాయం దేశవ్యాప్తంగా ప్రణాళిక, నిర్వహణ ద్వారా సమీకరించబడుతుంది. నగరాల నుండి సేకరించే వ్యర్థాల నిర్వహణసేవలు, రీసైక్లింగ్, పునర్వినియోగం ద్వారా మునిసిపాలిటీలు స్థానిక ప్రభుత్వాలు ఆదాయం సేకరిస్తాయి. నగరాల నుండి శహరీ వ్యర్థాల నిర్వహణ కోసం సేకరిం చబడే ఫీజులు కూడా కేంద్రానికి వస్తాయి. ప్రతి నగరంలో పర్యావరణ పరిరక్షణ కోసం నగర సంస్థలు, మునిసిపాలిటీలు వ్యర్థాల సేకరణ, రీసైక్లింగ్ కోసం ఫీజులు వసూలు చేస్తాయి. ప్రభుత్వం ప్లాస్టిక్ ఉత్పత్తులపై పన్నులను విధించింది. ప్లాస్టిక్ వాడకం తగ్గించ డానికి తీసుకున్న చర్యలు ద్వారా పన్నులు, ఫీజులు, గ్లోబల్ గ్రీన్ బాండ్లు, తదితర మార్గాలలో ఆదాయం సేకరించబడుతుంది. ఈ పన్నులు, ఫీజులు వెయ్యి కోట్ల రూపాయల వరకు వసూలు అవుతాయి. 20వేల కోట్ల రూపాయల వరకు సేకరించబడుతున్న ఆదాయం దేశాభివృద్ధికే.

మాట్లాడానికి ముందు శ్రద్ధగా వినాలి. రాయడానికి ముందు బాగా ఆలోచించాలి.



ప్లినీ

అందరికీ ఆశలు ఉంటాయి.కాని కొందరు మాత్రమే ఆలోచిస్తారు.చాలా కొందరు మాత్రమే ఆచరిస్తారు.



బెంజిమెన్ ఫ్రాంక్లిన్

# ప్రజావాక్కు



## కల్పిత సమాచారం

యుట్యూబ్, గూగుల్ ఓపెన్‌చేయగానే అనేకకల్పిత సమాచారం వస్తోంది. సినిమాలు హిట్టా ఫట్టా, ఏనటిఏ నటుడు లేక మరెవరితో ఇక్కడ రాయలేని విధంగా చనువుగా ఉంటున్నది. ముఖ్యంగా రిటైరైన ఉద్యోగులకు ప్రభుత్వం ఎంత ఫించను పెంచింది. మరీ ముఖ్యంగా ఇ .పి.ఎస్ 95 రిటైరీలకు దశాబ్దంపైగా ఎదుగు బొదుకు లేని వెయ్యి రూపాయలఫించన్ను 7500,9000కుపెంచిందని ప్రధాని, ఆర్థిక మంత్రి ఫోటోలతో ఈ సోషల్ మీడియాలు ప్రతిరోజు ప్రసారం చేయడంవలన 7080 ఏళ్ల పైబడిన ప్రభుత్వ దృష్టిలో ఈ పనికిరాని ఓట్లవిషయంలో మెజారిటీ లేని కొన్ని లక్షల మంది ఐ.పి.ఎస్95 రిటైరీలు మీడియా రిపోర్టులు చూసి మురిసిపోయి ఆ తరువాత మోసపోయా మని చింతిస్తున్నారు. ప్రభుత్వానికి ఈ మోసపూరిత సమాచారం తెలుసున్నా ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని తెలుస్తున్నది

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## ప్రభుత్వం చొరవ చూపాలి

ఆంధ్రప్రదేశ్‌లోని ఎపిపియస్సి పోటీ పరీక్షల అభ్యర్థుల జీవితం అగమ్యగోచరంగా ఉంది. నోటిఫికేషన్లు వచ్చి రెండేళ్లు గడుస్తున్నా గ్రూప్1,గ్రూప్ 2పరిపాలన, న్యాయపరమైన కారణాల వల్ల నోటిఫికేషన్లు ఆటకెక్కాయి. ప్రభుత్వం చిత్తశుద్ధితో చిక్కుముడులు విప్పి ప్రక్రియ పూర్తి అయ్యేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలి.

- జి.వి.సాయికుమార్ గుంత, పెనుగొలను

## వికలాంగులను నియమించాలి

ఇటీవలకాలంలో తెలంగాణ రాష్ట్రంలో12,700 గ్రామాలకు గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తిఅయినాయి. త్వరలో ఎంపీటీసీ.జెడ్పిటిసి ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతిగ్రామపంచాయతీలో ఒక వికలాంగుడిని నామినేటెడ్ చేయాలి. వికలాంగుల సమస్యలు. హక్కులు చట్టాలు. 2016 వికలాంగుల హక్కుల చట్టం వారిపై వివక్షత గురించి గ్రామ పంచాయతీల ద్వారా ప్రభుత్వ అధికారులకు ప్రజాప్రతినిధులకు ప్రభుత్వానికి తెలియజేయడంకోసంవికలాంగులకు సామాజిక న్యాయంలో భాగంగాప్రతిపంచాయతీలో ఒక వికలాంగుడిని నామినే టెడ్ చేసి ఎక్స్అఫీషియల్ సభ్యుడిగా నియమించాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

## గ్రామీణ ఉపాధికి కొత్త దిశ

దేశ గ్రామీణ ఆర్థికవ్యవస్థకు కీలకమైన ఉపాధి హామీ కార్యక్రమంలో ఒక ముఖ్యమైన మలుపు చోటు చేసుకుంది. (వికసిత్ భారత్ – గ్రామీణ ఉపాధి, ఆజీవికా మిషన్) బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించడంతో ఇది చట్టబద్ధ రూపం దాల్చింది. ఈ కొత్తచట్టం ద్వారా గ్రామీణ కుటుంబాలకు సంవత్సరానికి 125 రోజుల ఉపాధిహామీ కల్పించనున్నట్లుప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటివరకు అమలులో ఉన్న పథకాలతో పోలిస్తే ఇది ఒక కీలక మార్పుగా భావించవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కొరత, వలసలు, ఆదాయ అసమానతలు వంటి సమస్యలు ఎన్నాళ్లుగానో కొనసాగుతున్నాయి. ఈనేపథ్యంలో ఉపాధి హామీ రోజులను పెంచడం ద్వారా గ్రామీణ ప్రజలకు కొంత ఆర్థిక భరోసా కల్పించాలన్నదే ఈచట్టం ప్రధాన ఉద్దేశ్యం. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, నిరుద్యోగ యువతకు ఇది ఉపశమనంగా మారే అవకాశం ఉంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## డిజిటల్ ఆరోగ్య రికార్డులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన పౌరులందరికీ డిజిటల్ ఆరోగ్య రికార్డులను రూపొందించాలని తీసుకున్న నిర్ణయందేశం మొత్తానికి ఒక ఆదర్శప్రాయమైన నమూనాగా నిలుస్తుంది. ప్రస్తుత ఆరోగ్య రంగంలో చికిత్స అందించడంపైనే ఎక్కువ దృష్టి సారిస్తున్నాము, అయితే ఇలాంటి వ్యవస్థలద్వారా వ్యాధులు రాకుండా ముందుగానే అరికట్టే నివారణా ఆరోగ్య చక్రం వైపు మనం అడుగులు వేయవచ్చు. ఒకవేళ దేశంలోని అన్నిరాష్ట్రాలు కూడా ఆంధ్రప్రదేశ్ అనుసరిస్తున్న ఇటువంటి డిజిటల్ విధానాలను అవలంబిస్తే, భారతదేశ ఆరోగ్యరంగం ఒకసమగ్రమైన మార్పును చవిచూస్తుంది. ఈ జాతీయ స్థాయి ఆరోగ్య రికార్డుల వల్ల వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం సాధ్యమవుతుంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## బస్సు చార్జీలు తగ్గించాలి

జంట నగరాలైన హైదరాబాద్,సికింద్రాబాద్‌లో బస్సు చార్జీలు రెండు మూడు స్టాపులకు ఐదునుండి పదిరూపాయల చొప్పున పెంచింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దీంతో పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భారం అవుతుంది. నెలకు అదనంగా ఐదు వందల రూపాయల పై చిలుకుపడే అవకాశం ఉంది. ఇప్పుడు ఉన్న చార్జీలలో యాభై శాతం పెంచారు. కావునా వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని పెంచిన చార్జీలు తగ్గించాలి.

- ఎం. సురేష్, నాగర్‌కర్నూల్

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# భారత్ దౌత్యవిధానానికి మెరుగులద్దిన '25'

*భారత్ విషయానికి వస్తే 2025 సంవత్సరం ఒక విధంగా జయప్రదంగానే నడిచిందని చెప్పవచ్చు. పహల్గాం లాంటి సంఘటనల నేపథ్యంలో మరొక్కసారి భారత్ విదేశాంగ విధానాన్ని జాగ్రత్తగా మల్చుకొని చైనా, రష్యా స్నేహాలను బలోపేతం చేసుకోగలిగింది. బంగ్లాదేశ్ వైఖరిలో మార్పు లేకపోయినా, నేపాల్ శ్రీలంక లాంటి దేశాలు క్రమక్రమంగా భారతదేశమే నమ్మదగ్గ దేశంగా భావించే స్థితికి చేరుకుంటున్నాయి. ఆర్థిక పురోభివృద్ధి ఇండియాను ప్రపంచ దేశాల్లో పైమెట్టు మీద 2025 సంవత్సరం ఉంచగలిగింది. జనాభాలో ప్రథమ స్థానంలో ఉండటంతో మానవ వనరులు కలిగిన బలమైనదేశంగా గుర్తించ బడటం ఒక విధంగా లాభదాయకంగా మారింది. ప్రధాని మోడీ అంతర్జాతీయస్థాయిలో ప్రధాన నాయకులలో ఒకరిగా గుర్తించబడే ఎత్తుకు ఎదగటం విశేషం. విదేశీ పర్యటనలు ఎన్నో చేసి భారత్ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేయడానికి ప్రధాని చేస్తున్న కృషి అభినందించాలి. ఇలాంటి పరిస్థితులలో ఎప్పుడు ఉండే అంతర్గత వ్యవహారాల ప్రస్తావన పార్టీల విద్వేషాలు ఈవిశ్లేషణలో వేలెత్తిచూపటం తగదేమో!*



రావులపాటి సీతారాం రావు

రెండువేల ఇరవైఐదు డిసెంబరు నెల చివరకు వచ్చే సరికి ఈ యేడాది జరిగిన సంఘటనలు జ్ఞాపకం రాక తప్పదు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ జనవరి నెలలో రెండవసారి అధ్యక్షుడిగా పదవి స్వీకరించిన తర్వాత గ్లోబల్ వ్యవస్థను దాదాపు చిన్నాభిన్నం చేసినంత పని చేశారు. మొదటి టర్మ్‌లో 45వ అధ్యక్షుడిగా (2017-2021) ఉన్నప్పుడు తెగింపు నిర్ణయాలూ, చర్యలూ పరిమితంగానే ఉండేవి. 47వ అధ్యక్షుడిగా రెండవసారి రిపబ్లిక్ పార్టీ నుంచి ఎన్నికయిన తర్వాతనే డోనాల్డ్ ట్రంప్ చరిత్ర గతినే మార్చేస్తానని అనేక దేశాల పరిస్థితులలో, రకరకాల ప్రయోగాలు చేసి వణుకు పుట్టించిన మాటవాస్తవం. టారిఫ్ విధానాలతో భారత్‌ను ఆర్థికంగా దెబ్బతీశాడు. ప్రధానితో స్నేహాన్ని బలహీనపర్చుకున్నారు. మొదటిసారి ట్రంప్ ఎన్నికయినప్పుడు బిజినెస్ మాన్‌గా వ్యవహరించలేదు. రెండవసారి పక్కా బిజినెస్ మాన్‌గానే కాకుండా పక్కా లోకల్‌గా వ్యవహరించారు. బిజినెస్ మాన్‌గా చమురు గనుల మీద దృష్టిసారించారు. రష్యా, ఉక్రెయిన్ దేశాల గొడవలలో పెద్ద మనిషిగా వ్యవహరిస్తానని నమ్మబలికి రెండు దేశాల నాయకుల మధ్యఉన్న అసలు గొడవ చమురు గనులే అని, అందులో లాభసాటి వ్యాపారం చేయాలని భావించడం వల్లనే సమస్యను తెగకుండా, పుతిన్, జెలెన్‌స్కీలతో ఆటఆడుకొని, సమస్యను యధాతథంగా ఉంచగలిగాడు. రష్యా, ఇదివరకటిలా బలమైన దేశం కాకపోవడంవల్ల ట్రంప్ ఆటలు హెచ్చుగా సాగాయి. పుతిన్ దేశాధ్యక్షుడిగా 2036 సంవత్సరం వరకూ ఉండేవిధంగా 2020 సంవత్సరంలో రాజ్యాంగం సవరించి ఆ వెసులుబాటును కల్పించుకున్నా పదవిని కాపాడుకోవటం కోసం ఎప్పుడు ఏది అవసరమో అది చేయడంలోనే నిమగ్నుడై ఉండటం పుతిన్ ప్రత్యేకత. భారత్ ప్రధానిమోడీతో మాత్రం స్నేహాన్ని రష్యా అధ్యక్షుడు పుతిన్ కొనసాగిస్తూనే ఉండటం విశేషం. ఇజ్రాయిల్, పాలస్తీనల మధ్యగొడవలు కొనసాగుతూనే ఉన్నాయి. హమాస్, గాజా పేర్లు ఆ గొడవలు తెలిసిన వారికి చిరపరిచితమే. 2025లో సంఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి. డోనాల్డ్ ట్రంప్ ఈదేశాల వ్యవహారాల్లో యధావిధిగా శల్య సారథ్యం చేయటం మానుకోలేదు. బంగ్లాదేశ్ పరిస్థితి షేక్‌హసీనా దేశం నుంచి నిష్క్రమించటంతో మరింత దిగజారింది. ఆర్మీ చేతుల్లోకి వెళ్లిన తర్వాత అక్కడ దేశాన్ని పాలిస్తున్న నాయకులు ఆటబొమ్మలుగా వ్యవహరిస్తున్నారు. భారత్‌కు కొత్త తలనొప్పి బంగ్లాదేశ్ అనిశ్చిత పరిస్థితివల్ల ఏర్పడింది. (2025లో) ఈ సమస్యకు అనుబంధంగా అఫ్ఘానిస్థాన్ వ్యవహారం కూడా చెప్పుకోవచ్చు. గుడ్డిలో మెల్లలా తాలిబన్లు పాలనలోకి వచ్చిన తర్వాత భారత్‌తోనే స్నేహ సంబంధాలు నెలకొల్పుకొనే పనిలో ఈ సంవత్సరం చివరిలో చేయసా



గారు. పాకిస్థాన్‌తో అనూహ్యంగా గొడవల్లోపడ్డారు. పాకిస్థాన్ చేతుల్లోంచి ఒకప్పటి తాలిబన్ ఉగ్రవాదులు జారిపోవటం 2025లో భారత్‌కు కలిసి వచ్చిన అంతర్జాతీయ వ్యవహారంగా చెప్పుకోవచ్చు. నేపాల్, శ్రీలంకలతో భారత్ విదేశాంగ విధానంలో మార్పులు అంతగా ప్రస్ఫుటంగా లేవు. కానీ ఇప్పటికీ సరిహద్దుల్లో ఉన్న ఈ దేశాలు భారత్‌తో పూర్తిగా ఇదివరకటి మాదిరి స్నేహాన్ని అవలంబించకపోవటం ఇబ్బందిగా విదేశాంగ విధానంలో కొనసాగుతూనే ఉన్నది. స్థూలంగా విశ్లేషిస్తే భారత్ పొరుగు దేశాలు నిరంతరం శాంతిని కోరుకొనే భారత్‌తో ఇబ్బందికరంగా స్నేహాన్ని కొనసాగించడానికి కారణం ఒక విధంగా పాకిస్థాన్, చైనా దేశాలే. రావణ కాష్ఠంలా కాశ్మీర్ సమస్య భారత్ పాకిస్థాన్‌ల మధ్య రలుగుతూనే ఉన్నది. 2025సంవత్సరంలో పాకిస్థాన్ ఉగ్రవాదులు కాశ్మీర్‌లోని పహల్గాం వద్ద పర్యాటకులను కాల్చివేయడంతో మరొకసారి సమస్య పరా కాష్ఠకు చేరుకుంది. భారత్ ప్రధాని మోడీ నేతృత్వంలో ఆ విషాన్ని, విషాదాన్ని దిగమింగుతూనే నిశ్శబ్దంగా ఆపరేషన్ సిందూర్ రూపంలో ఇండియా ఆర్మీ పాకిస్థాన్ ఉగ్రవాదంపై కోలుకోలేని విధంగా గట్టి దెబ్బతీసింది. దానితో అంతర్జాతీయస్థాయిలో భారత్ యుద్ధ చతురతతోపాటు, బలమైన నైపుణ్యంగల ఆర్మీగా పేరు తెచ్చుకుంది. పాకిస్థాన్‌కు సహాయపడాలని ప్రయత్నించిన చైనాకు తీవ్ర ఆశాభంగం కలిగింది. చైనా ఆయుధాలు, యుద్ధ విమానాలు కేవలం వాటి పనితనాన్ని'రిహార్సల్స్'గా ఒక ప్రయోగం లాగానే ఉపయో గపడ్డాయి కానీ పాకిస్థాన్ గౌరవ ప్రతిష్టలు యుద్ధభూమిలో ఏమాత్రం కాపాడలేకపోయాయి. చైనా వాస్తవ పరిస్థితులను గమనించి, భారత్‌తో స్నేహసంబంధాలను మెరుగుపర్చుకొనే ప్రయత్నాలను2025 చివరి నెలలో మొదలుపెట్టి కొంతవరకు సానుకూలవైఖరితోనే భారత్‌తో వ్యవహరించటం ఒక శుభపరిణామంగా భావించక తప్పదు. రష్యా ఎప్పటిమాదిరే భారత్‌కు అనుకూలంగా తను వ్యక్తపరచ టంతో భారత్, చైనా, రష్యా, చైనాలో సమ్మిట్లు ఏర్పాటు చేసుకొని కలయికను దాదాపు ప్రకటించాయి. ఇది అంతర్జాతీయంగా ప్రస్తుతానికి ఒక నూతన పరిణామంగానే భావిం చవచ్చు. ఎంతవరకు ఈ సేహ్నబంధం కొనసాగుతుందో తెలియదు. కానీ ప్రస్తుతానికి పాకిస్థాన్ తెంపరితనానికి ముకుతాడు వేసినట్లుగానే భావించాలి. ముఖ్యంగా 2025చివర్లో ఈ పరిణామంతో భారత్ ఆసియాలో ఒక బలమైన దేశంగా పరిగణనలోకి వచ్చింది. భారత్ విషయానికి వస్తే 2025సంవత్సరం ఒక విధంగా జయప్రదంగానే నడిచిందని చెప్పవచ్చు. పహల్గాం లాంటి సంఘటనల నేపథ్యంలో మరొక్కసారి భారత్ విదేశాంగ విధానాన్ని జాగ్రత్తగా మల్చుకొని చైనా, రష్యా స్నేహాలను బలోపేతం చేసుకోగలిగింది. బంగ్లాదేశ్ వైఖరిలో మార్పు లేకపోయినా, నేపాల్ శ్రీలంక లాంటి దేశాలు క్రమక్రమంగా భారతదేశమే నమ్మదగ్గ దేశంగా భావించే స్థితికి చేరుకుంటున్నాయి. ఆర్థిక పురోభివృద్ధి ఇండియాను ప్రపంచ దేశాల్లో పైమెట్టు మీద 2025 సంవత్సరం ఉంచగలిగింది. జనాభాలో ప్రథమ స్థానంలో ఉండటంతో మానవ వనరులు కలిగిన బలమైన దేశంగా గుర్తించ బడటం ఒక విధంగా లాభదాయకంగా మారింది. ప్రధాని మోడీ అంతర్జాతీయస్థాయిలో ప్రధాన నాయకులలో ఒకరిగా గుర్తించబడే ఎత్తుకుఎదగటం విశేషం. విదేశీ పర్యటనలెన్నో చేసి భారత్ కీర్తిప్రతిష్టలను ఇనుమడింప చేయడానికిప్రధాని చేస్తున్న కృషి అభినందించాలి. ఇలాంటి పరిస్థితులలో ఎప్పు డు ఉండే అంతర్గత వ్యవహారాల ప్రస్తావన పార్టీల విద్వేషాలు ఈ విశ్లేషణలో వేలెత్తిచూపటం తగదేమో! •

# వినియోగదారుల చట్టాల పట్ల అవగాహన అనివార్యం!

ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి

ప్రపంచంలో నేడే జన్మించిన శిశువు నుంచి పండుముసలి వరకు ప్రతి ఒక్కరు వినియోగదారుడే. వినియోగదారుడే వ్యాపారానికి కేంద్ర బిందువు. నేటి డిజిటల్ యుగంలో ఈ వ్యాపారాలు పెరుగుతున్న వేళ వినియోగదారులు అప్రమత్తంగా ఉండవల్సిన అగత్యం ఏర్పడింది. ఒక వస్తువును కొన్నప్పుడు లేదా అమ్మినప్పుడు సరైన న్యాయం పొందడం కనీస అవసరం. 1960ల నుంచే వినియోగదారుల చైతన్య ఉద్యమాలు ప్రారంభం కావడం, దినదినం తీవ్ర రూపం దాల్చడం, వినియోగదారుల మండలి/ఫోరంలు ఏర్పడడం, వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాలు రావడం గమనిస్తున్నాం. వినియోగదారులకు చట్టం కొన్ని నిర్దిష్టమైన హక్కులను కల్పించింది. సంరక్షణ హక్కు (రైట్ టు సేఫ్టీ), సమాచార హక్కు (రైట్ టు ఇన్ఫర్‌మేషన్), ఎంపిక హక్కు (రైట్ ఛూజ్), వివరణ పొందే హక్కు(రైట్ టు బి హర్డ్), ఫిర్యాదుల పరిష్కార హక్కు(రైట్ టు సీక్ రిడ్రెస్సల్), వినియోగదారుల విద్యాహక్కు(రైట్ టు కన్జ్యూమర్ ఎడ్యుకేషన్) అనబడే ఆరు హక్కులను భారత వినియోగదారుల పరిరక్షణ చట్టం, 1986 కల్పించడం హర్షదాయకం. వినియోగదారులకు సంబంధించిన అతి ముఖ్యమైన ఈ చట్టం 24 డిసెంబర్ 1986న పార్లమెంట్ ద్వారా చేయబడిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా 24 డిసెంబర్‌న దేశ వ్యాప్తంగా జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం (నేషనల్ కన్జ్యూమర్ రైట్స్ డే)" పాటించుట ఆనవాయితీగా మారింది. జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం 2025 ఇతివృత్తంగా సుస్థిర జీవనశైలి వైపు అడుగులు (ఏ జెస్ట్ ట్రాన్సిషన్ టు సస్టేనబుల్ లైఫ్ స్టైల్స్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతోంది. వినియోగదారుల దోపిడీ, స్వార్థపరమైన వ్యాపారుల అనైతిక విక్రయ పద్ధతులు, వినియోగదారుల అభిరుచులను తమకు అనుకూలంగా మార్చుకోవడం, మోసపోయిన వినియోగదారులకు తిరిగి న్యాయం అందించడం, జరిగిన నష్టానికి/ అసౌకర్యానికి పరిహారం పొందడం, అనారోగ్యకర వ్యాపార పద్ధతులను అరికట్టడం, అవసరమైనప్పుడు వినియోగదారుల ఫోరం/మండలిని ఆశ్రయించడం లాంటి వెసులుబాట్లను వినియోగదారులకు చట్టం కల్పించడం ముదావహం. జాతీయ వినియోగదారుల హక్కులదినం వేదికగా పలు ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు విద్యాలయాలు, పౌర సమాజంలో వినియోగదారుల హక్కుల పట్ల కార్యశాలలు /సెమినార్లు/ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. వినియోగదారుల హక్కులకు భంగం కలిగినప్పుడు మూడు అంచెల వ్యవస్థ కలిగిన పరిహార మార్గాలను చట్టం కల్పించింది. పరిహార విలువ ఒక కోటి రూపాయల లోపు ఉన్నప్పుడు జిల్లాస్థాయి వినియోగదారుల వివాదాల పరిహార కమీషన్‌కు ఫిర్యాదు చేయడం, రూ: 1 నుంచి రూ: 10 కోట్ల వరకు రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిహార కమీషన్‌కు, రూ: 10 కోట్లు దాటితే జాతీయ వినియోగదారుల వివాదాల పరిహార కమీషన్‌కు ఫిర్యాదులు చేసి ఉచితంగా న్యాయం పొందవచ్చు. వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం, 1986 తర్వాత కొన్ని సవరణలతో మరో వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం, 2019ని తీసుకురావడంతో వినియోగదారుడికి న్యాయం జరగడానికి చట్టమే ఒక పదునైన ఆయుధంగా అందించడం జరిగింది. ఐరాస కూడా ప్రతి ఏటా మార్చి నెలలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినం పాటించుట కొనసాగుతున్న విషయం మనకు తెలుసు. ప్రతి పౌరుడు ఒక వినియోగదారుడిగా తమ హక్కులను తెలుసుకొని, మోసపోకుండా, న్యాయబద్ధమైన సేవలను పొందడానికి అవసరమైన కనీస వినియోగదారుల అవగాహనను కలిగి ఉండాలి. మనల్ని మనమే చట్టం ద్వారా రక్షణ పొందుతూ అనైతిక వ్యాపార పోకడలకు అడ్డుకట్ట వేయాలి. వినియోగదారుల చైతన్య ఉద్యమాల ద్వారా సామాన్య జనాలకు వినియోగదారుల హక్కుల గూర్చి అవగాహన కల్పించాలి. వినియోగదారుడిని మన చట్టాలు శక్తివంతం చేసాయని, వాటి నీడన సురక్షితంగా జీవనయానం సాగించాలని కోరుకుందాం. అడుగ డుగున అప్రమత్తతతో ఉందాం. నైతికత గీత దాటిన వ్యాపారవేత్తలకు లేదా కంపెనీలకు లేదా సేవలకు చట్ట తీవ్రతను పరిచయం చేద్దాం. •

# యువతలో నైపుణ్యం పెరిగితేనే 'వికసిత భారతం'

గోరంట్ల శివరామకృష్ణ

ఏ దేశానికైనా నైపుణ్యాలతో కూడిన యువత ప్రధాన బలం. ప్రపంచంలో అత్యధిక యువజనాభా గల దేశం మనదే. ప్రపంచ యువజనాభా 180కోట్లుగా ఉంటే..అందులో 28 శాతం వాటా మనదే. మరి మన యువతలో ఉండాల్సినంత ఉత్తేజం, ఉత్సాహం ఉన్నాయా?అంటే వెంటనే జవాబు వచ్చే పరిస్థితి లేదు. అటు ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న, పేద దేశాలన్నింటిలోనూ ఇదే దుస్థితి. మరోవైపు, 21వ శతాబ్దపు ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రపంచ యువతను ఉమ్మడి లక్ష్యాల వైపు నడిపించగలిగితేనే ప్రపంచాభివృద్ధి సాధ్యమవుతుందని ఆర్థికవేత్తలు స్పష్టం చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రతిదేశంలోనూ అక్కడి పరిస్థితులు, అవకాశాలు, పరిమితుల ప్రాతిపదికగా యువత కోసం ఒక నైపుణ్యాభివృద్ధి ప్రణాళికను ఆయా ప్రభుత్వాలు రూపొందించుకోవాలని వారు సలహాఇస్తున్నారు. దేశీయ అవసరాలు తీర్చుకుంటూనే, ప్రపంచ అవసరాలకు తమ మానవవనరులను సిద్ధం చేసే రీతిలో ప్రభుత్వాలు ఈప్రణాళికను సిద్ధం చేయగలిగితే ఈ గ్లోబల్ యుగంలో ఉపాధి కొరతను అధిగమించటమేగాక ప్రపంచ అవసరాలు తీరుతాయనేది వారు సూత్రీకరిస్తున్నారు. ఇక మనదేశం విషయానికి వస్తే ఇనుప కండరాలు, ఉక్కునరాలు, వజ్ర సంకల్పమున్న యువతకు సరైన మార్గ నిర్దేశకత్వం లభిస్తే అద్భుతాలు సృష్టించొచ్చని నాటి వివేకానందుడి మొదలు నేటి వరకు పలువురు చెబుతునూ ఉన్నారు. ప్రశ్నను ఆయుధంగా మలచుకుని, తర్కంతో వినూత్న ఆవిష్కరణలు చేయగల సామర్థ్యం యువభారతానికి ఉందని నేటి భారత విజయాలు చెబుతున్నప్పటికీ.. కొన్ని అనివార్యతలు ఈ సానుకూల పరిణామానికి అడ్డుగోడలుగా నిలుస్తున్నాయి. ప్రపంచపు అతిపెద్ద జనశక్తిగా ఉన్న భారతదేశంలో పేదరికం కారణంగా నేటికీ అందరికీ విద్య అనేది నినాదంగా మిగిలిపోయింది. దేశంలో ప్రాథమిక విద్య మొదలు అన్ని స్థాయిలలో మూసధోరణిలోసాగుతున్న విద్యా వ్యవస్థలను సంస్కరించటంతోబాటు యువత భవిష్యత్‌కు దారులు పరిచే మన విశ్వవిద్యాలయాల్లోని బోధన, పరిశోధనా పరమైన వసతులను మెరుగుపరచాలని రెండు దశాబ్దాలుగా విద్యావేత్తలు నెత్తీనోరూ మొత్తుకుంటున్నారు. గత పదేళ్లుగా ఈ దిశగా కొంత సానుకూల పరిణామాలు చోటు చేసుకుంటున్నా ఈ వ్యవస్థలు ఇంకా పూర్తిగా గాడిన పడలేదనేది కాదనలేని వాస్తవం. ప్రపంచ మార్కెట్లో బోలెడన్ని ఉపాధి అవకాశాలున్నప్పటికీ, వాటిని అందిపుచ్చుకోగల నైపుణ్యాలు మన యువతకు లేకపోవటంతో నేటికీ దేశంలో యువత ఉపాధి అనేది పెద్ద సమస్యగా మారింది. ఇంత పెద్ద దేశంలో కేవలం ఢిల్లీ, హర్యానాలలో మాత్రమే రాష్ట్ర స్థాయిలో స్కిల్ వర్సిటీలుండగా, ఇటీవలే తెలంగాణలోనూ అలాంటి ప్రయత్నం జరుగుతోంది. వాస్తవానికి ప్రతి రాష్ట్రానికి ఇలాంటి వర్సిటీ అవసరముందని విద్యావేత్తలు సూచిస్తున్నారు. భారత్‌లో 15-29ఏళ్ల మధ్య వయస్కులను యువతగా పరిగణిస్తుండగా, స్థూల దేశీయోత్పత్తిలో వీరి వాటా 34శాతంగా ఉంది. రాబోయే ఇరవయ్యేళ్ల కాలంలో యువ జనాభా విషయంలో మనదేశాన్ని మరే దేశమూ అందుకోలేదనే మాటలు ఒకవైపు సంతోషాన్ని, మరోవైపు



ఆందోళననూ కలిగిస్తున్నాయి. పనిచేయగల వయసులోఉన్న యువత పెద్ద సంఖ్యలో ఉండటం ఈసంతోషానికి కారణమైతే, వారికి ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన నైపుణ్య శిక్షణ అందటం లేదనే వాస్తవం ఆందోళనకు కారణమవుతోంది. దేశంలో డిగ్రీ చదివిన వారిలో 35.2శాతం, పీజీ పట్టా పుచ్చుకున్నవారిలో 36.2శాతం, సంప్రదాయ వృత్తి విద్యా కోర్సులను అభ్యసించినవారిలో 33 శాతం మంది నిరుద్యోగులుగా మిగిలిపోవటం లేదా తమ చదువుకు తగని చిన్నాచితకా కొలువులతో జీవితాలను నెట్టుకొస్తున్నారని జాతీయ గణాంకాలు చెబుతున్నాయి. ఇక పురుషులతో పోల్చితే యువతుల్లో నిరుద్యోగ సమస్య చాలా ఎక్కువగా ఉంది. దేశ జనాభాలో 48శాతం వాటా మహిళలదే అయినా కార్మిక శక్తిలో నేటికీ వారి భాగస్వామ్యం 20 శాతమే! మహిళలకు అనువైన ఉద్యోగాల కల్పనలోనూ మన ప్రభుత్వాల వైఫల్యం, పురుషాధిక్య భావజాలం, మెరుగైన పని వాతావరణం, ఇంటి నుంచి పని ప్రదేశాలకు తగిన రవాణా సదుపాయాలు లేకపోవటం, పిల్లలు, కుటుంబం బాధ్యతలు పూర్తిగా కుటుంబంలోని మహిళల మీదనే పడటం వంటి అనేక కారణాలు మనదేశంలో మహిళాశక్తికి సమానావకాశాలను దూరంచేస్తున్నాయి. ఏటా దాదాపు 1.1 కోట్ల దేశీయ యువత కొత్తగా ఉద్యోగాల వెతుకులాట మొదలు పెడుతుండగా, వారిలో సగం మంది తగిననైపుణ్యాలు లేవని జాతీయస్థాయి సర్వేలు చెబుతున్నాయి. మరోవైపు, తమ సంస్థలలో పనిచేయటానికి మెరుగైన మానవవనరులు దొరకటం లేదంటూ పలు ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ సంస్థలు వాపోతున్నాయి. తగిన నైపుణ్యాలను యువతకు అందిస్తూ ఈఅగాధాన్ని పూడ్చటమే ఇప్పుడు మనప్రభుత్వాల ముందున్న అతిపెద్ద సవాలు! మన దేశ కార్మికశక్తిలో 92 శాతానికిపైగా అసంఘటిత రంగంలో ఉండగా, 8శాతం మంది మాత్రమే సంఘటిత రంగంలో సేవలందిస్తున్నారు. ఈ రెండు వ్యవస్థల అవసరాలు పూర్తిగా భిన్నమైనవే అయినా, యువతకు నైపుణ్యాలను అందించి, వారిని నిలకడగలఉపాధి బాటపట్టించటం అవసరం. అలాగే దేశశ్రమశక్తిలో ప్రాంతాల వారీగానూ స్పష్టమైన అంతరాలు కనిపిస్తున్నాయి. మన దేశంలో బెంగాల్, కేరళ, కర్ణాటక, తమిళ నాడు, ఏపీలలో యువ జనాభా తగ్గుతుండగా, రాజస్థాన్, బీహార్, యూపీ, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో యువ జనాభా ఎక్కువగా ఉంది. అయితే ఉత్తరాది యువత సాంకేతిక విద్యలేక సంప్రదాయ వృత్తులకే పరిమితం అవుతుండగా, దక్షిణాది యువత టెక్ నైపుణ్యాలను అందిపుచ్చుకుని విదేశీబాటపడుతున్నారు. ఈ లోపాన్ని సరిదిద్దితే కాస్త ఆలస్యంగానైనా ఈ అంతరాలను సరిచేయవచ్చు. దేశంలో 2022 నాటికి 40కోట్ల యువతకు నైపుణ్య శిక్షణనిచ్చి, భిన్నరంగాల్లో వారిని తిరుగులేని మానవ వనరులుగా మలచే లక్ష్యంతో2015లో మోడీసర్కారు తెచ్చిన నైపుణ్య భారత్ కార్యక్రమం కొన్నిరంగాలకే పరిమితం కావటం, తర్వాత వచ్చిన కొవిడ్ విపత్తుమూలంగాకొంతమేర మాత్రమే విజయవంతమైంది. ఈ కార్యక్రమాన్ని మరోసారి సంస్కరించి, మరింత సమగ్రంగా ఈకార్యక్రమాన్ని జాతీయ స్థాయిలో విద్యాసంస్థలను విధిగా భాగస్వాములను చేస్తూ అమల్లోకి తీసుకురావాల్సిన అవసరముందని విద్యా వేత్తలు గట్టిగా సూచిస్తున్నారు. అలాగే, 2016లో ప్రారంభ మైన స్టార్టప్ ఇండియా మూలంగా, అత్యధిక సంఖ్యలో అంకుర సంస్థలున్న మూడో దేశంగా భారత్‌ను మార్చినా స్టార్టప్‌లకు కావలసిన సదుపాయాలు, అనువైన వాతావరణం దేశంలో నేటికీ ఏర్పడలేదు. మనదేశంలో 94శాతానికిపైగా స్టార్టప్‌లు నిధులు, తగిన మార్కెట్ సదుపాయాలు, లాజిస్టిక్ కొరత మూలంగా ఆరంభమైన ఏడాదిలోపే మూతబడుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. మరోవైపు, విశేషప్రతిభ గల నిపుణులంతా మెరుగైన ఉపాధి, పరిశోధనపేరుతో దేశం విడిచి పోవటంవల్ల కూడా దేశం భారీగానష్టపోతోంది. ప్రభుత్వాలు మేలుకొని, యువత నైపుణ్యాల మీద దృష్టి సారించాలి. •

# వాయుకాలుష్యంతో ఢిల్లీ ఉక్కిరి బిక్కిరి

## ప్రమాదకర స్థాయికి చేరిన గాలి నాణ్యత, కాలుష్యానికి తోడు కమ్మేసిన పొగమంచు




న్యూఢిల్లీ, డిసెంబరు 23: ఓవైపు చలి తీవ్రత, మరోవైపు తీవ్ర కాలుష్యంతో ఢిల్లీ ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నగరంలో గాలి నాణ్యత సూచిక మరోసారి ప్రమాదకరస్థాయిలో నమోదైంది. మంగళవారం ఉదయం 8:30 గంటల సమయంలో ఏక్యూఐ లెవెల్స్ 415గా నమోదయ్యాయి. కాలుష్యానికి తోడు నగరాన్ని దట్టమైన పొగమంచు కమ్మేసింది. దీంతో విజిబిలిటీ దారుణంగా పడిపోయింది. ఫలితంగా రోడ్డు, రైలు, విమాన సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు ప్రకారం ఢిల్లీలోని దాదాపు 30 ఎయిర్ మానిటరింగ్ స్టేషన్లలో గాలి నాణ్యత తీవ్ర స్థాయిలో నమోదైంది. కొన్ని ఏరియాల్లో ఏక్యూఐ 450ని దాటింది. అత్యధికంగా ఆనంద్ విహార్ ప్రాంతంలో ఏక్యూఐ లెవెల్స్ 466గా నమోదయ్యాయి. ఆ తర్వాత జహంగీర్‌పురిలో 447, అశోక్ విహార్‌లో 444, ద్వారకా సెక్టార్ 8లో 440, ఐటీవోలో 436, చాందినీ చౌక్ ప్రాంతంలో 425, జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం వద్ద 417, అలీపూర్‌లో 408, బురారీ క్రాసింగ్ వద్ద 390, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు టెర్మినల్3 వద్ద 379, దిల్‌షద్ గార్డెన్‌లో 336, ఐఐటీ ఢిల్లీ ప్రాంతంలో 387, లోధీ రోడ్డులో 368గా గాలి నాణ్యత సూచిక నమోదైంది. గురువారం వరకూ ఢిల్లీలో గాలి నాణ్యత విషపూరితంగా ఉంటుందని, రాబోయే ఆరు రోజుల్లో చాలా పేలవమైన, తీవ్ర స్థాయిల్లో నమోదవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాలుష్యానికి తోడు నగరాన్ని దట్టమైన పొగకమ్మేసింది. దీంతో దృశ్యమానం దారుణంగా పడిపోయింది. ముందు వెళ్తున్న వాహనాలు కనిపించని పరిస్థితి. పొగ మంచు విమాన రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. ఇవాళ ఉదయం ఢిల్లీకి రాకపోకలు సాగించే పది విమానాలు రద్దయ్యాయి. అందులో ఆరు అరైవల్స్ కాగా, నాలుగు డిపార్చర్స్ ఉన్నాయి. మరికొన్ని విమానాలు దారి మళ్లించగా, కొన్ని ఆలస్యంగా నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రయాణికులకు ఢిల్లీ ఎయిర్‌పోర్టు కీలక అడ్వైజరీ జారీ చేసింది. ప్రస్తుతం విమాన కార్యకలాపాలు సాధారణంగానే ఉన్నాయని తెలిపింది. అయితే, ప్రయాణికులు తమ ఫ్లైట్ స్టేటస్ కోసం విమానయాన సంస్థలను సంప్రదించాలని సూచించింది. పొగ మంచు రైలు సేవలకు కూడా తీవ్ర అంతరాయం కలిగిస్తోంది. విజిబిలిటీ తగ్గిపో వడంతో పలు రైళ్లుఆలస్యంగా నడుస్తున్నాయి. మరికొన్ని రద్దయ్యాయి.


దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



# భారత్-పాక్ అణు యుద్ధం ఆపిందినేనే..

## మరోసారి ట్రంప్ నోట ఆపరేషన్ సిందూర్

న్యూఢిల్లీ, డిసెంబరు, 23: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మళ్లీ మళ్లీ పాతపాటే పాడారు. ఇండియా, పాకిస్థాన్ మధ్య సంక్షోభాన్ని తానే పరిష్కరించినట్లు చెప్పారు. లక్షల సంఖ్యలో ప్రజల జీవితాలను కాపాడారని, పాక్ సర్కారు తనను మెచ్చుకున్నట్లు కూడా ఆయన తెలిపారు. భారత్, పాక్ మధ్య అణ్వాయుధ యుద్ధాన్ని నిలువరించామని, పాకిస్థాన్ అధినేత, ఫీల్డ్ మార్షల్‌తో పాటు ఆ దేశ ప్రధాని కూడా తన మధ్యవర్తిత్వాన్ని మెచ్చుకున్నట్లు చెప్పారు. ప్రెసిడెంట్ ట్రంప్ సుమారు కోటి మంది లేదా అంత కన్నా ఎక్కువ మంది ప్రాణాలు కాపాడినట్లు పాకిస్థాన్ ప్రశంసించినట్లు ఆయన పేర్కొన్నారు. ఫ్లోరిడాలోని మార్‌ఎలాగో ఎస్టేట్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. డిఫెన్స్ సెక్రటరీ ఈట్ హెగ్‌సెత్, నేవీ మంత్రి జాన్ పెలాన్, విదేశాంగ మంత్రి మార్కో రూబియోలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మీకు తెలుసు కదా 8 విమానాలను కూల్చేశారని, ఆ యుద్ధం మళ్లీ ఉగ్రంగా మారే సమయంలో, ప్రెసిడెంట్ ట్రంప్ కోటి మంది ప్రాణాలను కాపాడారని అన్నారని, అన్ని యుద్ధాలను పరిష్కరించామని, కానీ ఒకే ఒక్క యుద్ధం పరిష్కరించలేదని, ఉక్రెయిన్‌రష్యా యుద్ధాన్ని తాను ఆపలేకపోయినట్లు ట్రంప్ తెలిపారు. పెహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా మే 7వ తేదీన ఆపరేషన్ సింధూర్ చేపట్టగా, ఇండియా పాక్ మధ్య సంధి కుదిరినట్లు మే 10వ తేదీన ట్రంప్ ప్రకటించారు. వాషింగ్టన్‌లో రాత్రంతా జరిగిన చర్చల తర్వాత పూర్తి స్థాయిలో కాల్పుల విరమణ కుదిరినట్లు ట్రంప్ తన సోషల్ మీడియాలో వెల్లడించారు. అయితే ఆ నాటి నుంచి ఇప్పటి వరకు కనీసం 60 కన్నా ఎక్కువ సార్లు ఇండియా, పాక్ యుద్ధాన్ని ఆపినట్లు ఆయన చెబుతూనే ఉన్నారు. ఇండోపాక్ ఉద్రిక్తతలను తగ్గించినట్లు చెప్పారు. కానీ భారత ప్రభుత్వం మాత్రం మూడవ దేశ జోక్యాన్ని ఖండించింది. రెండు దేశాలు ఓ ఒప్పందం ప్రకారం సంయుక్తంగా మే 10వ తేదీన యుద్ధాన్ని ఆపేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది.




# విడియోగేమ్స్ సృష్టికర్త విన్స్ జంపెల్లా మృతి

న్యూఢిల్లీ, డిసెంబరు 23: కాల్ ఆఫ్ డ్యూటీ వీడియో గేమ్ సిరీస్ సృష్టికర్త విన్స్ జంపెల్లా మృతి చెందారు. వీడియో గేమ్ రంగంలో నిష్ణాతుడిగా ఆయనకు పేరుంది. ఆయన వయసు 55 ఏళ్లు. ఎలక్ట్రానిక్ ఆర్ట్స్ అనే వీడియో గేమ్ కంపెనీ ఆయన స్థాపించారు. ఏ కారణం చేత ఆయన మరణించారో చెప్పలేదు. కాలిఫోర్నియాలో జరిగిన కారు ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. 2010లో రెస్పాన్ ఎంటర్‌టైన్మెంట్ కంపెనీని జంపెల్లా స్థాపించారు. ఎలక్ట్రానిక్ ఆర్ట్స్ కంపెనీకి ఇది అనుసంధానమైంది. వీడియో గేమ్ డెవలపర్ కంపెనీ ఇన్ఫినిటీ వార్డు కంపెనీలోనూ ఆయన చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా చేశారు. కాల్ ఆఫ్ డ్యూటీ సిరీస్‌ను ఆ కంపెనీయే డెవలప్ చేసింది. వీడియో గేమ్ పరిశ్రమలో జంపెల్లా ప్రభావం చాలా గాఢమైందని ఎలక్ట్రానిక్ ఆర్ట్స్ ప్రతినిధి ఓ ప్రకటనలో చెప్పారు.

## 30 దేశాల దౌత్యవేత్తలకు ట్రంప్ రీకాల్

వాషింగ్టన్, డిసెంబరు 23: అమెరికా అధ్యక్షుడుగా రెండోసారి బాధ్యతలుచేపట్టిన డొనాల్డ్‌ట్రంప్ తన అమెరికా ఫస్ట్, అమెరికన్‌ఫస్ట్ నినాదాన్ని నలుదిశలా వ్యాపింపచేస్తున్నారు. ఇందులో భాగంగానే తనకు విధేయులైనవారిని నియమించుకునేందుకు విదేశాంగశాఖను సైతం ఇపుడుప్రక్షాళనచేస్తున్నారు. సుమారు 30 దేశాల్లోని అమెరికా రాయబారులు, సీనియర్ దౌత్యాధికారులను వెనక్కి పిలిపించారు. వీరిలో ఎక్కువ శాతం ఆఫ్రికాలోని 13దేశాలు, ఆసియాలోని ఆరుదేశాలు, యూరోప్ నాలుగు, మధ్యప్రాచ్యంలో రెండుదేశాలు, దక్షిణ, మధ్య ఆసియాలో రెండుదేశాలు, పశ్చిమహేంప్‌షైర్‌లోని రెండుదేశాల్లోని దౌత్య అధికారులు ఉన్నారు. ఆఫ్రికాలో నైజీరియా, రువాండా, ఉగాండా, ఐవరీకోస్ట్, సెనెగల్ వంటివి ఉంటే ఆసియాలో ఫిలిప్పీన్స్, వియత్నాం, ఫిజి, లావోస్, మార్షల్ ఐలాండ్స్, పపువాన్యూగునియాలున్నాయి. యూరోప్‌లో ఆర్మేనియా, స్లోవేకియా, మాంటెనెగ్రో, ఉత్తర మెసిడోనియాలున్నాయి. ట్రంప్ అనుసరిస్తున్న ఈ విధానాన్ని అమెరికా విదేశీ సేవల సంఘం తీవ్రంగా విమర్శించింది. ఈ విధానం అత్యంత లోపభూయిష్టమని, అధికారుల నైతికతను దెబ్బ తీస్తుందనికూడా వాదించింది. కొందరు ప్రజా ప్రతినిధులు అయితే ఆందోళన కూడా వ్యక్తం చేసారు. కానీ ట్రంప్ మాత్రం విదేశాంగ విధానం, ఇతర ప్రపంచదేశాలసంబంధాలపరంగా తమ వారిని నియమించుకుంటేనే తనకు ప్రయోజనం అన్నట్లుగా తనదైన రీతిలో ముందుకు పోతున్నారు. కానీ విదేశాంగ నిపుణులు, మాజీ దౌత్యవేత్తలు మాత్రం అమెరికా దౌత్యవిధానాన్ని కూడా ట్రంప్ రాజకీయం చేస్తున్నారని, సంస్థాగత విద్రోహచర్యలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికీ 80మందికిపైగా విదేశాంగశాఖలో ఖాళీలున్నాయని, ఇపుడు తొలగింపులు, మార్పులతో మరికొన్ని ఖాళీలు రావచ్చని చెపుతున్నారు.

# వేతనం ఆధారంగా హెచ్1బి: వీసా ఎంపికలో కీలక మార్పులు




వాషింగ్టన్, డిసెంబరు 23: విదేశీ ఉద్యోగులకు ఇచ్చే హెచ్ 1 బి వీసా ఎంపిక ప్రక్రియలో కీలక మార్పులకు అమెరికా సిద్ధమైన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించి డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఇప్పటికే ప్రతిపాదనలు రూపొందించగా వాటిపై తుది సమీక్ష మొదలైంది. నైపుణ్యం, వేతనాల ఆధారిత లాటరీ వ్యవస్థ కోసం రూపొందించిన నిబంధనలను ఆఫీస్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ బడ్జెట్ సమీక్షిస్తోంది. ఈ మేరకు ఇమిగ్రేషన్ సంస్థ ఫ్రాగోమెన్ నివేదికను ఉటంకిస్తూ కథనాలు వెల్లడయ్యాయి. ఫెడరల్ నిబంధనల మార్పుల ప్రక్రియలో ఆఫీస్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ బడ్జెట్ సమీక్షను చివరిదశగా పరిగణిస్తారు. ఇక్కడ ఆమోదం పొందిన తర్వాత నిబంధనలు ఖరారు చేసి వాటి కాపీని త్వరలోనే విడుదల చేయనున్నట్లు సమాచారం. వచ్చే ఏడాది నుంచే హెచ్1బి వీసాల జారీకి ఈ కొత్త నిబంధనలను అమలు చేయాలని అమెరికా సర్కార్ భావిస్తోంది. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన తేదీ వెలువడలేదు. నిపుణులైన కార్మికులు మాత్రమే దేశంలోకి వచ్చేలా, అమెరికన్లకు ప్రాధాన్యం కల్పించేలా అగ్రరాజ్యం ఈ కొత్త మార్పులు తీసుకురానుంది. ప్రస్తుతం హెచ్‌బి వీసాల జారీకి కంప్యూటరైజ్డ్ లాటరీ విధానాన్ని అనుసరిస్తుండగా ఇకపై వెయిటెడ్ సెలక్షన్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టనున్నారు. దీని ప్రకారం ఉద్యోగి వేతన స్థాయిని అనుసరించి రిజిస్ట్రేషన్‌లో ప్రాధాన్యం కల్పించడం, వేతన వర్గీకరణ ఆధారంగా దరఖాస్తులను విభజించడం వంటివి చేయనున్నారు. అంటే ఇకపై అధిక వేతనం కలిగి ఉద్యోగులకు హెచ్1 బి వీసాలు ఎక్కువగా దక్కే అవకాశం ఉంది.




# ఉత్తర కొరియాలో అమెజాన్‌కు నో ఎంట్రీ

ప్యాంగ్యాంగ్ , డిసెంబరు 23: తన సంస్థలో ఉద్యోగాల కోసం ఉత్తరకొరియా పౌరుల నుంచి వచ్చిన దరఖాస్తులను ప్రముఖ ఇ కామర్స్ సంస్థ అమెజాన్ బ్లాక్ చేసింది. ఈ విషయాన్ని లింక్డిన్ పోస్ట్ ద్వారా అమెజాన్ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ స్టీఫెన్ స్మిత్ వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా మరీ ముఖ్యంగా అమెరికాలో రిమోట్ ఐటి ఉద్యోగాలను పొందేందుకు నార్త్‌కొరియన్లు ప్రయత్నిస్తున్నారు. గత ఏడాది కాలంలో ఉత్తర కొరియా నుంచి తమ సంస్థకు వచ్చిన అప్లికేషన్లలో 30శాతం పెరుగుదల కనిపించిందని స్టీఫెన్ పేర్కొన్నారు. ఇలాంటివారు ల్యాప్‌టాప్ ఫార్మ్స్ పై ఆధారపడతారని స్మిత్ హెచ్చరించారు. దీనిలోఉద్యోగుల ఫోన్ నంబర్లు, విద్యార్హతలు వంటి వాస్తవ వివరాలు తెలుసుకోవడం కష్టమవుతుందన్నారు. ఈ సమస్య అమెజాన్ ఒక్కటే ఎదుర్కోవడం లేదు. ఇలాంటి మోసాలు కేవలం ఉద్యోగాలకే పరిమితం కావని, ఆర్థిక దోపిడీ, డేటా ఉల్లంఘనలకు దారి తీయొచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల ఆరిజోనాలో ల్యాప్‌టాప్ ఫార్మ్స్ నిర్వహిస్తూ ఉత్తరకొరియా ప్రభుత్వానికి 17 మిలియన్ డాలర్ల ఆదాయం సమకూరిందని అధికారులు దర్యాప్తులో గుర్తించారు. పేదరికంలో కొట్టుమిట్టాడుతోన్న కిమ్ జోంగ్ ఉన్ ప్రభుత్వం నిధుల కోసం తన పౌరులను ఇతర దేశాల్లో ఉద్యోగాల్లోకి చొప్పిస్తుంటుంది. వారి జీతం అణుకార్యక్రమాలకు మళ్లిస్తుం దన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రముఖ కంపెనీల్లో ఉత్తరకొరియా వాసులు, అమెరికా వారిలా నటిస్తూ ఉద్యోగాలు చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి.

వీరు దొంగిలించిన తప్పుడు ఐడిలతో ఉద్యోగాలు సంపాదించినట్లు గుర్తించారు. ఐక్యరాజ్యసమితి ప్రకారం ఉత్తరకొరియా ఐటి వర్కర్స్ స్కామ్ రూపంలో 2018 నుంచి ఏటా ఆ దేశానికి 250 నుంచి 600 మిలియన్ డాలర్ల వరకు చేరుతున్నట్లు తేలింది. ముఖ్యంగా ఎఐ వినియోగంలోకి వచ్చాక ఉత్తరకొరియా వాసుల స్కామ్‌లు పెరిగిపోయినట్లు పేర్కొంది.

# ప్రియుడి మోజులో భర్తను ముక్కలు చేసిన భార్య

## బాగోతం బయటపడి కటకటాల వెనక్కి



చందౌసి,(యుపి) డిసెంబరు 23: సంచలనం సృష్టించిన బ్లైండ్ మర్డర్ కేసు మిస్టరీని ఉత్తర ప్రదేశ్ పోలీసులు ఛేదించారు. ప్రియుడితో కలిసి భర్తను కిరాతకంగా హత్య చేసిన భార్య ఆట కట్టించి కటకటాల వెనక్కి పంపారు. ఈ నెల 15న చందౌసి ప్రాంతంలోని ఒక ఈద్గా వెనుక నల్లటి బ్యాగులో కుళ్లిన స్థితిలో ఒక మనిషి మొండెం లభ్యమైంది. తల లేకపోవడంతో ఆ వ్యక్తి ఎవరో గుర్తు పట్టడం పోలీసులకు సవాలుగా మారింది. అయితే, ఆ మొండెం చేతిపై రాహుల్ అనే పేరు టాటూగా ఉండటాన్ని పోలీసులు గమనించారు. అదే ఈ కేసులో కీలకంగా మారింది. రాహుల్ అనే పేరుతో ఉన్న మిస్సింగ్ కేసులను ఆరా తీయగా రూబీ అనే మహిళ తన భర్త రాహుల్ కనిపించడం లేదని నవంబర్ 24న ఫిర్యాదు చేసినట్టు తేలింది. పోలీసులు ఆమెను పిలిపించి ఆ మొండెం పక్కన ఉన్న బట్టలను చూపించారు. కానీ ఆ కిలాడీ భార్య ఏమాత్రం తడబడకుండా ఇవి నా భర్తవి కావు అని చెప్పింది. అయితే ఆమె ప్రవర్తనపై అనుమానం వచ్చిన పోలీసులు ఆమె మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని తనిఖీ చేశారు. పోలీసులు రూబీ ఫోన్ గ్యాలరీని వెతుకుతుండగా ఒక ఫోటో కనిపించింది. అందులో తన భర్త రాహుల్ వేసుకున్న టీషర్ట్, ఆ బ్యాగులో దొరికిన టీషర్ట్ ఒకటేనని పోలీసులు నిర్ధారించుకున్నారు. ఆ ఫోటోను చూపించి గట్టిగా నిలదీయడంతో రూబీ అసలు విషయాన్ని ఒప్పుకుంది. రూబీకి గౌరవ్ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఉంది. నవంబర్ 17 అర్ధరాత్రి రూబీ తన ప్రియుడిని ఇంటికి పిలిపించుకుంది. అదే సమయంలో హఠాత్తుగా భర్త రాహుల్ రావడంతో వారిద్దరినీ అభ్యంతరకర స్థితిలో చూశాడు. గొడవ మొదలవడంతో రూబీ, గౌరవ్ కలిసి రాహుల్ తలపై బలంగా కొట్టి అక్కడికక్కడే చంపేశారు. నేరం బయటపడకుండా ఉండేందుకు మరుసటి రోజు కట్టర్ మెషీన్‌ను తెప్పించి రాహుల్ శరీరాన్ని ముక్కలుగా కోశారు. వాటిని ఒక బ్యాగులో పెట్టి 50 కిలోమీటర్ల దూరంలోని గంగా నదిలో పడేశారు. మొండాన్ని మరో బ్యాగులో పెట్టి ఊరి బయట పడేశారు. ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు వారం రోజుల తర్వాత స్వయంగా పోలీసుల వద్దకు వెళ్లి భర్త కనిపించడం లేదని ఫిర్యాదు చేసింది. పోలీసులు తాజాగా ఆ కట్టర్ మెషీన్‌ను స్వాధీనం చేసుకున్నారు. రూబీ, ఆమె ప్రియుడు గౌరవ్‌ను అరెస్ట్ చేసి జైలుకు పంపారు. నదిలో పడేసిన మిగిలిన శరీర భాగాల కోసం గాలింపు కొనసాగుతోంది.

# బంగ్లా హైకమిషన్ ఎదుట విహెచ్‌పి నిరసనలు






న్యూఢిల్లీ, డిసెంబరు 23: బంగ్లాదేశ్‌లో హిందూ యువకుడు దీపు చంద్ర దాస్ హత్యకు నిరసనగా న్యూఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్ ఎదుట నిరసనలు కొనసాగుతున్నాయి. గత వారం మైమెన్సింగ్ జిల్లాలో ఇస్లామిస్ట్ గుంపు దాడిలో దీపు దారుణంగా హత్యకు గురికావడం దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేపింది. ఈ ఘటనను ఖండిస్తూ విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ), బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు, దేవాలయాల ధ్వంసం తక్షణమే ఆపాలని వారు డిమాండ్ చేశారు. నిరసనల నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు హైకమిషన్ పరిసరాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. మూడు వరుసల బారికేడ్లు ఏర్పాటు చేసి, పోలీసు, పారా మిలిటరీ దళాలను మోహరించారు. అయినప్పటికీ కొంతమంది నిరసనకారులు బారికేడ్లను తోసుకుంటూ ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. దీపు దాస్‌కు న్యాయం చేయాలంటూ ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. ఈరోజు మనం గొంతెత్తకపోతే, రేపు ప్రతి ఒక్కరూ దీపాదాసే అవుతారు అంటూ ఒక నిరసనకారి చేసిన వ్యాఖ్య అక్కడి ఉద్రిక్తతను ప్రతిబింబించింది. ఈ నెల 19న బంగ్లాదేశ్ మైమెన్సింగ్‌లోని బలూకాలో 25 ఏళ్ల గార్మెంట్ ఫ్యాక్టరీ కార్మికుడు దీపు చంద్ర దాస్‌పై దైవదూషణ ఆరోపణలతో గుంపు దాడి చేసి, అతని మృతదేహాన్ని తగలబెట్టడం కలకలం రేపింది. ఈ ఘటనలో ఇప్పటివరకు కనీసం 12 మందిని పోలీసులు అరెస్టు చేశారు. భారత్‌లోని బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయాలపై జరిగిన నిరసనలపై బంగ్లాదేశ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఢిల్లీలో భారత హైకమిషనర్‌ను పిలిపించి నిరసన తెలిపింది. దౌత్య కార్యాలయాలపై హింస, బెదిరింపులు అంతర్జాతీయ ప్రమాణాలకు విరుద్ధమని బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ నెల 20న ఢిల్లీలో నిరసన, 22న సిలిగురిలోని బంగ్లాదేశ్ వీసా కేంద్రంపై జరిగిన విధ్వంసాన్ని ప్రస్తావిస్తూ,భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతంకాకుండా చర్యలు తీసుకోవాలని భారత్‌ను కోరింది.

## భారత్ హైకమిషన్‌తో ఢాకా అధికారుల భేటీ

ఢాకా, డిసెంబరు 23: భారత్‌లో ఉన్న బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయాల భద్రతపై పెరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో బంగ్లాదేశ్ ప్రభుత్వం కీలక దౌత్య చర్యకు దిగింది.

మంగళవారం బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రిత్వ శాఖ భారత హైకమిషనర్ ప్రణయ్ వర్మను పిలిపించుకుంది. ఈ విషయాన్ని బంగ్లాదేశ్ విదేశాంగ కార్యదర్శి ఆసద్ ఆలం సియాం ధృవీకరించారు. ఢిల్లీ, కోల్‌కతా సహా భారత్‌లోని పలు ప్రాంతాల్లో ఉన్న బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయాల చుట్టూ ఇటీవల ఏర్పడిన పరిస్థితులే ఈ సమావేశానికి కారణమని దౌత్య వర్గాలు వెల్లడించాయి. భారత్‌లో చోటుచేసుకున్న నిరసనలు, ఆందోళనలు బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయాల భద్రతపై ప్రభావం చూపవచ్చన్న భయం వ్యక్తమవుతోంది. ఈ భేటీలో బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయాల భద్రతను కట్టుదిట్టంగా నిర్వహించాల్సిన అవసరాన్ని బంగ్లాదేశ్ ప్రభుత్వం భారత్‌కు స్పష్టం చేసినట్లు సమాచారం. దౌత్య సిబ్బంది రక్షణతో పాటు కార్యాలయాల భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలుస్తోంది.

# న్యాయం చేయాలంటూ మోడీని వేడుకొన్న ముంబయి అండర్‌వరల్డ్ డాన్ కుమార్తె



ముంబయి, డిసెంబరు 23:ముంబై అండర్ వరల్డ్ డాన్ హాజీ మస్తాన్ కుమార్తె హసీన్ మస్తాన్ మీర్జా తాను ఏళ్ల తరబడి లైంగిక హింసకు గురయ్యానని, తనకు న్యాయం చేయాలని ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. తన మాజీ భర్త, ఆయన కుటుంబంపై తాను చేస్తున్న న్యాయ పోరాటానికి మద్దతు ఇవ్వాలని కోరారు. డబ్బు, రాజకీయ అండ లేకపోవడం వల్ల తనకు న్యాయం జరగడంలేదని, ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోక్యం చేసుకుంటేనే తనకు న్యాయం జరుగుతుందని అన్నారు. తన తండ్రి హాజీ మస్తాన్ ఎంతోమందికి సాయం చేశాడని, ఆయన చనిపోయాకే తనకు కష్టాలు మొదలయ్యాయని హసీన్ తెలిపారు. 12 ఏళ్ల వయసులోనే తనకు బలవంతంగా పెళ్లి చేశారని, 14 ఏళ్ల వయసులో తనకు అబార్షన్ అయిందని ఆమె చెప్పారు. తన తండ్రి చనిపోయాక ఆయన ఆస్తుల కోసం తనను వేధింపులకు గురిచేశారని మాజీ భర్త కుటుంబంపై ఆరోపణలు చేశారు. ఏళ్ల తరబడి లైంగిక హింసకు గురయ్యానని ఆవేదన వ్యక్తం చేశారు. హాజీ మస్తాన్ ఆస్తులన్నీ తమకే దక్కుతాయని తన మాజీ భర్త కుటుంబం ఆశించిందని చెప్పారు. అందుకోసమే తనపై అత్యాచారం చేశానని తన మాజీ భర్త చెప్పాడన్నారు. ఆస్తులు దక్కకపోవడంతో విడాకులు ఇచ్చి తనను నడిరోడ్డుపై వదిలేశారని, తన వద్ద డబ్బు ఏమీ లేదని హసీన్ వాపోయారు. మాజీ భర్త, ఆయన కుటుంబంపై 2013 నుంచి న్యాయపోరాటం చేస్తున్నానని హసీన్ చెప్పారు. డబ్బు లేకపోవడంతో తన కేసు ముందుకు సాగడం లేదన్నారు. పోలీసులుకూడా తనకు ఎలాంటి సాయం చేయలేదని విమర్శించారు. పోలీసులు ఈ కేసును పక్కన పడేయకుండా ఉండేందుకు, తనకు న్యాయం జరిగేందుకు ప్రధాని మోడీ సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రాజకీయాల్లో ఉన్ననేతలు చాలామంది తనకు తెలుసని, అయితే రాజకీయాల్లోకి వచ్చే ఉద్దేశం తనకు లేదని హసీన్ స్పష్టం చేశారు. ఉత్తరప్రదేశ్ లో యోగి ఆదిత్యనాథ్ బుల్డోజర్ జస్టిస్ పై హసీన్ పొగడ్తలు కురిపించారు. యోగి బుల్డోజర్లు ముంబైకి కూడా రావాలని ఆమె ఆకాంక్షించారు.

# భారత్ ఎన్నికల ప్రక్రియలో భారీ అవకతవకలు

## బెర్లిన్ సదస్సులో రాహుల్ గాంధీ



బెర్లిన్, డిసెంబరు 23: లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ జర్మనీ పర్యటనలో మాట్లాడుతూ భారతీయ ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నట్లు చెప్పారు. ఓటరు జాబితా అంశంలో తీవ్ర సమస్యలు ఉన్నాయని, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పాలిటిక్స్ ఈజ్ ద ఆర్ట్ ఆఫ్ లిజనింగ్ అన్న టాపిక్‌పై రాహుల్ గాంధీ ప్రసంగించారు. 2024లో హర్యానా, మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగినట్లు ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి సంబంధించిన ఆధారాలను సమర్పించినా, ఎన్నికల సంఘం నుంచి తమకు సంతృప్తికరమైన సమాధానాలు రాలేదన్నారు. తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో తమ పార్టీ ఎన్నికల్లో విజయం సాధించిందని, కానీ హర్యానా, మహారాష్ట్ర రాష్ట్రాల్లో ఎన్నికలు సజావుగా జరగలేదని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఓటరు లిస్టుల్లో డూప్లికేట్ ఎంట్రీలు ఉన్నట్లు పేర్కొన్నారు. హర్యానా ఓటరు జాబితాలో ఓ విదేశీ వ్యక్తి పేరు అనేక సార్లు రిపీట్ అయినట్లు చెప్పారు. భారతీయ వ్యవస్థీకృత ఫ్రేమ్‌వర్క్‌ను క్రమంగా నిర్వీర్యం చేస్తున్నట్లు రాహుల్ ఆరోపించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ లాంటి సంస్థలతో ప్రతిపక్ష నేతలను టార్గెట్ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రతిపక్షాలకు సపోర్టు ఇస్తున్న వ్యాపారవేత్తలను వత్తిడికి గురి చేస్తున్నారన్నారు. అధికారంలో ఉన్న బీజేపీకి అండగా ఉన్నవారికి రక్షణ కల్పిస్తున్నారన్నారు. దీంతో దేశంలో అసమతుల్య రాజకీయ పరిస్థితులు నెలకొన్నట్లు చెప్పారు. అయిదు రోజుల పర్యటన కోసం రాహుల్ గాంధీ జర్మనీ వెళ్లారు. తన పర్యటనలో రాహుల్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూనే ఉన్నారు.

# సంక్షిప్తంగా..

## తమిళనాడు ప్రజలకు సంక్రాంతి ఆఫర్..




చెన్నై, డిసెంబరు 23: అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ తమిళనాడు సర్కారు ప్రజలను ప్రసన్నం చేసుకోవడానికి సంక్రాంతి కానుక ప్రకటించింది. ఎన్నికల ముంగిట వస్తున్న పండుగ కావడంతో ఈసారి పొంగల్ కానుక భిన్నంగా ఉండనుంది. పొంగల్ సందర్భంగా తమిళనాడులోని రేషన్ కార్డుదారులకు నగదు, నిత్యావసరాలతో పాటు ఓ ధోతి, చీర కూడా ఇవ్వనున్నట్లు పేర్కొంది. తమిళనాడు పొంగల్ గిఫ్ట్ పథకం 2026 లో భాగంగా అర్హులైన ప్రతీ కుటుంబానికి రూ.3 వేల నగదుతో పాటు గిఫ్ట్ హ్యాంపర్‌ను అందించనున్నట్లు తెలిపింది. జనవరి రెండవ వారంలో సీఎం ఎంకే స్టాలిన్ ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు సమాచారం. పంపిణీ ప్రక్రియను సులభతరం చేయడానికి జనవరి మొదటి వారంలో రేషన్ షాపు సిబ్బంది ఇంటింటికీ తిరిగి టోకెన్లు పంపిణీ చేస్తారు.

## నితీష్ సర్కారుపై శశిథరూర్ ప్రశంసలు



తిరువనంతపురం, డిసెంబరు 23: బీహార్‌లో నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంపై శశి థరూర్ ప్రశంసలు కురిపించారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాలపై నితీశ్ ప్రభుత్వం ఎక్కువగా దృష్టిపెట్టిందన్నారు. నేను ఇంతకు ముందు విన్న దానికంటే రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు చాలా మెరుగ్గా ఉన్నాయనడంలో ఎలాంటి సందేహంలేదు. రోడ్లు మెరుగుపడ్డాయి. ప్రజలు అర్ధరాత్రి కూడా వీధుల్లోకి వస్తున్నారు. గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదు. శాంతి, భద్రతలు మెరుగుపడ్డాయి. విద్యుత్, నీటి సదుపాయాలు కూడా సరిగ్గా ఉన్నాయి అని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ థరూర్ వ్యాఖ్యానించారు. అదే సమయంలో నితీశ్ కుమార్ గురించి థరూర్‌ను ప్రశ్నించగా నన్ను ఇక్కడ రాజకీయాల్లోకి లాగొద్దు. ఇక్కడ జరిగిన అభివృద్ధి చూసి సంతోషంగా ఉంది అని సమాధానమిచ్చారు.

## దౌత్యం కాదు ఇపుడు శస్త్రచికిత్స అవసరం: అసోం సిఎం



గువాహతి, డిసెంబరు 23: బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న ఆందోళన, అశాంతిపై అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తీవ్రంగా స్పందించారు. ఆ దేశంతో దౌత్యానికి సమయం మించిపోయిందని, ఇక శస్త్రచికిత్స అవసరమని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఆందోళన అంతా వ్యూహాత్మకంగా కీలకమైన 'చికెన్స్ నెక్' గురిం చేనని ఆయన అన్నారు. దౌత్యం, ఇతర మార్గాల ద్వారా 20 నుంచి 22 కిలోమీటర్ల భూభాగాన్ని భారత్ కాపాడుకోవాల్సి ఉందని వ్యాఖ్యానించారు. మందులు పని చేయనప్పుడు ఆపరేషన్ అవసర మవుతుందని అన్నారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్ గతంలో చైనా పర్యటన సందర్భంగా చికెన్స్ నెక్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేశారు.

## మంగోలియా తీరంలో చైనా భారీగా క్షిపణుల మోహరింపు



ఉలాన్ బాటర్(మంగోలియా), డిసెంబరు 23: అంతర్జాతీయంగా తీవ్ర ఆందోళన కలిగించే స్థాయిలో చైనా తన అణ్వాయుధ సామర్థ్యాన్ని శరవేగంగా విస్తరిస్తోంది. మంగోలియా సరిహద్దుకు సమీపంలో కొత్తగా నిర్మించిన మూడు క్షిపణి క్షేత్రాలలో (సైలో ఫీల్డ్స్) 100కి పైగా ఘన ఇంధన ఆధారిత డీఎఫ్31 (దీనీ31) ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులను చైనా మోహరించినట్లు అమెరికా రక్షణశాఖ కార్యాలయం పెంటగాన్ రూపొందించిన ఒక ముసాయిదా నివేదిక వెల్లడించింది. గతంలో ఈ సైలో క్షేత్రాలనిర్మాణం గురించి పెంటగాన్ ప్రస్తావించినప్పటికీ, వాటిలో క్షిపణులను లోడ్ చేశారన్న విష యాన్ని బయటపెట్టడం ఇదే తొలిసారి. పెంటగాన్ నివేదిక ప్రకారం, చైనా తన అణు ఆయుధాగారాన్ని ఇతర అణ్వస్త్ర దేశాల కంటే వేగంగా విస్తరిస్తోంది, ఆధునీకరిస్తోంది. 2024 నాటికి చైనా వద్ద సుమారు 600 అణు వార్‌హెడ్‌లు ఉండగా, 2030 నాటికి ఆ సంఖ్య 1,000 దాటుతుందని అంచనా వేస్తున్నారు.

## ముంబయి-యుఎఇ మధ్య సముద్ర గర్భంలో హైస్పీడు రైలు



ముంబయి, డిసెంబరు 23: భారత్ యూఏఈ మధ్య ప్రయాణాన్ని సమూలంగా మార్చేసే ఒక భారీ ప్రాజెక్టుకు అడుగులు పడుతున్నాయి. ముంబై నుంచి దుబాయ్‌కి అరేబియా మహా సముద్రం అడుగున హైస్పీడ్ రైలును నడపాలనే ప్రతిపాదన ఇప్పుడు ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ కలగనుక నిజమైతే గంటకు 600 నుంచి 1,000కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే ఈ డీప్ బ్లూఎక్స్‌ప్రెస్ విమానం కంటే వేగంగా గమ్యస్థానానికి చేరుస్తుంది. ఈ ప్రాజెక్టులో అత్యంత ఆకర్షణీయమైన అంశం ఏమిటంటే సముద్ర మట్టానికి 200 మీటర్ల లోతులో ఉండే ఈ టన్నెల్‌కు పనోరమిక్ కిటికీలను ఏర్పాటు చేయనున్నారు.



## అసెంబ్లీ భవనంలో పివి చిత్రపటానికి నివాళులు అర్పించిన స్పీకర్, చైర్మన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 23:** భారతదేశ పూర్వ ప్రధాని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ పివి నరసింహారావు వర్ధంతి సందర్భంగా శాసనసభ భవనం పివి లాంజ్ లోని చిత్రపటానికి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ్యులు,శాసనమండలి సభ్యులు, పివి కుటుంబ సభ్యులు, లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహాచార్యులు, అధికారులు పూలమాలలు వేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ పివి నరసింహారావు దేశానికి ఎనలేని సేవ చేశారన్నారు. ప్రధానమంత్రిగా ఆయన ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని, ఆర్థికవేత్తగా దేశాన్ని ముందుకు నడిపించారని పేర్కొన్నారు. పివి గొప్ప మేధావి, బహుభాషా కోవిదుడని ఆయన కొనియాడారు. 14 భాషల్లో అనర్గళంగా మాట్లాడేవారన్నారు. నిజాయితికి, నిరాడంబరతకు నిలువుటద్దం పివి నరసింహ్ రావు అని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. అలాగే శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ "ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి పరిపాలన దక్షకుడు అయిన పివీ నరసింహారావు అని, దేశానికి ప్రధాని అయిన తెలంగాణ ముద్దు బిడ్డ పివి అన్నారు. ఆయన ఆర్థికవేత్త, సంస్కరణలకర్తగా చరిత్రలో నిలిచారని వివరించారు. ఈరోజు దేశం ఆర్థిక సమస్యలను తట్టుకుని నిలబడుతుంది అంటే దానికి కారణం పివీ అని పేర్కొన్నారు. ఆయన చూపించిన బాటలో మన మందరం పయనించాలని ఆయన సూచించారు.



## మాజీ ప్రధాని పివికి సిఎం రేవంత్‌రెడ్డి నివాళులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 23:** భారత మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నర్సింహారావు వర్ధంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు.

## కొత్తకొండ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్ లో కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం ఆవిష్కరించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్రస్వామి దేవస్థానంలో వచ్చే ఏడాది జనవరి 6 నుండి 18 వ వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆలయ ఇఒ కిషన్‌రావు, ఆలయ అర్చకులు ఆహ్వానించారు.



## మొదటి సంతకంతో ఆడబిడ్డకు ఆర్థిక భరోసా

### ప్రమాణస్వీకారం వెంటనే రూ. 5,116 చెక్కు అందజేసిన ఎల్కపల్లి సర్పంచ్ భక్తు రాంచందర్

**పెంచికల్‌పేట్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** ఎన్నికల హామీలు మాటలకే పరిమితమయ్యే రోజుల్లో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం పెంచికల్‌పేట్ మండలం ఎల్కపల్లి గ్రామానికి చెందిన నూతన సర్పంచ్ భక్తు రామచందర్ తన కార్యాచరణతో భిన్నంగా నిలిచారు. సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన హామీని ప్రమాణస్వీకారం రోజే కార్యరూపం దాల్చి ప్రజల ప్రశంసలు అందుకున్నారు. సోమవారం అధికారికంగా ప్రమాణస్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టిన వెంటనే గ్రామానికి చెందిన శ్రీరామ రాకేష్ మహేశ్వరి దంపతులకు ఆడబిడ్డ జన్మించిన సందర్భంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తొలి సంతకాన్ని చెక్కుపై చేసి రూపాయలు 5116 నగదు చెక్కును ఆడబిడ్డ తండ్రి శ్రీరామ రాకేష్ కు అందజేశారు. ఎన్నికల ప్రచారంలో చేసిన వాగ్దానాన్ని అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయడం ద్వారా హామీలు మాటల్లో కాక చేతుల్లో చూపాలనే సందేశాన్ని సర్పంచ్ భక్తు రాంచందర్ స్పష్టంగా ఇచ్చారు. ప్రజాప్రతినిధి అంటే ఇదేనంటూ గ్రామస్తులు సైతం హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను అభినందించారు.



సిఎం ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న డా.చిన్నారెడ్డి.

## సిఎం ప్రజావాణికి అందిన దరఖాస్తులు 433

**హైదరాబాద్, (బేగంపేట), డిసెంబరు 23, ప్రభాతవార్త:** మహాత్మాజ్యోతిబా ఫూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన సిఎం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 433 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 133 దరఖాస్తులు, రెవెన్యూ శాఖకు సంబంధించి 36 దరఖాస్తులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం 177 దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణికి 1 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 86 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. సిఎం ప్రజావాణి ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్ డా.జి.చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్యదేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు.

## వ్యవసాయ ఉత్పాదకాల ధరలు పెంచిన బిజెపి

### కర్షకుల సంక్షేమం కాంగ్రెస్ ధ్యేయం.. కార్పొరేట్ సంక్షేమం బిజెపి లక్ష్యం

### పిసిసి ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని బిజెపి కేంద్ర ప్రభుత్వం నోటితో నవ్వుతూ నొసటితో వెక్కిరించిన రీతిలో ఉత్పాదకాల ధరలు పెంచి వ్యవసాయ దారుడిని అప్పుల ఊబిలో దింపిందని టిపిసిసి ప్రెసిడెంట్ బొమ్మ మహేష్‌కుమార్ ఆరోపించారు. గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ దేశంలోని రైతులందరికి జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశానికి అన్నం పెట్టే రైతే దేశానికి నిజమైన వెన్నెముక అని ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. రైతుల శ్రమ, త్యాగాలే దేశ అభివృద్ధికి పునాదిగా నిలిచాయని ఆయన అన్నారు.
కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రైతుల పక్షానే నిలిచి, వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తోందని స్పష్టం చేశారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా ,గిట్టుబాటు ధర, సాగునీటి హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. అయితే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు సమస్యలను పూర్తిగా నిరక్ష్యం చేస్తోందని విమర్శించారు. ఎరువులు, విత్తనాలు, డీజిల్ ధరల పెరుగుదలతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతు ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పిన కేంద్రంలోని బిజెపి హామీలు కేవలం మాటలకే పరిమిత మయ్యాయని అన్నారు. కార్పొరేట్ కంపెనీల సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తోందని ఆయన ఆవేదన చెందారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు.
రైతు భరోసా పథకం అమలు, సాగునీటి ప్రాజెక్టుల పునరుద్ధరణ ద్వారా రైతులకు భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతుల ఆత్మగౌరవాన్ని కాపాడే విధానాలకే కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందన్న సిద్ధాంతంతో కాంగ్రెస్ ముందుకు సాగుతోందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## మాజీ ప్రధాని పివికి పలువురి నివాళులు

### గాంధీ కుటుంబంలో పుట్టిన వారికే కాంగ్రెస్ పార్టీ మర్యాద దక్కుతుందా?

### ఆ పార్టీ ద్వంద్వవైఖరితో వ్యవహరిస్తుంది: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు



**హైదరాబాద్ (బేగంపేట) డిసెంబరు 23, ప్రభాతవార్త:** గాంధీ కుటుంబంలో పుట్టిన వారికే కాంగ్రెస్ పార్టీ మర్యాద దక్కుతుందా,కాంగ్రెస్ పార్టీ కుటుంబ కేంద్రీకృత,ద్వంద్వవైఖరితో వ్యవహరిస్తుందని తెలంగాణా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామ చందర్ రావు అన్నారు.భారత రత్న మాజీ ప్రధాని పీ.వీ.నర్సింహారావు 21వ వర్ధంతి సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని పీ.వీ.జ్ఞానభూమి వద్ద పలువురు రాజకీయ నేతలు ఇతరులు పీ.వీ.కుటుంబ సభ్యులు నివాళులు అర్పించారు. పీ.వీ.జ్ఞానభూమి వద్ద హైకోర్టు న్యాయమూర్తి శ్రావణ్ కుమార్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ,బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి,ప్రభుత్వ సలహాదారులు వేణుగోపాల్,డాక్టర్ వకులాభరణం కృష్ణమోహన్‌రావు,పీ.వీ.కుటుంబసభ్యులు పీ.వీ.ప్రభాకర్‌రావు,పీ.వీ.సుభాష్,శేఖర్ మారంరాజు,బీజేపీ నాయకులు పాల్వాయి హరీష్‌బాబు,వేముల అశోక్,ఎన్.వి.సుభాష్‌లు పాల్గొని నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పీ.వీ.జ్ఞానభూమి వద్ద కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డితో కల్సి నివాళులు అర్పించిన తెలంగాణా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు మాట్లాడుతూ పీ.వీ.నర్సింహారావు దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ఆయన చేపట్టిన సంస్కరణలను దేశానికి అందించిన విశేష సేవలను ఆయన స్మరించారు.ఆ సమయంలో అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రతిపక్ష నాయకుడిగా ఉండి దేశ హితాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందించారన్నారు.ప్రతి పక్షంతో కల్సి దేశాన్ని సరైన గాడిలో పెట్టిన అరుదైన నాయకత్వం ఆయనదన్నారు.కాంగ్రెస్ పార్టీలో ఎదిగి ముఖ్యమంత్రిగా కేంద్రంలో హెచ్‌ఆర్‌డీ మంత్రిగా సేవలందించి చివరకు దేశ ప్రధానిగా అయిన ఆయనకు కాంగ్రెస్ పార్టీ సరైన గౌరవం ఇవ్వలేదన్నారు. నెహ్రూ, ఇందిరాగాంధీ వంటి ఒకే కుటుంబానికి చెందిన వారే ప్రధాన మంత్రి అయితేనే ఢిల్లీలో వారికి ప్రత్యేక గౌరవం,ఘాట్లు కట్టే సంప్రదాయం ఉందా అంటూ ఆయన ప్రశ్నించారు.ఢిల్లీలో అంత్య క్రియలు నిర్వహించకుండా హైదరాబాద్‌కు తీసుకు వచ్చి దక్కాల్సిన ప్రోటోకాల్ ఇవ్వని విషయం దేశమంతా తెలుసన్నారు.
కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా నాయకత్వం ఒకే కుటుంబానికి పరిమితం కాదని గ్రహించాలని రామచందర్‌రావు తెలిపారు.సర్దార్ వల్లభాయ్‌పటేల్,బీఆర్ అంబేద్కర్ వంటి వారి సేవలను గుర్తించి వారికి దేశ అత్యున్నత గౌరవమైన భారతరత్నను అందించిందన్నారు. పీ.వీ.వర్ధంతి కార్యక్రమానికి కూడా కాంగ్రెస్ మంత్రులు,నాయకులు కనీస ప్రోటోకాల్ లేకుండా రావడం చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నపుడు కూడా పీవీకి దక్కాల్సిన గౌరవం దక్కలేదనే విషయం మరోసారి స్పష్టమైందన్నారు.అనంతరం పీ.వీ.కి నివాళులు అర్పించిన కేంద్రమంత్రి గంగాపురం కిషన్ రెడ్డి మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో అనేక కీలక నిర్ణయాలు తీసుకున్న నాయకుడు పీ.వీ. అన్నారు.భారతదేశం ఈ రోజు ఆర్థిక రంగంలో కీలక పాత్ర పోషిస్తుందంటూ పీ.వీ పాత్రేనని అన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలకు ఆజ్యం పోసి ఆర్థిక వ్యవస్థను గట్టెక్కించిన ఘనుడు పీ.వీ.అన్నారు.నేటి తరానికి ఆయన జీవితం ఆదర్శం అన్నారు.ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే సత్యాన్ని ఆయన జీవితాన్ని చూసి నేర్చుకోవాలన్నారు. రాజకీయంగా లబ్దిపొందాలనే ఉద్దేశంతో వల్లభాయ్ పటేల్, పీ.వీ.నర్సింహారావు లాంటి వారు పుట్టుక నుంచి మరణం వరకు కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన వారిని బీజేపీ రాజకీయంగా వాడుకోవాలని చూస్తుందన్నారు.

## 36 వేల టన్నుల సోయా కొనుగోలు చేయాలి

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త :** వానాకాలంలో సాగైన సోయాబిన్‌లో సుమారు 36 వేల టన్నుల మేర ధర మద్దతు పథకం (పిఎస్ఎస్) కింద కొనుగోలు చేయాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్‌కు లేఖ రాసినట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో సోయాబీన్ ఒక ప్రధాన ఖరీఫ్ పంటగా ఉందన్నారు. 2025-26 సీజన్‌లో సుమారు 3.66 లక్షల ఎకరాల్లో సోయాబీన్ సాగు కాగా, దాదాపు 2.79 లక్షల టన్నుల ఉత్పత్తి అంచనాగా పేర్కొన్నారు. అయితే కోత దశలో కురిసిన భారీ వర్షాల వల్ల సోయాబీన్‌కు తీవ్ర నష్టం వాటిల్లిందని, దీంతో పెద్ద మొత్తంలో పంట నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేకుండా మారిందని వివరించారు. ఈ విధంగా ఆదిలాబాద్, నిర్మల్, కామారెడ్డి, సంగారెడ్డి తదితన జిల్లాల్లో ప్రధానంగా గిరిజన రైతులు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారని తెలిపారు. అవసరమైతే నిబంధనల్లో సడలింపులు ఇవ్వాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు సుమారు 2.96 లక్షల టన్నుల మొక్కజొన్నను కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచిందన్నారు. ఇందువల్ల ఖజానాపై దాదాపు రూ.750 కోట్ల ఆర్థిక భారం పడిందని చెప్పారు.

## రాజకీయ మనుగడ కోసం నోటి దురుసును నమ్ముకున్న కల్వకుంట్ల కుటుంబం

### వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** రాజకీయ మనుగడకోసం నోటి దురుసును నముకున్న కల్వకుంట్ల కుటుంబానికి కల్చర్‌నేర్పడం కష్టమని వర్ధన్న పేట ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. సిఎల్‌పిలో విలేఖరులతో మాటాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మిస్ వరల్డ్ పోటీలు పెట్టినా, మెస్సీ లాంటి దిగ్గజాలను తీసుకువచ్చినా బిఆర్ఎస్ నేతలు కెసిఆర్ కుటుంబం ఓర్వలేక పోతున్నదని అన్నారు.'పందికి పరిశుభ్రత,గాడిదికి నాట్యం, కల్వకుంట్ల కుటుంబానికి కల్చర్ నేర్పడం కష్టం" హరీష్‌రావు తన ప్రాతివత్యాన్ని నిరూపించుకునే ప్రయత్నాలు చేస్తున్నాడని ఎద్దేవా చేస్తున్నారు. కెసిఆర్‌పట్ల తన చిత్తశుద్దిని చూపించు కోవడానికి మా సిఎం రేవంత్ రెడ్డిపైన నోట కొచ్చినట్లు మాట్లాడుతున్నాడని దుయ్య బట్టారు. తెలంగాణ ప్రజల పైన విషం చిమ్మడమే పనిగా మారిందని ఆవేదన చెందారు. హరీష్ రావు నీతి, జాతి ఏమిటో తెలంగాణ ప్రజలకు తెలుసనీ ఆయన ఘనకార్యాలు, వెన్నుపోటు రాజకీయాలు అందరికి తెలిసినవే అంటూ విమర్శలు చేశారు. 2018 లో కొంత మంది బిఆర్ఎస్ అభ్యర్థులకు ఎన్నికల సమయంలో డబ్బులు ఇచ్చి కెసిఆర్‌కు దొరికిపోయాడనీ అందుకే హరీష్ రావు కు కెసిఆర్ మంత్రి వర్గంలో అవకాశం ఇవ్వలేదని చెప్పారు. వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి అంచనాలను 1100 కోట్ల నుంచి 1600 కోట్లకు పెంచి కమిషన్లు కొట్టేశాడని కవితే స్పష్టం చేసిందని ఆయన అన్నారు. వందల ఎకరాల్లో ఫామ్ హౌస్ లు, బినామీ పేర్లతో భూములు హరీష్ రావుకు ఉన్నాయనీ ఆరోపించారు. రబ్బరు చెప్పులు ట్రంకు పెట్టెతో వచ్చిన హరీష్ రావు ఇప్పుడు వందల కోట్లు ఎలా సంపాదించాడని ఆయననిలదీశారు. బంజారా హిల్స్ లో చీర దుకాణం పెట్టుకున్న హరీష్ రావు కోట్లు ఎలా వచ్చాయనీ అడిగారు. తెలంగాణ ఉద్యమానికి ముందు, ఉద్యమం తర్వాత తన ఆస్తులు ఏమిటో హరీష్ రావు చెప్పాలని నిలదీశారు. మా ముఖ్యమంత్రి తండ్రి చాటు బిడ్డలా, మామ చాటు అల్లుడిలా రాజకీయాల్లోకి రాలేదు అని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆశీస్సులతో ప్రజా పాలన చేస్తున్నారని చెప్పారు. హరీష్ రావు నోరు అదుపులో పెట్టుకోవాలి.. దురంహకారంతో మా సిఎం ని ఏకవచనంతో మాట్లాడుతున్నాడని అన్నారు. అసత్యాలకు బ్రాండ్ అంబాసిడర్లు బిల్లా రంగాలు తయారయ్యారని ఆయన అన్నారు.. మిగులు రాష్ట్రం తెలంగాణ ను జీతాలు ఇవ్వలేని దుస్థితి లోకి నెట్టారని చెప్పారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డికి ఏమీ తెలియదని హరీష్ రావు ప్రగల్భాలు పలుకుతున్నాడని, మనమడి కోసం కెసిఆర్ హైదరాబాద్ ఫార్ములా ఈ కార్ రేస్ నిర్వహించాడని అన్నారు.
క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపడానికి ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీ మా సిఎం హైదరాబాద్ కు తీసుకువచ్చారని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు తీర్పు ఇచ్చినా కెటిఆర్, హరీష్ రావు వకు సిగ్గు రావడం లేదని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో వాతాలు పెట్టినా జ్ఞానం రావడం లేదనీ తోడేళ్లలా మా సిఎం పైన పడుతున్నారని అన్నారు. విద్యార్థులు తరిమి కొడతారని 10 ఏళ్లలో ఉస్మానియా యూని వర్సిటీలో అడుగు కూడా పెట్టలేదనీ మా సీఎం దమ్ము ధైర్యంతో ఆర్ట్స్ కాలేజీ ముందు మీటింగ్ పెట్టి వచ్చారు ఇప్పటికైనా హరీష్ రావు సొల్లు వాగుడు కట్టిపెట్టాలనీ హితవు చెప్పారు.

## బంజారా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

### రవీంద్రనాయక్ విజ్ఞప్తి

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 23, ప్రభాత వార్త:** రాష్ట్రంలోని మైదాన ప్రాంతంలో నివసించే గిరిజనులకు జనాభా ప్రాతిపదికన చట్ట సభలలో రిజర్వేషన్‌లు కల్పించి న్యాయం చేయాలని బంజారా భారతి, అఖిల భారతీయ బంజారా మహా సేవా సంఘం విజ్ఞప్తి చేసింది. సమైక్యాంధ్రప్రదేశ్‌లో నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణం సందర్భంగా పలు ప్రాంతాలు ముంపువల్ల పునరావాసం కల్పించబడిన గిరిజనులకు వెంటనే న్యాయం చేయాలని ఆ సంఘాల ప్రతినిధులు కోరారు.
ఈ మేరకు మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బంజారా భారత్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ఎంపి ఎస్.రవీంద్ర నాయక్, కోర్ కమిటీ సభ్యులు చందులాల్, హన్మనాయక్, భోనా నాయక్ తదితరులు మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలోని వివిధ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న గిరిజన బంజారా విద్యార్థులకు ప్రభుత్వం రెండు హాస్టళ్ళను మంజూరు చేసి అన్ని సదుపాయాలు కల్పించాలని, అన్ని రాష్ట్రాలలో బంజారాలను ఎస్టీలుగా గుర్తించాలని, గత 78 సంవత్సరాలుగా బంజారాలకు జరిగిన అన్యాయంకు న్యాయం చేయాలని, అక్రమణకు గురైన బంజారా భూములను తిరిగి అప్పగించాలని, బంజారాల గోర్బోలి భాషాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపాలని వారు కోరారు. పై డిమాండ్లతోపాటు ఇతర సమస్యల పరిష్కారం కోసం త్వరలో బంజారాలలో చైతన్యం తీసుకురావడానికి 'బంజారా చైతన్యం రథయాత్ర' నిర్వహిస్తు న్నామన్నారు. ఈ సమావేశంలో కోర్ కమిటీ ప్రతినిధులు రవి నాయక్‌రాథోడ్, చందులాల్, భీమానాయక్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రవీంద్రనాయక్




## ఫిబ్రవరి 6 నుంచి ప్రాపర్టీ షో-2026

### హైటెక్స్‌లో నిర్వహించనున్న క్రెడాయ్ హైదరాబాద్

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** వచ్చే ఏడాది ఫిబ్రవరి 6 నుంచి 8 వరకు హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ప్రాపర్టీ షో-2026ను క్రెడాయ్ హైదరాబాద్ నిర్వహించనుంది. విశ్వసనీయతను బలంగా నమ్ముతూ, క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో 2026లో గృహ కొనుగోలుదారులను శాశ్వతంగా స్థిరపడండి అని పిలుస్తోంది. భారతదేశంలోని ప్రైవేట్ రియల్ ఎస్టేట్ డెవలపర్ల అత్యున్నత సంస్థ అయిన క్రెడాయ్ హైదరాబాద్‌లో ఫిబ్రవరి 6 నుండి 8 వరకు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లోని హాల్ 4లో ప్రాపర్టీ షో 2026ను నిర్వహించనున్నట్లు మంగళవారం ప్రకటించింది. ఈ ప్రాపర్టీ షో క్రెడాయ్ దీర్ఘకాల సిద్ధాంతం, నమ్మకం, పారదర్శకత, నైతిక పద్ధతులు, వినియోగదారుల విశ్వాసాన్ని క్రెడిబిలిటీ సూచిస్తుంది. 2026 ఎడిషన్ 'పర్మనెంట్ హో జావో' అనే సందేశాన్ని కలిగి ఉంది, ఇది గృహ కొనుగోలుదారులు హైదరాబాద్‌లో పెట్టుబడి పెట్టడానికి నగరాన్ని వారి శాశ్వత నివాసంగా విశ్వసనీయ హామీతో ప్రోత్సహించే నమ్మకమైన పిలుపు. క్రెడాయ్ హైదరాబాద్‌లోని సీనియర్ అధ్యక్షుడు ఎన్. జైదీప్ రెడ్డి, ప్రెసిడెంట్ ఎలెక్ట్ బి. జగన్నాథ్ రావు, జనరల్ సెక్రటరీ కె. క్రాంతి కిరణ్ రెడ్డి, ప్రాపర్టీ షో కన్వీనర్ సుశీల్ కుమార్ జైన్ మరియు కోకన్వీనర్ ఎన్. వేణుగోపాల్‌లతో పాటు, ఆఫీస్ బేరర్లు, మేనేజింగ్ కమిటీ సభ్యుల సమక్షంలో ఈ ప్రకటన చేశారు. ఈ ప్రదర్శనలో హైదరాబాద్ అంతటా అపార్ట్‌మెంట్లు, విల్లాలు, ప్లాటెడ్ అభివృద్ధి, కార్యాలయ స్థలాలతో సహా విస్తృత శ్రేణి నివాస వాణిజ్య ఆఫర్‌లు ఉంటాయి. విశ్వసనీయ ప్రాజెక్టులను ఒకే చోటకు తీసుకురావడం ద్వారా, పారదర్శకత, వినియోగదారుల విశ్వాసాన్ని బలోపేతం చేస్తూ గృహ కొనుగోలు ప్రక్రియను సులభతరం చేయడం క్రెడాయ్ హైదరాబాద్ లక్ష్యమన్నారు.బలమైన ప్రాథమిక అంశాలు, సానుకూల భావఈ సందర్భంగా క్రెడాయ్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎన్. జైదీప్ రెడ్డి మాటాడుతూ .. స్థిరమైన, చురుకైన ప్రభుత్వం, మౌలిక సదుపాయాల అభి వృద్ధి , స్థిరమైన రీతిలో పెట్టుబడిదారుల విశ్వాసం ద్వారా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం బలమైన ప్రాథమిక అంశాలను ప్రదర్శిస్తూనే ఉంది. 2025లో ఇటీవల జరిగిన జిహెచ్ఎంసి, హెచ్ఎండిఎ భూముల వేలం భారతదేశంలోని అత్యంత ప్రీమియం మరియు లిక్విడ్ భూమి మార్కెట్లలో ఒకటిగా హైదరాబాద్ స్థానాన్ని పునరుద్ఘాటించింది, ముఖ్యంగా కోకా పేట్- నియోపోలిస్-గోల్డెన్ మైల్, రాయదుర్గం, బాచుపల్లి వంటి అధికవృద్ధి కారిడార్లలో. ఈ అధికవిలువ లావాదేవీలు దీర్ఘకాలిక డిమాండ్‌ను సూచిస్తాయి.

## మహబూబ్‌నగర్‌లో ఎసిబి సోదాలు

### డిటిఒ అక్రమాస్తులపై ఫిర్యాదులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 23, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్‌లో ఏసీబీ రైడ్స్ కలకలం రేపాయి. మహబూబ్నగర్ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ (డిటిఒ) కిషన్ నాయక్ పై అక్రమాస్తుల విషయంలో అందిన ఫిర్యాదు మేరకు ఆయన నివాసంతో పాటు పలుచోట్ల తనిఖీలు నిర్వహించారు. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయన్న ఫిర్యాదు మేరకు తనిఖీలు చేపట్టినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. కిషన్ నాయక్ కు రూ.100 కోట్లకు పైగా ఆస్తులు ఉన్నట్లు అందిన ఫిర్యాదు మేరకు మహబూబ్నగర్, హైదరాబాద్‌లో కూడా కుటుంబ సభ్యుల ఇండ్లల్లో సోదాలు నిర్వహించినట్లు తెలిసింది.



నారీ న్యాయ్ హియర్ హర్ ఔట్ కార్యక్రమంలో బాధితుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద

## మహిళలకు అండగా తెలంగాణ మహిళా కమిషన్

### బాధితుల నుంచి దరఖాస్తుల స్వీకరణ

### రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద

**హైదరాబాద్ (బేగంపేట), డిసెంబరు 23, ప్రభాతవార్త:** మహిళా కమిషన్ ఎల్లప్పుడూ మహిళలకు అండగా నిలుస్తుందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో తెలంగాణ మహిళా కమిషన్ ఆధ్వ ర్యంలో 'నారీ న్యాయ్ హియర్ హర్ ఔట్' అనే బహిరంగ విచారణ కార్యక్రమం లో హైదరాబాద్ జిల్లా నుంచి ఉద్యోగ, గృహ హింస వేధింపులు, వివక్ష, ఆర్థిక, సైబర్ క్రైమ్ తదితర సమస్యలకు సంబంధించి మహిళా బాధిత ఫిర్యాదులను స్వీకరించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం గం 2.30ల వరకు కొనసాగిన విచారణలో 49 మంది మహిళలు సమర్పించిన ఫిర్యాదులను చైర్‌పర్సన్ నేరెళ్ల శారద అదనపు కలెక్టర్ కదిరవన్ పలని, ఉమెన్ సేఫ్టీ డిసీపీలు డా.లావణ్య, టి.ఉషారాణి జిల్లా రెవెన్యూ అధికారి ఇ.వెంకటాచారి బాధితుల సమస్యలు విని తగిన పరిష్కారాలు సూచిస్తూ సంబంధిత శాఖల నుంచి చర్యలు పెండింగ్ ఫిర్యాదులపై నివేదికలు కోరారు. అధిక శాతం ఫిర్యాదులు గృహ హింసపై అందాయని, ఎక్కువ ఫిర్యాదుల్లో నిందితులు ఎన్ఆర్ఐలుగా ఉండటం వల్ల ఈ విషయాన్ని కేంద్ర హోంశాఖ దృష్టికి తీసికెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మహిళా కమీషన్ కార్యదర్శి పద్మజా రమణ, సభ్యులు షాహిన్ అఫ్రోజ్, ఈశ్వరీబాయి, శుద్ధం లక్ష్మి, గద్దల పద్మ, కొమ్ము ఉమాదేవి యాదవ్, ఏ.రేవతిరావు, జిల్లా సంక్షేమ శాఖాధికారులు వివిధ జోన్‌ల పోలీసు అధికారులు, సఖి నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీపై ఆ వార్త అవాస్తవం

### జిఒ 59 ప్రకారమే అర్హులకు వెయిటేజీ మార్కులు

### మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు కార్యదర్శి వివరణ

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో భర్తీ చేసిన ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులను సక్రమంగానే భర్తీ చేశామని, ఎక్కడా అవక తవకలు జరగలేదని తెలంగాణ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు సెక్రటరీ స్పష్టం చేశారు. ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీకి సంబంధించి ఒక పత్రికలో వచ్చిన వార్త పూర్తిగా అవాస్తవమని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగాల భర్తీలో ఎవరికి వెయిటేజీ ఇవ్వాలన్నదానికి సంబంధించి 2022లో అప్పటి ప్రభుత్వం జీవో 59 ఇచ్చిందని.. ఆ జీవోలో పేర్కొన్న ప్రకారమే అర్హులకు వెయిటేకీ మార్కులు కలిపామన్నారు. నిబంధనల్లో కొత్తగా ఎలాంటి మార్పులు చేయలేదని స్పష్టం చేశారు. పూర్తి పారదర్శకంగా నియామక ప్రక్రియ చేపడుతున్నామని... ప్రతి దశలోనూ అభ్యంతరాలు తెలిపేందుకు అభ్యర్థులకు గడువు ఇస్తున్నామని...ప్రతి అభ్యంతరాన్ని పరిశీలించి, క్లారిటీ ఇచ్చిన తర్వాతే నియామక ప్రక్రియలో ముందుకెళుతున్నట్టు ఎంహెచ్ఆర్‌బి సెక్రటరీ ప్రకటనలో పేర్కొన్నారు.



# షెఫాలీ వర్మ విధ్వంసం!

## ఏడు వికెట్ల తేడాతో శ్రీలంకపై భారత మహిళల విజయం

**విశాఖపట్టణం, డిసెంబరు 23:** శ్రీలంకతో ఐదు టీ20ల సిరీస్‌లో భారత మహిళల విజయ పరంపర కొనసాగుతోంది. మంగళవారం వైజాగ్ వేదికగా జరిగిన రెండో టీ20లోనూ సమష్టిగా చెలరేగిన భారత్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. బౌలింగ్‌లో తెలుగు తేజం శ్రీచరణి (2/23) నిప్పులు చెరిగితే బ్యాటింగ్‌లో షెఫాలీ వర్మ34 బంతుల్లో 11 ఫోర్లు, సిక్స్‌తో 69 నాటౌట్) విధ్వంసకర హాఫ్ సెంచరీతో రాణించి భారత విజయంలో కీలక పాత్ర పోషించింది.వన్డే ప్రపంచకప్ ఫైనల్‌లో మెరుపు అర్ధశతకంతో టీమిండియా విజయంలో కీలకమైన షెఫాలి శ్రీలంక మ్యాచ్‌లోను దంచికొట్టింది. శ్రీలంక బౌలర్లను బెంబేలెత్తించింది. తన స్టైల్లో విధ్వంసం సృష్టించిన ఈ లేడీ సెహ్వాగ్ జట్టుకు భారీ విజయం అందించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 128 పరుగులు చేసింది. కెప్టెన్ చమరి ఆటపట్టు 24 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 31, హర్షిత్ సమరవిక్రమా 32 బంతుల్లో 4 ఫోర్లతో 33 టాప్ స్కోరర్లుగా నిలవగాహాసిని పెరారా 28 బంతుల్లో 3 ఫోర్లతో 22 కాస్త ఫర్వాలేదనిపించింది. భారత బౌలర్లలో శ్రీచరణితో పాటు వైష్ణవి శర్మ(2/32) రెండేసి వికెట్లు తీయగా క్రాంతి గౌడ్, స్నేహ్ రాణా తలో వికెట్ తీసారు. అనంతరం భారత్ 11.5 ఓవర్లలో 3 వికెట్లకు 129 పరుగులు చేసి సునాయాస విజయాన్నందుకుంది. షెఫాలీ వర్మ అజేయ హాఫ్ సెంచరీతో రాణించగా జెమీమా రోడ్రిగ్స్15 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 26చేసి పర్వాలేదనిపించింది. స్మృతి మంధాన14, హర్మన్‌ప్రీత్ కౌర్10 నిరాశపర్చగా రిచా ఘోష్1 నాటౌట్ సాయంతో షెఫాలీ వర్మ విజయలాంఛనాన్ని పూర్తి చేసింది. భారత సమష్టి ప్రదర్శనతో ఈ మ్యాచ్ కూడా ఏకపక్షంగా ముగిసింది. ఈ గెలుపుతో ఐదు టీ20ల సిరీస్‌లో భారత్ 20తో ఆధిక్యంలో నిలిచింది. మూడో టీ20 శుక్రవారం తిరువనంతపురం వేదికగా జరగనుంది.

# గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొత్త చట్టంతో నీరుగార్చే యత్నం

## రాష్ట్ర సమితి సమావేశాల్లో సిపిఐ కంట్రోల్ కమిషన్ చైర్మన్ నారాయణ

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త :** దేశంలో ఎప్పటి నుంచే అమలు జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడవడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని సిపిఐ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె నారాయణ విమర్శించారు.

ఇప్పటి వరకు కొనసాగిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పేరును రద్దుచేసి దాని స్థానంలో జి రాంజీ పేరుతో కొత్త చట్టాన్ని తీసుకువచ్చి నీరుగారిచే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూమ్ భవన్‌లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి అధ్యక్షతన సిపిఐ రాష్ట్ర సమితి సమావేశాలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఆ సమావేశాల్లో నారాయణ మాట్లాడుతూ .. 40 శాతం నిధులు రాష్ట్రాలు ఖర్చు చేసే విధంగా కొత్త చట్టాన్ని తీసుకువచ్చి రాష్ట్రాలు భరించలేని విధంగా ఉపాధి హామీ పథకానికి కొత్త చట్టం తీసుకొచ్చారన్నారని విమర్శించారు. రూ. 28 లక్షల కోట్ల రూపాయలను సంపన్న కుటుంబాలకు పారుబకాయల పేరుతో ఖర్చు చేశారని, పేదవారికి అన్యాయం చేస్తున్నారని తెలిపారు. పార్లమెంటులో బిజెపి తమ అనుకూల బిల్లులు పాస్ చేయించుకుంటున్నారని మండిపడానదరు. ట్రంపు వెనిజులా అధ్యక్షుడిని చంపుతానంటున్నాడని, అమెరికా టారీఫ్‌ల పేరుతో పెంచుకుంటూ పోతున్న ట్రంప్‌కు అనుకూలంగా మోడీ వ్యవహరిస్తున్నారని అన్నారు. న్యూయార్క్‌లో జరిగిన సంఘటన ట్రంప్‌కు షాక్ ఇచ్చిందన్నారు.సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు రాష్ట్ర సమితి సమావేశంలో కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాలు, ఇతర విషయాలపై సమావేశంలో చర్చించడం జరిగింది

# దక్షిణాదిలో లిక్కర్ క్యాపిటల్‌గా తెలంగాణ

## ఒక్కొక్కరు యేడాదికి రూ.11,351 విలువైన మద్యం కోనుగోలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 23:** దక్షిణాది రాష్ట్రాల్లో మద్యం వినియోగంలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచి లిక్కర్ క్యాపిటల్‌గా మారింది. దేశ సగటుతో పోలిస్తే ఇక్కడ తలసరి మద్యం వినియోగం ఎక్కువగా ఉండటం గమనార్హం. ఏడాదికి సగటు తలసరి ఆల్కహాల్ వినియోగం 4.44 లీటర్లుగా ఉండగా, కర్ణాటక (4.25 లీటర్లు), తమిళనాడు (3.38 లీటర్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఏపీ 2.71 లీటర్లతో నాలుగో స్థానంలో ఉండగా, కేరళ 2.53 లీటర్లతో చివర్లో నిలిచింది. తెలంగాణలో ముఖ్యంగా బీరు వినియోగం గత ఏడాది కాలంలో అనూహ్యంగా పెరిగింది. వేసవికే పరిమితం కాకుండా ఏడాది పొడవునా బీరు వినియోగం సాగుతోంది. ఒక్కొక్కరు ఏడాదికి సగటున రూ.11,351 మద్యం కొనుగోలుకు ఖర్చు చేస్తున్నారు. ఇది దేశంలోనే అత్యధికం. అదే సమయంలో ఏపీలో సగటు వ్యక్తి ఏడాదికి రూ.6,399 మాత్రమే ఖర్చు చేస్తున్నాడు. ఈ భారీ మద్యం విక్రయాల వల్ల తెలంగాణ ప్రభుత్వ ఖజానాకు ఏటా సుమారు రూ.36,000 కోట్లకు పైగా ఆదాయం వస్తోంది. అయితే, ఈ ఆదాయం వెనుక సామాజిక, ఆరోగ్య సమస్యలు దాగి ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# నూతన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 23:** తెలంగాణలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించి సర్పంచ్‌లుగా, ఉప సర్పంచ్‌లుగా, వార్డు మెంబర్లుగా సోమవారం బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్‌లుగా, ఉప సర్పంచ్ లుగా, వార్డు మెంబర్లుగా బాధ్యతలు స్వీకరించిన సోదర సోదరీమణులకు నా శుభాకాంక్షలు అని సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. మంచి పాలన అందించి, పంచాయతీలను ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్ది, మీరంతా ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షి స్తున్నాను అంటూ ట్వీట్ చేశారు. కాగా, ఇటీవల మూడు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు సత్తాచాటారు. అధికార కాంగ్రెస్ పార్టీకి మూడింట రెండొం తులు సీట్లు దక్కాయి. పల్లెప్రజలు పట్టంకట్టడంతో క్షేత్రస్థాయిలో తమ ప్రభుత్వానికి ప్రజల అమోదం ఉందని కాంగ్రెస్ నేతలు ధీమా వ్యక్తం చేశారు.

# శ్రీచైతన్య కూకట్‌పల్లి జోన్‌లో బిఎస్‌రావు స్మారక జోనల్ క్రీడా పోటీలు-2025



**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త :** డా.బి.ఎస్. రావు స్మారక జోనల్ క్రీడా పోటీలు-2025నుఈ నెల(23)న శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్, హైదర్ నగర్‌లో విజయవంతంగా నిర్వ హించబడ్డాయి. ఈ పోటీలలో 14 బ్రాంచీల నుండి విద్యార్థినీ, విద్యా ర్థు లు ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉత్స వ వాతావరణంతో నిం పాయి. ఈ క్రీడా పోటీలను గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన క్యారమ్ క్రీడాకారిణి డాక్టర్ షేక్ హుస్నా సమీరా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఏజిఎం శివ రామకృష్ణ, రీజినల్ ఇన్ ఛార్జ్‌లు, జోనల్ ఇన్‌ఛార్జ్, ఆల్ ఇండియా స్పోర్ట్స్ రిసోర్స్ పర్సన్ ప్రిన్సిపల్స్ హాజరయ్యారు. సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రారంభమైన ఈ వేడుకలో జాతీయ జెండా, క్రీడా జెండాల ఆవిష్కరణ, క్రీడా జ్యోతి ప్రదర్శన, క్రీడా ప్రమాణ స్వీకారం, మార్చ్ పాస్ట్ నిర్వహించ బడ్డాయి. అనంతరం పరుగు పందాలు, ఖోఖో, వాలీబాల్, త్రో బాల్, షాట్పుట్ వంటి వివిధ క్రీడా పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ సర్వతోముఖా భివృద్ధిని ప్రోత్స హిస్తూ విజయవంతంగా ముగిసింది.


సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ T.G. లిమిటెడ్
ఆపరేషన్ : వికారాబాద్ సర్కిల్,
టెండర్ ప్రకటన నం. 13/25-16

మెటీరియల్స్ యొక్క అవసరం కొరకు అర్హులైన బిడ్డర్ల నుండి బిడ్స్ కోరబడుతున్నవి. 1) ధరూర్‌లో 33/11KV ... SS వద్ద అదనపు 3.15 MVA PTR 1 నం. యొక్క స్థాపన. 2) KDGL యొక్క 33/11KV ... SS వద్ద అదనపు 3.15 MVA PTR 1 నం. యొక్క స్థాపన. 3) D BAD యొక్క 33/11KV ... SS వద్ద అదనపు 3.15 MVA PTR 1 నం. యొక్క స్థాపన. 4) B BAD లో 33/11KV ... SS వద్ద అదనపు 3.15 MVA PTR 1 నం. యొక్క స్థాపన. 5) TNDRలో 33/11KV ... SS వద్ద అదనపు 3.15 MVA PTR 1 నం. యొక్క స్థాపన. 6) VKB (T) లో 33/11KV ... SS వద్ద 2.2KM కొత్త 11KV fdr యొక్క స్థాపన ... 11KV ... fdr యొక్క విభజన. 7) VKBలో 11KV ... fdr కు 11KV ... fdr యొక్క ఇంటర్‌లింక్. తదుపరి వివరాలకు www.tgsouthernpower.com దయచేసి వీక్షించండి. ... ఫోన్: 8712469736 లేదా 8712469716, ఇ-మెయిల్: sevktgspdcl@gmail.com
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్, TGSPDCL వికారాబాద్ సర్కిల్
DIPR.No.12417-PP/CL/Advt/1/2025-26, తేది: 22.12.2025



pnb Housing Finance Limited Ghar Ki Baat

అనుబంధం-IV-A -స్థిరాస్తి/ల యొక్క ఇ-వేలం/బహిరంగ అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యందు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ద్వారా చదువబడు రూల్ 8(6) నర్దేశిత ఇ-వేలం స్థిరాస్తుల అమ్మకపు ప్రకటన

రిజిస్టర్డ్ కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22, కె.జి. మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోను: 011-23357171, 23357172, 23705414, వెబ్ www.pnbhousing.com

B.O.: బంజారాహిల్స్ : 4వ అంతస్తు ... రోడ్ నం.2, బంజారాహిల్స్, హైదరాబాద్ - 500034

[illegible] ... M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ... www.pnbhousing.com ...

| ఋణం నెం./ఋణగ్రహీత పేరు/సహ-ఋణగ్రహీత/హామీదారు/ చట్టబద్ధ వారసులు (A) | డిమాండ్ మొత్తం మరియు తేదీ (B) | స్వాధీనత తరహా(C) | తనఖాపెట్టబడిన ఆస్తుల వివరణ (D) | రిజర్వు ధర (RP) (E) | బయానా (RP యొక్క10%) (F) | బిడ్ సమర్పణకు చివరి తేదీ (G) | బిడ్ ఇంక్రిమెంట్ రేటు(H) | తనిఖీ తేదీ మరియు సమయం(I) | వేలం తేదీ మరియు సమయం (J) | [illegible] (K) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| HOU/HYD/0622/997428 అమరదీప్ కుమార్/ అనితా కుమారి/స్పెటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ B.O.: బంజారా హిల్స్ | రూ. 37822253.20 & 4/6/2025 | సింబాలిక్‌గా స్వాధీనత | 3502.0.35.0 బ్లాక్ 1, ... సర్వే నం.83/1 ... గ్రామం, శేరిలింగంపల్లి మండలం, RR జిల్లా, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-509311. | రూ. 82418000.00 | రూ. 8241800.00 | 12/1/2026 | రూ. 5 లక్షలు | 2-జనవరి-2026 ఉ.11 గం.నుండి సా.5గం. కు | 13-01-2026, మ.02 గం.నుండి మ.03గం.కు | తెలియదు |
| NHL/HYD/0324/1238840 & HOU/HYD/0721/897631 ... బి.ఓ.: బంజారా హిల్స్ | రూ. 19157381.20 & 8/11/2024 | భౌతికంగా స్వాధీనత | ఫ్లాట్ నం. 4వ, 4వ అంతస్తు, ప్లాట్ నం.76 77 80 81, సర్వే నం. 32, ... గ్రామం, శేరిలింగంపల్లి, హైదరాబాద్, తెలంగాణ-509311, ఇండియా. | రూ. 19107000.00 | రూ. 1910700.00 | 12/1/2026 | రూ. 1 లక్ష | 2-జనవరి-2026 ఉ.11 గం.నుండి సా.5గం. కు | 13-01-2026, మ.02 గం.నుండి మ.03గం.కు | తెలియదు |

* దీనికి తదుపరి వడ్డీ, @ 18% P.A వర్తించే తగు వ్యయములు, ఖర్చులు మొదలైనవి చెల్లింపు తేదీ వరకు మరియు/లేదా రియలైజేషన్ వరకు ** PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి యొక్క ... [illegible]

(1). ... (2). ... (3). ... (4). ... M/s. C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ... www.bankeauction.com ... 9948562888/9392320800/7428193765 టోల్ ఫ్రీ నం.- 1800 120 8800, ఇ-మెయిల్: auction@pnbhousing.com, PNBHFL ... www.pnbhousing.com ... [illegible]

ప్రదేశము : బంజారా హిల్స్, తేది : 24.12.2025 సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


# విజయవాడలో జరగనున్న బిసి ఉద్యోగుల మహాసభను విజయవంతం చేయాలి

## రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (ముషీరాబాద్), డిసెంబరు 23, ప్రభాతవార్త:** జనవరి 8న విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరగబోయే బీసీ ఉద్యోగు మహాసభను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పిలుపు నిచ్చారు.

మంగళవారం హైదరాబాద్‌లోని బీసీ భవన్‌లో మహాసభకు సంబంధించిన గోడప్రతులను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్ నిబంధనను ఎత్తివేయాలని, పోస్టింగ్స్, బదిలీలలో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీసీ ఉద్యోగుల మహాసభ జరుపుతున్నామని తెలిపారు.

బీసీ ఉద్యోగుల పట్ల మేనేజ్మెంట్ నిర్లక్ష్యం వీడాలని, బీసీ ఉద్యోగులకు రావల్సిన అన్ని ప్రొవిజన్స్ తక్షణమే ఇవ్వాలని, అన్ని విద్యుత్ కంపెనీలలో 50శాతం డైరెక్టర్ పోస్టులు, చైర్మన్ పోస్టు లు బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీ ఉద్యోగులు ప్రమోషన్లలో రిజర్వేషన్లకై విద్యుత్ బీసీ ఉద్యోగులంతా పోరాడాలని సూచిం చారు. బీసీ ఉద్యోగు లందరూ ఏకమై, రాజ్యాధికారం దిశగా పునాదులు వేయాలని, మేధావులు ముందుకు వచ్చి బీసీలకు జరుగు తున్న అన్యా యాన్ని అరికట్టవలసిన బాధ్యత తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్య క్షులు జి.కే.వీర భద్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, విటిపిఎస్ రీజనల్ సెక్రటరీ శ్రీహరి మరియు అన్ని కంపెనీల ప్రతినిధులు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు నీల వెంకటేష్, రాజేందర్, రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.



బిసి ఉద్యోగుల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్.కృష్ణయ్య

# సైబరాబాద్‌లో తగ్గిన నేరాలు.. సైబర్ నేరాల్లో 11 శాతం తగ్గుదల

## మాదకద్రవ్యాల స్మగ్లర్లపై ఉక్కుపాదం

## అక్రమాలకు పాల్పడే అధికారులపై కఠినచర్యలు

## సమష్టిగా కృషి చేసి ఫలితాలు సాధించాం


## సైబరాబాద్ కొత్వాల్ అవినాష్ మొహంతి

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** సైబరాబాద్ పరిధిలో ఈ ఏడాది నేరాలు తగ్గాయని, సైబర్ నేరాల్లో 11 శాతం తగ్గడంతో పాటు ఇతర విభాగాల్లోనూ తగ్గాయని కమిషనర్ అవినాష్ మొహంతి తెలిపారు. సైబర్ నేరాలు తగ్గడం వెనుక పోలీసుల కృషితో పాటు ప్రజలు అప్రమత్తంగా వుండడం ఒక కారణమని ఆయన పెద్దదిగా వుందని ఆయ న అన్నారు. కమిషనరేట్‌కు దూరంగా వుండే ప్రాంతాల ప్రజలు ఆయా ప్రాంతాలలోని డిసిపిలు, ఎసిపిలను కలిసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చని ఆయన తెలిపారు. సివిల్ కేసుల్లో పోలీసుల పాత్ర పరిమితంగానే వుంటుందని ఆయన తెలిపారు. భూ తగాదాల్లో శాంతి



సైబరాబాద్ వార్షిక మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ అవినాష్ మొహంతి

అన్నారు. అయితే ఈ ఏడాది సైబర్ నేరాళ్లు దోచుకున్న సొమ్ము 404.61 కోట్ల రూపాయలకు పైగా వుండడం ఆందోళన కలిగించే అంశంగా ఆయన తెలిపారు. గచ్చిబౌలిలోని సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం నాడు సైబరాబాద్ వార్షిక మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సైబరాబాద్‌లో మాదకద్రవ్యాల స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపుతున్నామని, విధుల్లో అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 2025లో సైబరాబాద్ కమిషనరేట్‌కు శాంతి భద్రతల నిర్వహణ, నేరాల నివారణ సహా అనేక అంశాలలో మెరుగైన ఫలితాలు అందుకున్నామని ఆయన తెలిపారు. భౌగోళికంగా జనాభా పరంగా సైబరాబాద్ కమిషనరేట్ భద్రతల సమ స్య తలెత్తినప్పుడే తాము జోక్యం చేసుకుంటామని, భూమి ఎవరిదనే విషయం, ఇతరత్రా అంశాలు తమ పరిధిలోకి రావని కమిషనర్ చెప్పారు. సై బరాబాద్‌లో భూ తగాదాలు ఎక్కువగా వున్నాయని, ఈ తరహా కేసుల విషయంలో పోలీసులు అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని విచారణ జ రుపుతామని ఏకపక్షంగా దర్యాప్తు వుండదని ఆయన స్పష్టం చేశారు. సైబరాబాద్ పరిధిలో క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారులపై నిరంతరం నిఘా వు ంటుందని ఆయన తెలిపారు. సైబరాబాద్‌లో ఆర్థిక నేరాల సమస్య కూడా కొంత ఇబ్బందికరంగానే వుందని ఆయన తెలిపారు. ఈ విషయంలో పో లీసుల విచారణ కచ్చితంగానే వుంటుందని, సైబర్ నేరాల విషయంలో ప్రజలు అడ్డగోలుగా వచ్చే ప్రకటనలను నమ్మరాదని ఆయన కోరారు. ఈ త రహా కేసులో బాధితులను ఆదుకునేందుకు తమవంతుగా గట్టిగానే కృషి చేస్తున్నామని, నేరగాళ్ల అరెస్టు, సొమ్ము రికవరీ కూడా బాగానే వుంటోందని ఆయన అన్నారు. ఈ తరహా నేరాల నివారణ ప్రజా చైతన్యం వల్లే సాధ్యమవుతుందని మొహంతి తెలిపారు. మాదకద్రవ్యాల అంశాన్ని తీవ్రంగా ప రిగణిస్తున్నామని, ఈ కేసులపై విచారణ వేగంగానే సాగుతుందని, దీనికి సంబంధించి స్మగ్లర్లతో పాటు డ్రగ్స్ సరఫరాదారులపైనా చర్యలు తీసుకుంటున్నామని, ఈ ఏడాది 575 డ్రగ్స్ కేసుల్లో 1228 మంది అరెస్టు చేయడంతో పాటు 16.85 కోట్ల రూపాయల మాదకద్రవ్యాలను జప్తు చేశామని ఆయన వెల్లడించారు. ఇదే సమయంలో కోర్టు ఆదేశాల మేరకు 25.44 కోట్ల రూపాయల డ్రగ్స్‌ను దహనం చేశామని మొహంతి తెలిపారు. హత్యలు, బందిపోటు దోపిడీలు, వాహనాల చోరీలతో పాటు ఇతరత్రా కేసుల్లో 85 శాతం కేసుల్లో నేరగాళ్లు పట్టుబడగా నేరగాళ్లకు శిక్షల శాతం 47గా వుందని ఆయన తెలిపారు. చాలా కేసులు కోర్టుల్లో విచారణలో వుండడం వల్ల శిక్షల శాతం తగ్గిందని ఆయన తెలిపారు. ట్రాఫిక్ వ్యవస్థను చక్కదిద్దడానికి తమ వంతుగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. ఈ విషయంలో పౌరుల సలహాలు తీసుకుంటున్నామని, ఆచరణ యోగ్యంగా వున్న వాటిని అమలు చేస్తున్నామ ని కమిషనర్ తెలిపారు. ఈ ఏడాది సైబరాబాద్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో 850 మంది మరణించారని అంతకు ముందు ఏడాదితో పోలిస్తే ఇది 43 తగ్గిందని ఆయన అన్నారు. డ్రంకన్ డ్రైవ్ దాడులు నిరంతరం కొనసాగుతాయని ఆయన తెలిపారు. ఈ ఏడాది డ్రంకన్ డ్రైవ్ దాడు ల్లో 15,706 మందిపై కేసులు నమోదు చేయగా 385 మందికి జైలు శిక్షలు పడ్డాయని 13,447 మందికి కోర్టులు జరిమానాలు విధించాయని ఆ యన తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులకు 239.37 కోట్ల రూపాయల చలాన్లు విధించామని, ఇదంతా కెమెరాల ఆధారం గా జరిగిందని, పోలీసులు బలవంతంగా ఎవరికీ విధించినవి కావని మొహంతి తెలిపారు. మహిళలు, చిన్న పిల్లల భద్రతకు మరిన్ని చర్యలు తీసు కుంటున్నామని ఆయన తెలిపారు.

## అమెరికా వదిలేస్తే 3 వేల డాలర్ల ఆఫర్

**వాషింగ్టన్, డిసెంబరు 23:** అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న వలసదారులు స్వచ్ఛందంగా తమ స్వదేశాలకు తిరిగి వెళ్లేందుకు ట్రంప్ ప్రభుత్వం ఓ భారీ ఆఫర్ ఇచ్చింది. ఈ ఏడాది చివరిలోగా దేశం విడిచి వెళ్లేవారికి 3,000 డాలర్లు అంటే సుమారు రూ. 2.7 లక్షలు నగదుతో పాటు ఉచిత విమాన ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ఈనెల 22న హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం వెల్లడించింది. ఈ పథకంలో చేరేవారికి దేశం విడిచి వెళ్లనందుకు విధించిన సివిల్ జరిమానాలను కూడా రద్దు చేయనున్నట్లు స్పష్టం చేసింది. ఇందుకోసం వలసదారులు సిబిపి



హోమ్ మొబైల్ యాప్ ద్వారా తమ వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ పండుగ సీజన్‌లో అక్రమ వలసదారులు తమకు, తమ కుటుంబాలకు ఇచ్చుకోగల అత్యుత్తమ బహుమతి ఇదే. సిబిపి హోమ్‌యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, సమాచారం నింపితే చాలు, మిగతా ప్రయాణ ఏర్పాట్లన్నీ ప్రభుత్వమే చూసుకుంటుంది' అని హోంల్యాండ్ సెక్యూరిటీ ఒక ప్రకటనలో పేర్కొంది. అయితే, ఈ ఆఫర్‌ను వినియోగించుకోని వారిపై కఠిన చర్యలు తప్పవని ప్రభుత్వం హెచ్చరించింది. హోంల్యాండ్ సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టీ నోయెమ్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకపోతే, మేము వారిని గుర్తించి, అరెస్ట్ చేసి, దేశం నుంచి బహిష్కరిస్తాం. వారు మళ్లీ అమెరికాలోకి ఎప్పటికీ అడుగుపెట్టలేరని తేల్చిచెప్పారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు సుమారు 1.9 మిలియన్ల మంది అక్రమ వలసదారులు స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లారని, వేలాది మంది సిబిపి హోమ్ యాప్‌ను ఉపయోగించారని క్రిస్టీ నోయెమ్ తెలిపారు. గతంలో మే నెలలో 1,000 డాలర్లుగా ఉన్న ప్రోత్సాహకాన్ని ఇప్పుడు క్రిస్మస్ సందర్భంగా మూడు రెట్లు పెంచినట్లు ఆమె పేర్కొన్నారు.

## విధి నిర్వహణలో ప్రతిభ కనబరచిన పోలీసులకు రివార్డులు

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** పోలీసు శాఖలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ, మెరుగైన ఫలితాలు సాధించిన పోలీసు అధికారులు, సిబ్బందికి టెక్నికల్ విభాగం అదనపు డిజి శ్రీనివాసరావు మంగళవారం రివార్డులు అందజేశారు. డిజిపి కార్యాలయంలో జరిగి న మెగా రివార్డు కార్యక్రమంలో ఆయన 160 మందికి ఈ రివార్డులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పోలీసు శాఖలో అన్ని విభాగాల్లో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం బాగా పెరిగిందని, ఇది మరింత పెరగాలని తెలిపారు. ఈ పోలిసింగ్ మరింతగా మెరుగుపడాలని ఆయన సూచించారు. డేటా ఆ ధారిత విచారణ. పౌర సేవలను మరింత పారదర్శకంగా అందించడంలో సాంకేతిక పరిజ్ఞానం బాగా ఉపయోగపడు తుందని ఆయన తెలిపారు. రివార్డులు అందుకున్న వారిలో ఐటి సెల్ కో ఆర్డినేటర్లు, సభ్యులు 80 మంది వుండగా, టెక్నికల్ టీం సభ్యులు 71 మంది వున్నారు. ఐటి, సి విభాగం సిబ్బంది తొమ్మిది మంది వున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి కిరణ్‌కుమార్, అదనపుఎస్‌పిఇ రవిచంద్ర పాల్గొన్నారు.

## మంచు లక్ష్మి, మరో ఇద్దరు సిఐడి విచారణకు హాజరు

### బెట్టింగ్ యాప్‌ల గోల్‌మాల్ కేసు

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** అమా యకులను నిండా ముంచి కొందరి మరణానికి కారణ మైన బెట్టింగ్ యాప్‌లపై సిఐడి విచారణ కొన సాగుతోంది. ఈ కేసులో ఇప్పటికే సినీ నటులు ప్రకాష్ రాజ్, విజయ్ దేవరకొండ, రానా, నిధి అగర్వాల్, యాంకర్లు



క్షముఖి, అమృత చౌదరి సహా పలువురిని విచారించిన సిఐడి అధికారులు మంగళవారం నాడు మంచు లక్ష్మితో పాటు ఇన్‌ఫ్ల్యూన్సెర్లుగా వున్న రీతు చౌదరి, భయ్యా సన్నీ యా దవ్‌లను మూడు గంటలకు పైగా విచారించారు. లక్‌డికాపూల్‌లోని సిఐడి కార్యాలయంలో జరిగిన ఈ విచారణలో ముగ్గురుని సిఐడి అధికారులు బె ట్టింగ్ యాప్‌లకు సంబంధించిన అనేక అంశాలపై వివరాలు తీసుకున్నారు. యాప్‌లకు సంబంధించి జరిగిన ప్రమోషన్ల కోసం తీసుకున్న నగదు, ఆ యా కంపెనీలతో జరిగిన ఒప్పందాల గురించి సిఐడి అధికారులు వివరాలు సేకరించారు. ఈ యాప్‌ల వల్ల అమాయకులు నష్టపోతున్న విషయం మీకు తెలుసా...? ఎంతో మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్న విషయం మీకు తెలుసా...? ఒకవేళ తెలిస్తే మీరు కావాలని వీటికి ప్రచారం చేశా రా...? దీనివల్ల తలెత్తే పరిణామాలు మీకు తెలుసా...? అని సిఐడి అధికారులు ముగ్గురిని ప్రశ్నించినట్లు తెలిసింది. సిఐడి అధికారుల ప్రశ్నలకు మ ంచు లక్ష్మి సహా ఇద్దరు షాక్‌కు గురైనట్లు తెలిసింది. విచారణ తరువాత మరోసారం అవ సరం అయితే విచారణకు రావాలని ముగ్గురిని సిఐడి అధి కారులు ఆదేశించినట్లు తెలిసింది.

## డిసిఎం ఢీకొని హోంగార్డు మృతి

**హైదరాబాద్ (అత్తాపూర్) డిసెంబరు 23, ప్రభాతవార్త :** డిసిఎం ఢీకొని ఓ హోంగార్డు మృతి చెందిన ఘటన అత్తాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు వివరాల ప్రకారం...హాసన్‌నగర్‌కు చెందిన అబ్దుల్ సత్తార్ (48) టౌలిచౌకి పోలీసు స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు.మంగళవారం విధులు ముగించుకొని వెళ్తుండగా ఉప్పర్‌పల్లి పిల్లర్ నెంబర్ 191 స్కోడా షోరూం వద్దకు రాగానే వేగంగా వచ్చిన డిసిఎం అబ్దుల్ సత్తార్ మీదగా దూసుకెళ్లింది.తీవ్రగాయాలైన అతడు అక్కడికక్కడే మృతి చెందాగా మరో ఇద్దరికి గాయాలు అయ్యాయి.విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని మృతి చెందిన హోంగార్డును ఉస్మానియాకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# ప్రజలకు చేరువ చేయాలని లోక్‌భవన్‌గా పేరు మార్పు

### జోగుళాంబ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం

### గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 23, ప్రభాతవార్త:** రాజ్‌భవన్‌ను ప్రజలకు దగ్గరగా ఉండాలనే ఉద్దేశంతో లోక్ భవన్‌గా పేరు మార్చినట్లు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. మంగళవారం గవర్నర్ వనపర్తి, జోగుళాంబ గద్వాల జిల్లాలో ఆయన పర్యటించారు. జిల్లాల వారీగా ఐడీఓసీ సమావేశ హాల్‌లో జిల్లా అధికారులు, వివిధ రంగాల ప్రముఖులతో సమావేశమై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కవులు, కళాకారులు జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపునిచ్చారు. అలంపూర్ శ్రీ జోగులాంబ, బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలు చారిత్రకంగా, ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన క్షేత్రమని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. వికసిత భారత్ జాతీయ స్లోగన్ గా పేర్కొంటూ ప్రజలందరూ దేశాభివృద్ధికి పాటుపడాలని పేర్కొ న్నారు. వికసిత్ భారత్ దిశగా అన్ని శాఖల అధికా రులు సమన్వయంతో పనిచేయాలన్నారు. విద్య అత్యంత ముఖ్యమైన అంశమని పేర్కొంటూ, విద్యా రంగంలో గుణాత్మక అభివృద్ధి సాధించి, జిల్లాలో ఉత్తమ స్థాయికి తీసుకెళ్లాల్సి న అవసరం ఉందని గవర్నర్ పేర్కొన్నారు. టీబీ ముక్త భారత్ కార్యక్రమాన్ని జిల్లాల్లో సమర్థవంతంగా నిర్వహిస్తు న్నారని ప్రశంసించారు. ఈ సంద ర్భంగా గద్వాల కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. చేనేత స్టాల్ వద్ద కార్మికులతో మాట్లాడారు. గవర్నర్ కు గద్వాల చేనేత పట్టు చీర ఫ్రేమ్ ను జ్ఞాపికగా అందజేశారు. అంతకముందు ఐదో శక్తి పీఠం జోగు ళాంబ బాలబ్రహ్మేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గవర్నర్ వెంట ఎమ్మెల్యేలు తుడి మేఘారెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, విజేయుడు, ఎంపీ మల్లు రవి,ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు పాల్గొన్నారు.



జోగులాంబ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

# హెచ్‌సియులో ఎఐతో హైటెక్ మాస్ కాపీయింగ్

### నాన్‌టీచింగ్ ఉద్యోగ పరీక్షల్లో వెలుగుచూసిన ఘటన

### ఇద్దరు హర్యానా యువకుల అరెస్టు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), డిసెంబరు 23, ప్రభాతవార్త** గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో అధునాతన టెక్నాలజీ ఏఐని ఉపయోగించి హైటెక్ మాస్ కాపీయింగ్‌కు పాల్పడిన సంఘటన వెలుగు చూసింది. హెచ్‌సియులో నిర్వహిస్తున్న నాన్‌టీచింగ్ ఉద్యోగ నియామక పరీక్షల్లో వెలుగు చూసిన ఈ హైటెక్ మాస్ కాపీయింగ్ విషయం సంచలనంగా మారింది. అధునాతన ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లతో ప్రశ్నాపత్రాలను స్కాన్ చేసి, చెవి ఇయర్ ఫోన్‌తో జవాబులు విని పరీక్షల్లో రాస్తూ అభ్యర్థులు పట్టుబడ్డారు.

ఈ విషయమై ఇద్దరు హర్యానా యుకులు పట్టుబడగా, యూనివర్సిటీ అధికారులు ఇద్దరిని గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం.. గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నాన్ టీచింగ్ విభాగంలో జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ ఉద్యోగ నియామకాల కోసం ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈనెల 21వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గచ్చిబౌలిలోని వర్సిటీ క్యాంపస్ ఆవరణలో రాత పరీక్ష నిర్వహించారు. ఈ రాత పరీక్షకు హర్యానా రాష్ట్రానికి చెందిన అనీల్(30) సైతం హాజరయ్యాడు. కాగా పరీక్ష రాస్తున్న సమయంలో అనీల్ చెవిలో ఉన్న బ్లూటూత్ నుంచి పదేపదే బీప్ సౌండ్ రావడంతో ఇన్విజిలేటర్ తనిఖీ చేశాడు. బ్లూ టూత్‌కు స్కానర్‌ను గుర్తించగా, స్కానర్‌తో ప్రశ్నాపత్రాన్ని స్కాన్ చేసి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సాయంతో సమాదానాలు తెలుసుకొని రాస్తున్నట్లు గుర్తించారు. దీంతో అనీల్‌ను అదుపులోకి తీసుకున్న వర్సిటీ అధికారులు మిగిలిన విద్యార్థులను మొత్తం తనిఖీ చేశారు. ఇందులో హర్యానాకే చెందిన మరో యువకుడు సతీష్ వద్ద సైతం స్కానర్‌తో కూడిన బ్లూటూత్ లభించింది. ఇతను సైతం ప్రశ్నా పత్రాన్ని స్కాన్ చేసి ఎఐ సమాధానాలతో జవాబులు రాస్తున్నట్లు వెలుగు చూసింది. దీంతో ఇద్దరు యువకులను గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు. హెచ్‌సియు రిజిస్ట్రార్ దేవేష్ నిఘమ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### బీబీనగర్ ఎయిమ్స్‌ను సందర్శించిన జాగృతి కవిత

**బీబీనగర్, డిసెంబరు 23, ప్రభాతవార్త :**బీబీనగర్ ఎయిమ్స్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా మండల పరిధిలోని బీబీనగర్ ఎయిమ్స్ ను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎయిమ్స్‌లోని ఓపీ విభాగంతో పాటు పలు వార్డులను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవల ను రోగులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనం తరం ఎయిమ్స్‌లో కొనసా గుతున్న భవన నిర్మాణ పనులను పరిశీలించి నిర్మాణ పనుల పురోగతిపై సంస్థ ప్రతినిధులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఎయిమ్స్ డైరెక్టర్ అమితా అగర్వాల్‌తో భేటీ అయి ఆసుపత్రి నిర్వహణ, సదుపాయాలు, భవిష్యత్ విస్తరణ ప్రణాళికలపై చర్చించారు. బీబీనగర్ ఎయిమ్స్ లో ఉద్యోగాల పేరిట డబ్బులు వసూలు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చినట్టు అధికారులకు తెలిపారు. స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. ఆసుపత్రిలో రోగులు పడుతున్న ఇబ్బందులను తమ దృష్టికి తీసుకువచ్చారని రోగులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా చూడాలని ఆస్పత్రి అధికారులకు చెప్పారు. రోగులను ఆత్మీయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్కిరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, ఇతర అధికారులు, జాగృతి రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాచకొండ కొత్వాల్ సుధీర్‌బాబుకు అదనపు డిజిగా పదోన్నతి

### తెలుగు రాష్ట్రాల్లో ఈ స్థాయికి చేరిన మొదటి అధికారిగా గుర్తింపు

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** రాచకొండ పోలీసు కమిషనర్ గొట్టె సుధీర్ బాబు అరుదైన ఘనత సాధించారు. ఆయనకు అదనపు డిజి గా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఉమ్మడి ఎపిలో గ్రూప్ వన్ అధికారి ఒకరు అదనపు డిజి హోదా అందుకోవడం ఇ దే తొలిసారి. ఉమ్మడి ఎపిలో 1991లో గ్రూప్ వన్ అధికారిగా పోలీసు శాఖలో నేరుగా డిఎస్‌పిగా చేరిన ఆయన అనేకచోట్ల పనిచేశారు. సిటీ టాస్క్ ఫోర్స్ డిసిపిగా, మహబూబ్‌నగర్ ఎస్‌పిగా, శంషాబాద్, హైదరాబాద్ పశ్చిమ మండలంతో పాటు ట్రాఫిక్ డిసిపిగా పనిచేసిన ఆయన డిఐజిగా ప దోన్నతి అందుకున్న తరువాత వరంగల్ కమిషనరేట్‌కు తొలి కమిషనర్‌గా పనిచేశారు. అనంతరం ఐజిగా పదోన్నతి అందుకుని నగర ట్రాఫిక్ విభా గం అదనపు పోలీసు కమిషనర్‌గా, రాచకొండ అదనపు పోలీసు కమిషనర్‌గా, కమిషనర్‌గా పనిచేసి, మల్టీ జోన్ 1 ఐజిగా సేవలందించారు. రెండేళ్ల క్రితం సుధీర్ బాబును సర్కారు మరో దఫా రాచకొండ పోలీసు కమిషనర్‌గా నియమించింది. గ్రూప్ వన్ అధికారులు ఇప్పటి వరకు డిఐజి లేదా ఐజిలుగానే పదవీ విరమణ పొందారు. ఎపి, తెలంగాణలో ఈ ఘనత సాధించిన మొదటి అధికారి ఆయనే కావడం గమనార్హం. వచ్చే ఏడాది ఏప్రిల్ లో ఆయన పదవీ విరమణ చేయనున్నారు. 2001 ఐపిఎస్ బ్యాచ్ అధికారి అయిన సుధీర్ బాబుతో పాటు ఇదే బ్యాచ్‌కు చెందిన అకున్ సబర్వా ల్‌కు కూడా సర్కారు అదనపు డిజిగా పదోన్నతి ఇచ్చింది. ఆయన ప్రస్తుతం కేంద్ర సర్వీసులో వున్నారు. వచ్చే జనవరి ఒకటవ తేదీ నుంచి ఇద్దరు అధికారులు ఈ హోదాలో వుంటారు.

**ఆరుగురు ఐపిఎస్‌లకు డిఐజిలుగా పదోన్నతులు**

ఇదిలా ఉండగా రాష్ట్ర కేడర్‌కు చెందిన మరో ఆరుగురు ఐపిఎస్ అధికారులకు డిఐజిగా పదో న్నతి లభించింది. ఈ మేరకు ఉత్తర్వులు వెలు వడ్డాయి. 2012 బ్యాచ్‌కు చెందిన శ్వేత (హైద రాబాద్ సిసిఎస్‌లో డిసిపిగా ఉన్నారు), ఆర్. భా స్కరన్ (నిఘా విభాగం ఎస్‌పిగా వున్నారు), చంద



రాచకొండ కొత్వాల్ సుధీర్‌బాబు

నాదీప్తి (రైల్వేఎస్‌పిగా వున్నారు), కల్మేశ్వర్ సింగ న్వార్, రోహిణి ప్రియదర్శిని (కేంద్ర డిప్యూ టేషన్‌లో వున్నారు), విజయ్‌కుమార్ (సిద్దిపేట్ కమిషనర్‌గా ఉన్నారు)లకు డిఐజిలుగా పదోన్నతు లు లభించాయి. వీరంతా వచ్చే జనవరి ఒకటి నుంచి ఈ హోదాలో వుంటారు. అయితే వీరిని కొత్తస్థానాల్లో బదలీ చేయకుండా ఇప్పుడున్న స్థానా ల్లోనే కొనసాగేలా ఆదేశాలు జారీ అయ్యాయి.

## పెట్టుబడి పేరుతో మోసం.. రూ. కోటితో ఉడాయింపు

### తాజ్‌డెక్కన్ హోటల్‌లో నగదు తీసుకుని పరార్

### పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), డిసెంబరు 23, ప్రభాత వార్త:** పెట్టుబడి, ఆన్‌లైన్ కరెన్సీ, ట్రేడింగ్ పేరుతో రూ.కోటి మోసానికి పాల్పడిన సంఘటన పంజా గుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకొంది. నగరంలో కలకలం సృష్టించిన ఈ సంఘటన వివరాలు పంజాగుట్ట పోలీసుల కథనం ప్రకారం.. అత్తాపూర్ గోల్డెన్ హైట్స్‌కు చెందిన సివిల్ ఇంజనీర్ మహమ్మద్ ఒమర్ షరీఫ్(24) డిసెంబర్ 21న తన స్నేహితుడు హమీద్ అలీ అలియాస్ ఫహద్ ద్వారా ఇతేశామ్ అనే వ్యక్తిని కలిశారు. ఈక్విటీ, కరెన్సీ, ఆన్‌లైన్ గోల్డ్ ట్రేడింగ్‌లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని, తక్కువ బ్రోక రేజ్‌తో ఆన్‌లైన్ కరెన్సీగా మారుస్తామని ఒమర్ షరీఫ్‌ను వారిద్దరు నమ్మించారు. ఈ మాటలు నమ్మిన ఒమర్ షరీఫ్ తన కుటుంబ సభ్యుల నుంచి సమీకరించిన రూ.కోటి నగదును 21న సాయంత్రం 6 గంటల సమయంలో బంజారా హిల్స్‌లోని తాజ్‌డెక్కన్ హోటల్‌లో ఇతేశామ్, ఫహద్‌లకు అప్పగించాడు. నగదు తీసుకున్న అనంతరం కొంతసేపు వేచి ఉండాలని చెప్పి ఇద్దరూ అక్కడే ఉండమని సూచించారు. రెండు గంటలపాటు ఎదురు చూసినా వారు తిరిగిరాక పోవడంతో అతనికి అనుమానం వచ్చింది. అప్పటికే హోటల్ లాబీలో ఉన్న ఫహద్‌ను ప్రశ్నిం చగా, ఇతేశామ్ నగదు తీసుకుని పారిపోయాడని, అతని ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉందని చెప్పాడు. దీంతో కంగుతిన్న ఒమర్ షరీఫ్ తాను మోసానికి గురైనట్లు గ్రహించి పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇతేశామ్‌కు ఫహద్ సైతం సహకరించాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో పోలీసులు సెక్షన్ 303(2), 318(4) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు. సీసీ టీవీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. ప్రత్యేక బృందాన్ని రంగంలోకి దింపారు.

## నేడు ముగియనున్న టిజి సెట్ పరీక్షలు

### రెండు రోజుల్లో 80శాతానికిపైగా హాజరు

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** సోమవారం ప్రారంభమైన టిజి సెట్ పరీక్షలు నేడు(బుధవారం) ముగియనున్నాయి. అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డిగ్రీ లెక్చరర్ల నియా మకం అర్హత కోసం నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అర్హత పరీక్ష (టిజి సెట్)- 2025 పరీక్షలు రెండో రోజు ప్రశాంతంగా జరిగాయి. రెండు రోజులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల్లో 80 శాతానికిపైగా అభ్యర్థులు హాజరైనట్టు సెట్-2025 మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ బి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించి ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని కార్యాలయంలో ఉన్న టిజి సెట్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి, ఓఎస్డీ ఆచార్య జితేంద్ర కుమార్ నాయక్ ఉదయం 8:30 గంటలకు పరీక్షల పాస్‌వర్డ్ విడుదల చేవారు. మంగళశారం రాష్ట్ర వ్యాప్తంగా మేనేజ్మెంట్, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్, చరిత్ర, ఫిజికల్ ఎడ్యుకేషన్, సోషియాలజీ, కామ ర్స్, ఫిలాసఫీ, మాథమెటికల్ సైన్స్, ఫిజికల్ సైన్సెస్, పబ్లిక్ అడ్మి నిస్ట్రేషన్, సైకాలజీ, ఎన్విరాన్ మెంటల్ స్టడీస్ విభాగాల్లో సెట్ పరీక్షలు జరి గాయి. టిజి సెట్ -2025 పరీక్షలకు 45,127 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఓయూలోని కమాండ్ కంట్రోల్ కేంద్రం ద్వారా ప్రతి పరీక్షా కేంద్రాన్ని రియల్ టైమ్‌లో పర్యవేక్షి స్తున్నట్లు మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ శ్రీనివాస్ తెలిపారు. రెండు రోజుల్లోనూ దరఖాస్తు చేసుకున్న వారిలో 80శాతానికి పైగా విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు వెల్లడించారు.

## తీరు మారని విద్యుత్ ఎస్పీడిసిఎల్

### పదేపదే తప్పుడు బిల్లులు పునరావృతం

### దినసరి కూలికి రూ.7,122 కరెంట్ బిల్లు

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త :** కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిందన్న చందంగా తెలంగాణ స్టేట్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఎస్పీడీసీఎల్) తయారయింది. ఈ విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో తప్పుడు బిల్లులు పదే పదే పునరావృతం అవుతున్నాయి. అత్యాధునిక సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చామని గొప్పగా చెప్పుకునే డిస్కంలు తప్పుడు బిల్లులు మాత్రం తరచూ వినియోదారులను ముప్పుతిప్పలు పెడుతున్నాయి. తరచూ తప్పుడు బిల్లులు రావడం సర్వసాధారణవమైంది. తాజాగా వనపర్తి జిల్లాలో ఎస్పీడీసీఎల్ విద్యుత్ వినియోగానికి సంబంధించి ఓ దినసరి కూలికి బిల్లుతో షాకిచ్చింది. ఈ జిల్లాలోని కదుకుంట్ల గ్రామానికి చెందిన వెంకటేశ్ ఓ నిరుపేద కూలి. భార్య, భర్తలు ఇద్దరూ కూలీ పనిచేసుకుంటూ ఇద్దరు పిల్లలతో జీవనం సాగిస్తున్నారు. వీరికి రెండు రూములతో ఓ నివాస గృహం ఉంది. ప్రతి నెలా ఈ నివాసానికి సుమారు రూ.200 కరెంట్ బిల్లు వస్తుంది. అయితే తెలంగాణ ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన గృహజ్యోతి పథకానికి అర్హులైనప్పటికీ గతంలో బిల్లు పెండింగ్ ఉండడంతో అమలు కావడం లేదు. దీంతో విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించగా పెండింగ్‌లో ఉన్న బిల్లు కట్టి మీటర్ మార్చుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలో రూ.813 పెండింగ్ బిల్లును చెల్లించాడు. తదుపరి అధికారులు కరెంట్ మీటర్ మార్పించారు. దీంతో నెల తిరిగి చూసేసరికి జీరో బిల్లు వస్తుందని పెట్టించిన కరెంట్ మీటర్ వెంకటేష్‌ను అవాక్కు గురి చేసింది. జీరో బిల్లు కాదు కదా, గతంలో కంటే రూ.200 రూపాయలే కాకుండా, ఏకంగా రూ.7,122 బిల్లు చేతిలో పెట్టడంతో వెంకటేష్ షాక్‌తిన్నాడు. కూలీ పనిచేసుకుని బతికే తాను ఇంత బిల్లు ఎలా కట్టాలని ఆందోళన చెందుతున్నాడు. అయితే విషయం విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్తే చేస్తాం, చూస్తాం అనే సమాధానాలు తప్ప అసలు సమస్యను దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ అధికారులు పరిష్కరించడం లేదు. నిరుపేదనైన తనకు అధిక బిల్లు విషయంలో సరైన న్యాయం చేయాలని, గృహజ్యోతి పథకాన్ని వర్తింపచేయాలని వేడుకుంటున్నాడు.

# ప్రమాదకర చట్టాలకు కేంద్రం ఆమోదం

### లేబర్ కోడ్‌లతో ఉద్యోగ భద్రత కరవు

### శాంతి బిల్లు దేశానికి అత్యంత ప్రమాదకరం

### సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** ఈ నెల 2 నుంచి 19 వరకు జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో కేంద్రం ప్రమాదకరమైన చట్టాలకు ఆమోదం తెలిపిందని సిపిఐఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు విమర్శించారు. లేబర్ కోడ్‌లతో ఉద్యోగ భద్రతకి భంగం వాటిల్లనుందని, శాంతి బిల్లు దేశానికి అత్యంత ప్రమాదకరమన్నారు. సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యాలయం ఎంబి భవన్‌లో బివి రాఘవులు రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, టి జ్యోతితో కలిసి మంగళవారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా బివి రాఘవులు మాట్లాడుతూ.. ఈ మధ్య ముగిసిన పార్లమెంట్ సమావేశాల్లో దేశానికే అత్యంత ప్రమాదకరమైన నాలుగు చట్టాలకు మోడీ సర్కారు ఆమోద ముద్ర వేసుకున్నదనీ, వాటి పరిణామాలు దేశ ప్రజలకు తీవ్ర నష్టాన్ని కలిగించబోతు న్నాయన్నారు. కార్పొరేట్లకు అధిక లాభాలు గడించేలా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం దుర్మార్గ మన్నారు. కోడ్‌లతో కార్మికులు సమ్మె హక్కును కోల్పోతారనీ, ఉద్యోగ భద్రత ఉండదనీ, కనీస వేతనాల కోసం కార్మికులు బేరసారాలు ఆడే హక్కును కోల్పోతారని వివరించారు. ఈజ్‌ఆఫ్ డూయింగ్ మెథడ్ అంటే కార్మికుల హక్కులను కాలరాయడమేనని స్పష్టం చేశారు. ఇప్పటివరకూ విద్యుత్ పంపిణీ వ్యవస్థ 99 శాతం ప్రభుత్వ ఆధీనంలో నడిచేదనీ, దాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టేందుకే విద్యుత్ సవరణ చట్టాన్ని మోడీ సర్కారు చేసిందని విమర్శిం చారు. ఈ చట్టం వల్ల క్రాస్ సబ్సిడీ ఎగిరిపోతుందనీ, రైతులు, పేదలు ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని కోల్పోతారని తెలిపారు. సబ్సిడీ మీద విద్యుత్ పొందుతున్న విద్యా సంస్థలు, ఆస్పత్రులు ఆ సౌకర్యాన్ని కోల్పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు

. తెలంగాణలో మూడో డిస్కమ్ ఏర్పాటును రేవంత్‌రెడ్డి సర్కారు ప్రకటించడాన్ని తప్పుబట్టారు. లాభాలు వచ్చే వాటిని ప్రయివేటు కంపెనీలకు అప్పగించి, నష్టాలు వచ్చే వాటిని ప్రభుత్వ ఆధీనంలో ఉంచి క్రమంగా ప్రజలకు సేవలను తగ్గించే కుట్ర దీని వెనుక ఉందని విమర్శించారు.

జీ రాం జీ చట్టం రాష్ట్రాలకు పెనుభా రంగా మారబోతున్నదనీ, ఆర్థిక ఇబ్బందులతో రాష్ట్రాలు 40 శాతం నిధులను ఖర్చుచేయకపోతే కేంద్రం ఇచ్చే 60 శాతం నిధులను ఆపేస్తుందని తెలిపారు. ఆ చట్టం ద్వారా దేశంలోనే ఎక్కువ పనిదినాలను వాడుకుంటున్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోబో తున్నాయని అన్నారు. దీంతో గిరిజనులు, ఆదివాసీలు, దళితులు ఎక్కువ నష్టపోతారని చెప్పారు. న బ్‌కా బీమా సబ్‌కా రక్ష కాదు...సబ్‌కే బీమా కరోడ్‌పతికా రక్ష అనే ఇన్సూరెన్స్ చట్టంలో మార్పులున్నాయనీ, విదేశీ సంస్థలకు ఇన్సూరెన్స్ రంగంలో వంద శాతం పెట్టుబడులు పెట్టే అవకాశాన్ని మోడీ సర్కారు కల్పించిందని రాఘవులు విమర్శించారు. శాంతి పేరుతో తీసుకొస్తున్న న్యూక్లియర్ లయబులిటీ బిల్లు విదేశీ సంస్థలు కంపెనీలు స్థాపించే అవకాశాన్ని కలిస్తుందనీ, ప్రమాదాలు జరిగితే కంపెనీల బాధ్యత కాదని ఆ చట్టంలో పేర్కొనటం దేశానికే ప్రమాదకరమని బివి రాఘవులు మండిపడ్డారు. తెలంగాణలో సర్ ప్రక్రియ ప్రారంభమైందనీ, త్వరలో నోటిఫికేషన్ ఇస్తామని గ్యానేశ్ కుమార్ ప్రకటించారనీ, సర్ పేరుతో బీజేపీకి మేలు చేసే నిర్ణయాలను ఈసీ తీసుకుంటున్నదని విమర్శించారు. బీజేపీ చేతుల్లో ఈసీ పావుగా మారిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ మాట్లాడుతూ...నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో వారంతా కలిసికట్టుగా పనిచేయాలని ఆకాంక్షి ంచారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీల అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయిం చాలని కోరారు. ఓఆర్‌ఆర్ అవతలకు పరిశ్రమలను తరలించి ఆ భూములను పారిశ్రామికవేత్తలకే అప్ప గించాలని చూడటం సరిగాదన్నారు. ఆ పేరుతో రూ.50 లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను రూ.5వేల కోట్లకే పారిశ్రామిక వేత్తలకు కట్టబెట్టబో తున్నారనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో దీనిపై అసెంబ్లీలో చర్చ జరగాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో సీపీఐ(ఎం) నేతను కిరాయి గుండాలతో హత్య చేయించిన కాంగ్రెస్ నేతలను వెంటనే అరెస్టు చేసి కఠి నంగా శిక్షి ంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు.

## ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయాలి

### మార్చి 10న బస్‌భవన్ ముట్టడి

### ఆర్‌టిసి బిసి ఉద్యోగుల సంఘం

### సర్వసభ్య సమావేశంలో జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఆర్‌టిసి)ని ప్రభుత్వంలో విలీనం చేయాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆర్‌టిసిలో పనిచేసే ఉద్యోగ, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ మార్చి 10న బస్ భవన్ ముట్టడి చేపట్టనున్నట్టు తెలిపారు. మంగళవారం హైదరాబాదులో ఆర్‌టిసి బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆర్‌టిసి బిసి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఈ నిరంజన్ అధ్యక్షతన వహించారు. ముఖ్య అతిథులుగా బిసి జేఏసీ చైర్మన్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ .. ఆర్‌టిసిలో పనిచేస్తున్న బిసి ఉద్యోగ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అవుట్ సోర్సింగ్ విధానం రద్దుచేసి ఖాళీగా ఉన్న డ్రైవర్, కండక్టర్ పోస్టులను శాశ్వత ప్రతిపదికగా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్‌టిసి కార్మికుల శ్రమ ఫలితంగానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఆర్‌టిసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం విజయవంతంగా నిర్వహించడంలోఉద్యోగులు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని, సంస్థను లాభాల్లోకి తీసుకు వస్తున్న కార్మికులకు సింగరేణి కార్మికుల తరహాలో ఆర్‌టిసి లాభాల్లో కూడా ఉద్యోగులు, కార్మికులకు 30 శాతం వాటా ఇవ్వాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.

# డాక్టరు కాక ముందే 'ఊరి చికిత్స'కు ఉత్సాహం



ఓ యువతి అనుకోకుండానే తన ఊరికి సేవ చేయాలన్న సంకల్పాన్ని నెరవేర్చుకుంది. ఊహించని స్థాయిలో వచ్చిన ఆదరణను అది పుచ్చుకుని. 2700 మంది ఓటర్లున్న వైశాఖపురం సర్పంచ్‌గా ప్రజాసేవకు అంకురార్పణ చేసింది కావలి నిఖిత.

ఆ గ్రామంలో 548ఓట్ల మెజారిటీతో విజేతగా నిలిచింది. ఆమె మూడో సంవత్సరం మెడిసిన్ చదువుతున్న నిఖిత రాష్ట్రంలో ఎన్నికైన సర్పంచులలో అతి పిన్న వయస్కురాలు కావడం విశేషం కూడా. పేరుకు తగ్గట్టుగానే పుట్టిన నేల సొంతూరు సేవకు దిగింది.

తల్లి టీచరు, తండ్రి డిప్యూటీ కలెక్టరు. పైగా ఆ గ్రామం బిసి (ఎ)కులానికి రిజర్వ్ కావడంతో ఆమెలో ఉత్సాహం ఉరకలు వేసింది . ఆమె అంతరాంతరాలలో ఉన్న సేవాభావం తట్టిలేపింది. నిఖితకు మహిళా ఓటర్ల నుంచే గట్టి మద్దతు లభించిందని నమ్ముతోంది.

తనది మారుమూల పల్లెటూరు, తన గ్రామానికి బస్సే రాదు. ఎందరు మహిళలున్నా బస్సు లేకుంటే మహాలక్ష్మ ి మేలెలా? అనుకుంటూనే ముందుకు సాగుతోంది. ఊరికి బస్సు రప్పించడమే ధ్యేయంగా పెట్టుకుంది. తెలంగాణలోని వనపర్తి జిల్లాలోని పెబ్బేరుమండలం వైశాఖపురం గ్రామ సర్పంచ్‌గా గెలిచిన ఆమెకు గ్రామానికి ఏమి చేయాలో స్పష్టమైన అవగాహన కూడా ఉంది. తల్లితండ్రులిద్దరూ ప్రభుత్వ కొలువులో ఉన్నందున సేవా దృక్పథం దానంతటదే పాదుకొల్పింది. ప్రాథమిక, పౌర, మౌలిక సదుపాయాలను మెరుగు పరచకలిగితేనే తనకు సార్థకత ఉంటుందని అలా జరిగి నప్పుడే తనను అందలం ఎక్కించిన అతివల హితైభిలాషిగా మారుస్తుందని భావిస్తోంది. ఆ ఊరికి మరో సమస్య తాగు నీటి సమస్య. పైప్‌లైన్‌ల వంటి మౌలిక వనరులు కూడా మృగ్యమే. దానికి భగీరథ ప్రయత్నం చేయాల్సి ఉంది. ఒక వైద్య విద్యార్థిగా తన గ్రామీణ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడం తనకు తృప్తి కలిగించే అంశంగా నిఖిత 'చెలి' ప్రతినిధికి వివరించింది.

- నెలవెట్లు సతీష్ కుమార్ రెడ్డి

# తిరుప్పావై

## 9వ పాశురము



తూమణిమాడత్తుశుత్తుమ్
విళక్కెరియ
తూపమ్ కమళ త్తుయిలణై మేల్
కణ్ వళరుమ్ మామాన్‌మగళే!
మణిక్కదవమ్ తాళ్ తిఱవాయ్,
మామీర్! అవళై యెళుప్పీరో,
ఉన్నగళ్ దాన్,
ఊమైయో? అన్ఱి చ్చెవిడో,
ఆనన్దలో?
ఏమ ప్పెరున్దుయిల్
మన్దిరప్పట్టాళో?
మామాయన్ మాదవన్ వైగున్దన్
ఎట్రోన్ఱ
నామమ్ పులవుమ్ నవిన్ఱేలో
ఎమ్బావాయ్.

భవనము మంచి మణులతో నిర్మింపబడినది. ప్రకాశవంతమైన దీపములు, అగరుధూపముల పరిమళము, అన్ని సమయములలో నిదురించుటకు అనువైన పడక. దానిపై నిదురించుచున్నది. కృష్ణుని మేనమామకూతురైన ఓ గోపిక, ఆ గదితలుపులు మణులతో నిర్మించ బడినవి. వెలుపలి గోపికలు లోపలి గోపికను గొళ్ళెము తీయమని కోరుతున్నారు. ఆమెతల్లిని "నీకూతురు మూగదా? చెవిటిదా? రోగిష్టిదా? గాఢనిదుర వచ్చునట్లు మంత్రం వేశారా? అడుగుతున్నారు. మహామాయావి అయిన కృష్ణుణ్ణి ఓ వైకుంఠ వాసా, 'మాధవా' అని కీర్తించి, ఆ గోపికను లేపమని కోరుతున్నారు.

ఫలం: 'భక్తి కలుగుతుంది. '

# అందానికి మెరుగులు



అందానికి మెరుగులు అందాన్ని అందరూ కోరుకుం టారు. అందుకోసం భారీగా ఖర్చు చేసేస్తుంటారు కూడా! అయితే, చిన్నచిన్న పొరపాట్ల వల్ల ఆ ఖర్చంతా బూడిదలో పోసిన పన్నీరుగా మారుతుంది. అందాన్ని అందరూ కోరుకుం టారు. అందుకోసం భారీగా ఖర్చు చేసేస్తుంటారు కూడా! అయితే, చిన్నచిన్న పొరపాట్ల వల్ల ఆ ఖర్చంతా బూడిదలో పోసిన పన్నీరుగా మారు తుంది. అలా కాకుండా ఉండాలంటే.. ఇలా చేయండి. సన్‌స్క్రీన్ లోషన్స్ బయటికి వెళ్లినప్పుడే రాసుకోవాలని చాలామంది అనుకుంటారు. కానీ, ఇంటిలోపల కూడా యూవీ కిరణాల ప్రభావం ఉంటుంది. అందువల్ల ఇంట్లో ఉన్నప్పుడు కూడా సన్‌స్క్రీన్ లోషన్స్ వాడటం మంచిది. అలాగే.. మేకప్ బ్రష్‌లను రెగ్యులర్‌గా శుభ్రం చేస్తుండాలి. లేకుంటే, అందులో బ్యాక్టీరియా చేరి, చర్మ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ఇక మరికొందరైతే రాత్రి పూట మేకప్ తీయ కుండానే పడుకుంటారు. ఇలా చేయడం వల్ల చర్మరంధ్రాలు మూసుకు పోయి.. మొటిమలు, డల్ స్కిన్‌కు దారితీస్తుంది. అందుకని పడుకునే

# కెరియర్‌లో ఎదగాలా?

కష్టపడి పనిచేస్తారు... మంచి ఫలితాలు రాబడ తారు... అయినా కెరియర్‌లో ఎదిగే విషయానికి వచ్చేసరికి ఆడవాళ్ళు వెనకబడతారు. దీనికి వాళ్లను వాళ్ల మార్కెటింగ్ చేసుకోలేకపోవ డమే కారణం అంటారు. బెర్నాడెట్ జాయ్. క్రాష్ యువర్ మనీ గోల్స్ సంస్థ సీఈఓ. ఈమె ఎదగడానికి ఏం చేయాలో కూడా చెబు తున్నారు....సెల్ఫ్ మేడ్ మిలియనీర్... బెర్నడెటికి ఉన్న పేరు/ కానీ ఈ ఏషియన్ అమెరికన్ ఒకప్పుడు ఓ సాధారణ ఉద్యోగం. హెచ్‌ఆర్ రిక్రూటర్గా పదేళ్ల పనిచేశారు. చాలామంది మహిళలు ఎంత బాగా పనిచేసినా... తమ నైపుణ్యాలను, సాధించిన విజయాలను చెప్పు కోవడంలో తడబడటం గమనిం చారు. బెర్నాడెట్. అదే వారిని వెనకపడేలా చేస్తున్నామని గ్రహించారు. తన విషయంలోనూ ఆత్మపరిశీలన చేసుకున్నాకే ఉద్యోగాన్ని వదిలి వ్యాపారబాట పట్టారు. ఆంత్రప్రెన్యూర్గా రాణిస్తున్నారు. తనకు సాయపడిన 3 సూత్రాలను ప్రపంచంతో పంచుకున్నారిలా...



**లింక్‌లో పంచుకోండి:** కెరియర్లో స్థిరపడాలి. ముందుకు సాగాలనుకునే వారికి సాయపడే వేదిక లింక్డిన్. అయితే దాన్ని రెజ్యూమెకి ప్రతిరూపంలా మార్చొద్దు. సంబంధిత మీ హెడ్లైన్, సమ్మరీ సెక్షన్లలో తాజా విజయాలకు చోటిస్తూ వెళ్లండి. మీ నైపుణ్యాలను పరిచయం చేసే విష యాలకే ఖాతాలో చోటివ్వండి.. మీ ప్రతిభను, ప్రారంభాన్ని చూపే మార్గమిది.


**ఫీడ్బ్యాక్ కోరండి:** ఏదైనా వస్తువును కొనేప్పుడు ఖీఫీడ్‌బ్యాక్ తెలుసుకుంటాం... అవునా? మీ పని, ఉత్పత్తి వంటి విషయాలలోనూ ఫీడ్‌బ్యాక్ తీసుకోవడం మర్చిపోవద్దు. దాని ప్రకారం మీ పనితీరులో మార్పులూ చేసుకోవాలి. లింక్‌లో అది రెకమెండేషన్‌గా కనిపిస్తుంది. మీరు పనిచేసిన వారి నుంచి రెకమెండేషన్ కోరొచ్చు. నా ఖాతాలో అవి చాలానే కనిపిస్తాయి. నా వ్యాపారాభివృద్ధికి అది చాలా ఉపయోగపడింది. నా బలాలివి అని చెప్పుకొంటే సరిపోదు. ఎదుటివారూ గుర్తించినప్పుడే మరింత ప్రయోజనం.

# 'దమ్ కీ రోటి'



విభిన్న రుచులకు హైదరాబాద్ నెలవు. ఆ వెరైటీలను ఆస్వాదించడంలో హైదరా బాదీలు ముందుంటారు. బేకరీ ఫుడ్‌లో ద బెస్ట్‌గా నిలుస్తుంది 'దమ్ కీ రోట్ట్. ముఖ్యంగా ఇస్లామిక్ క్యాలెండర్‌లో మొదటి నెల ముహర్రమ్ మాసం పది రోజులు దమ్ కీ రోట్ట్‌కు బాగా గిరాకీ ఉంటుంది. నిజాం కాలంలో ముహర్రమ్ సందర్భంగా బీదసాద లకు వీటిని పంచే సంప్రదాయం ఉండేది. టీ సాసర్ పరిమాణంలో ఉబ్బెత్తుగా ఉండే ఈ కుకీస్ రుచి పసందుగా ఉంటుంది. పోషకాల ఖజానాగానూ పేరుంది. గోధుమపిండి, సాబుదానా, తేనె, వెన్న, పాల ఉత్పత్తులు రంగరించి వెజిటబుల్ ఆయిల్‌లో వేయించి చేస్తారు. ఎగ్ ఫ్రీ కావడంతో శాకాహారులూ లాగించేయొచ్చు. సాధారణంగా ముహర్రమ్ మొదటి పదిరోజులూ వీటి విక్రయాలు సాగుతాయి. ఈ దఫా నెలంతా విక్రయించ డానికి బేకరీదారులు సిద్ధమ య్యారు. వీటి ధర రూ.400 నుంచి రూ. 750 వరకు పలుకు తున్నది. ఇంకెందుకు ఆలస్యం దమ్ కీ రోట్ట్‌ను మీరూ ఆస్వాదించేయండి.

# స్పెర్మ్‌తో ఫేషియల్..



ఛీ.. ఏంటిదీ... వినడానికే చాలా ఇబ్బందిగా ఉంది కదూ! ఈమధ్య ఓ టీవీ షోలో హాలీవుడ్ అందాల నటికిమ్క ర్దాషియాన్...నా చర్మ సౌందర్య రహస్యం స్పెర్మ్ ఫేషియల్ అని చెప్పినప్పుడు అందరూ అలానే నోరెళ్లబెట్టారు. ఇంతకీ ఆ స్పెర్మ్ ఎక్కడినుంచి సేకరిస్తారో తెలుసా... ప్రత్యేకంగా పెంచిన సాల్మన్ చేపల నుంచి, వాటి వీర్యంతోనూ, అందులోంచి సేకరించిన ఎన్ఎతోనూ రకరకాల సౌందర్యోత్పత్తుల్నీ తయారు చేస్తున్నారు. చర్మాన్ని బిగుతుగానూ, యవ్వనంగానూ మార్చడానికి పలు రసాయనాలతో చేసే బొటాక్స్ ఇంజక్షన్లను వాడుతుంటారు చాలామంది. అయితే ఈ స్పెర్మ్ ఫేషియల్స్, ఫిల్లర్స్ ఇప్పుడు ఆ బొటాక్స్‌కు "ప్రత్యామ్నాయంగా మారాయట. మనదేశంలో కూడా అందుబాటులో ఉన్న ఈ ఫేషియల్ ధర యాభై వేలకు పైమాటే మరి.

## రంగవల్లి



19 చుక్కలు,
5 వరుసలు, ఇటు
అటు వదిలి
5 వరకు



- పద్మ పుల్లమరాజు
సీతారాంబాగ్



## ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా: ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్ ట్యాంక్‌బండ్, డిబిఆర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80. Gmail: cheli@vaartha.com

కృత్రిమ మేధతో రూపొందించిన ముగ్గులు పంపవద్దు

## తెర

# 'దండోరా' .. ప్రీ రిలీజ్ ఈవెంట్



వైవిధ్యమైన చిత్రం కలర్ ఫొటో, బ్లాక్‌బస్టర్ మూవీ 'బెదురులంక 2012' చిత్రాలను నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొందించిన తాజా చిత్రం 'దండోరా' ఈ చిత్రంలో శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మోనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య, అదితి భావరాజు తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఈ ఈవెంట్‌లో..అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. .. 'దండోరా' నిర్మాత బెన్నీ గారి చిత్రాలంటే నాకు చాలా ఇష్టం. ఆయనకు సినిమా మీద ఉండే అభిరుచి నాకు చాలా ఇష్టం. ఆయనెప్పుడూ టేస్ట్ ఉన్న చిత్రాల్నే నిర్మిస్తుంటారు. మళ్లీ డిసెంబర్ 25న ఈ'దండోర్తాతో ఆయనకు విజయం దక్కాలి.' అని అన్నారు...శివాజీ మాట్లాడుతూ.. ..'నా సోదరుడు అనిల్ రావడంతో మా సినిమా మరింత మందికి రీచ్ అవుతుంది. డప్పు సౌండ్ వింటే నాకు పూనకం వస్తుంది. నిర్మాత బెనర్జీ ఎంతో అభిరుచి ఉన్న వ్యక్తి. మంచి కథల్ని సెలెక్ట్ చేసుకోవడం అంత సులభమైన పని కాదు. బెనర్జీ గారికి కథల మీద మంచి పట్టు ఉంది.'దండోర్తా తరువాత ఆయన్ను చూసే తీరు మారుతుంది.' అని అన్నారు...నవదీప్ మాట్లాడుతూ.. ..'దండోర్తాలో ఏదో ఒక కొత్త విషయం, మ్యాటర్ ఉందని మాత్రం జనాల వరకు రీచ్ అయింది. డిసెంబర్ 23 నుంచే మేం ప్రీమియర్లను వేస్తున్నాం. ర్మాత రవీంద్ర బెనర్జీ ముప్పానేని మాట్లాడుతూ.. ..మురళీ నాకు మూడేళ్ల క్రితం స్టోరీ చెప్పాడు. అప్పటి నుంచి మా ప్రయాణం కొనసాగుతూనే ఉంది.'దండోర్తా లాంటి చిత్రాన్ని సపోర్ట్ చేయాలంటే ఆర్టిస్టులు, టెక్నీషియన్ల సపోర్ట్ ఎంతో అవసరం.

# 'రౌడీ జనార్ధన' తో విజయ్ దేవరకొండ అందరినీ అలరిస్తాడు: దిల్‌రాజు



స్టార్ హీరో విజయ్ దేవరకొండ ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ లో నటిస్తున్న క్రేజీ మూవీ 'రౌడీ జనార్ధన' స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్‌రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. టాలెంటెడ్ యంగ్ డైరెక్టర్ రవి కిరణ్ కోలా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తు న్నారు. రూరల్ యాక్షన్ డ్రామా నేపథ్యంతో భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా 'రౌడీ జనార్ధన' సినిమా రూపొందుతోంది. ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ ను ఈ రోజు హైదరాబాద్‌లో విజయ్ దేవరకొండ అభిమానుల కేరింతల మధ్య గ్రాండ్ గా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలోప్రొడక్షన్ డిజైనర్ డినో శంకర్ మాట్లాడుతూ డైరెక్టర్ రవికిరణ్ ఈ సినిమా కోసం నన్ను అప్రోచ్ అయ్యాడు. ఆయనను మొదటిసారి కలిసినప్పుడే ఎంత పెద్ద విజన్ తో ఉన్నాడు డీవోపీ ఆనంద్ సి చంద్రన్ మాట్లాడుతూ రౌడీ ఫ్యామిలీ అందరికీ హాయ్. మీకు రౌడీ జనార్ధన టైటిల్ గ్లింప్స్ నచ్చిందని నమ్ముతున్నాను. డైరెక్టర్ రవికిరణ్ కోలా మాట్లా డుతూ మీ అందరి లాగే నేను కూడా విజయ్ దేవరకొండ అభిమానిని. నేను అభిమానించే కీర్తి సురేష్, రాజు గారు వంటి వారితో కలిసి ఈ సినిమా చేస్తున్నాను. రౌడీ జనార్ధన టైటిల్ మీకు నచ్చిందని అనుకుంటున్నా.. అన్నారు.ప్రొడ్యూసర్ దిల్ రాజు మాట్లాడుతూ రౌడీ జనార్ధన టైటిల్ గ్లింప్స్ మీకు చూపించేం దుకు రవి కిరణ్ కొద్ది రోజులుగా తన టీమ్‌తో వర్క్ చేస్తూ వచ్చాడు. మూడు రోజుల క్రితం ఈ సినిమాను ఎలా చూపించబోతున్నాం అనేది చిన్న స్టోరీ రివీల్ చేశాడు. విజయ్ దేవరకొండ డిఫరెంట్ డిఫరెంట్ మూవీస్ చేస్తూ వచ్చాడు కానీ తొలిసారిగా ఈ మూవీలో ఆంధ్రలోని ఈస్ట్ గోదావరి యాసలో మాట్లాడిస్తున్నాం. విజయ్ ఈస్ట్ గోదావరి యాసలో మాట్లాడటం ఈ స్టోరీ విన్నప్పుడు నాకు యూనిక్‌గా అనిపించింది. ఇది.

# 'వృషభ' ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేస్తుంది



ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ బన్నీవాస్ మలయాళ స్టార్ హీరో మోహన్ లాల్ నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ 'వృషభ'. ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని ఈ నెల 25న గీతా ఫిలిం డిస్ట్రిబ్యూషన్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొ స్తోంది.

'వృషభ' ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేస్తుంది 'వృషభ' చిత్రాన్ని కన్నెక్ట్ మీడియా, బాలాజీ టెలిఫిల్మ్స్, అభిషేక్ ఎస్ వ్యాస్ స్టూడియోస్ బ్యానర్లపై శోభాకపూర్, ఏక్తా ఆర్ కపూర్, సి.కె. పద్మ కుమార్, వరుణ్ మాథుర్, సౌరభ్ మిశ్రా, అభిషేక్ ఎస్ వ్యాస్, ప్రవీర్ సింగ్, విశాల్ గుర్నాని, జూహిపరేఖ్ మెహతా నిర్మిస్తున్నారు. విమల్ లహోటి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న 'వృషభ' సినిమాను దర్శకుడు నందకిషోర్ మలయాళం, తెలుగులో రూపొందించారు. ఈ రోజు ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ కార్య క్రమంలోనటుడు బలగం సంజయ్ మాట్లాడుతూ ఏడాది కిందట 'వృషభ' సినిమా షూటింగ్ చేశాం. షూటింగ్ మొత్తం ముంబైలో జరిగింది. మోహన్ లాల్ గారితో కలిసి నటించడం మర్చిపోలేను. నటుడు అలీ మాట్లాడుతూ ఈ చిత్ర దర్శకుడు నందకిషోర్ కన్నడలో చేసిన ప్రతి సినిమా హిట్టే. పొగరు, కరెంట్ తీగ వంటి చిత్రాలు ఆయనవే. ఈ సినిమాను ఎంతో కష్టపడి నందకిషోర్ రూపొందించారు. హీరో సమర్జిత్ లంకేష్ మాట్లాడుతూ 'వృషభ' బిగ్గెస్ట్ యాక్షన్ ఫిలిం. అలాగే లవ్, ఫాదర్ సన్ మధ్య ఎమోషన్ కూడా చాలా ఉంటుంది. మోహన్ లాల్ గారితో నటించేప్పుడు మొదట భయం వేసింది. ఆయనే నన్ను ఎంకరేజ్ చేసి నటించేలా చేశారు.


# 'ఆర్‌కె దీక్ష' చిత్ర నూతన పోస్టర్ లాంచ్



ఆర్ కె ఫిలిమ్స్, సిగ్ధ క్రియేషన్స్ బ్యానర్‌లో డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ నిర్మాణ దర్శకత్వంలో బిఎస్ రెడ్డి సమర్పణలో ఢీ జోడి ఫేమ్ అక్స ఖాన్, అలేఖ్య రెడ్డి హీరోయిన్స్‌గా, కిరణ్ హీరోగా నటిస్తూ ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం శిరీ దీక్ష. తులసి, అనూష,కీర్తన, ప్రవల్లిక, రోహిత్ శర్మ కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రానికి రాజ్ కిరణ్ సంగీతం అందించగా మేఘన శ్రీను ఎడిటర్ గా పనిచేశారు. విడుదల దగ్గర పడుతున్న సందర్భంగా చిత్ర ప్రముఖుల చేతుల మీదగా ఈ చిత్ర నూతన పోస్టర్ లాంచ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు చిత్ర నిర్మాత మండలి సెక్రటరీ తుమ్మల ప్రసన్నకుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శక నిర్మాత పితాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికి ధన్యవాదాలు సమర్పకులు డి.ఎస్.రెడ్డి మాట్లాడుతూ... ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ నమస్కారం. దీక్ష అనే చిత్రంలో నటీనటులు ఎంతో ఉత్సాహంగా నటించి సినిమాలో చేశారు.నటుడు కిరణ్ మాట్లాడుతూ... వేదికను అలంకరించిన అందరికీ నా నమస్కారం. దీక్ష చిత్రంలో హీరోగా నటించినందుకు గర్వంగా ఉంది. ఎన్నో విషయాలలో బిజీగా ఉండే రామకృష్ణ గారు అన్ని బాధ్యతలు నిర్వహిస్తూ ఈ సినిమా చేయడం గొప్ప విషయం. నటి అక్సా ఖాన్ మాట్లాడుతూ... అందరికి నమస్కారం. ఈరోజు మా దీక్ష చిత్ర పోస్టర్ లాంచ్ విడుదలకు వచ్చిన అందరికీ ధన్యవాదాలు.

# ఎక్స్‌పీరియన్ ఇచ్చే సినిమా 'ఈషా'

దర్శకుడు శ్రీనివాస్ మన్నె



ఇటీవల లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి లాంటి సూపర్‌హిట్ కల్ట్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటి ద్వయం తాజాగా 'ఈషా' పేరుతో ఓహారర్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుక రాబోతున్నారు. శ్రీనివాస్ మన్నె దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ఈ నెల25న చిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో అఖిల్‌రాజ్ విలేకరులతో మాట్లాడారు.ఆ విశేషాలివి.

**రాజు వెడ్స్ రాంబాయి సక్సెస్ తరువాత కొంత గ్యాప్ లోనే ఈషా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు?**

అనుకోకుండా ఈసినిమా విడుదల డేట్ కుదిరింది. రాజు వెడ్స్ రాంబాయి కంటే ముందు ఒప్పుకున్న సినిమా ఇది. అడిషన్ ఇచ్చి సెలెక్ట్ అయిన సినిమా ఇది. దర్శకుడు 'ఈషా' శ్రీనివాస్ రాగా గారు నన్నుఎంపిక చేసుకున్నారు. ప్రేక్షకులు ఈ సినిమా ను కూడా ఆదరిస్తారని నమ్మకం ఉంది.

**ఈషా కథ వినగానే మీకు ఎలా అనిపించింది?**

ఈ కథ చెప్పగానే ఎంతో షాకింగ్‌గా అనిపించింది. నేను ఎంతో ఎంగేజ్ అయ్యాను.

**కథ వినగానే మీరు ఉలిక్కిపడ్డారా?**

కథ చెప్పినప్పుడు నేను కూడా ఉలిక్కి పడ్డాను.

**ఈ సినిమాలో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

వినయ్ అనే పాత్రను చేస్తున్నాను. నలుగురు చిన్నపుటి స్నేహితుల్లో నేను ఒకర్ని. త్రిగుణ్, సిరి, హెబ్బా పటేల్, మైమ్ మధు వంటి మంచి నటులతో తో కలిసి నటించడం సంతోషంగా ఉంది.

**దర్శకుడు శ్రీనివాస్ మన్నె గురించి?**

సినిమా పట్ల కన్విక్షన్, క్లారిటి ఉన్న దర్శకుడు. థ్రిలింగ్ ఎలిమెంట్స్ విషయంలో ఆయన చాలా స్ట్రాంగ్. ఇది తప్పకుండా విజయవంతం అవుతుందని అనుకుంటున్నాను.

# డైమండ్ డెకాయిట్ మూవీ టీజర్ రిలీజ్



హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్ లో సినీ ప్రముకుల సమక్షంలో విన్నుత్నం గా హీరో పార్ధ గోపాల్ మరియు హీరోయిన్ మేఘన టీజర్ ని ప్రేక్షకులు మరియు పాత్రికేయ మిత్రుల కరత్వాలా ధ్వనుల మధ్య మూవీ టీజర్ ని రిలీజ్ చేసారు ముందుగా హీరో పార్ధ గోపాల్ మాట్లాడుతూ నేను మా డైరెక్టర్ సూర్యజి యాదవ్ గారు గత మూడు సంవత్సరాలనుండి జర్నీ చేస్తూ చాలా ఒడి దుడుకులు ఎదుర్కొని ఇ చిత్రాన్ని తెర కేక్కించ్చినాము ఈరోజు మీ అందరి సమక్షంలో టీజర్ రిలీజ్ చేయటం చాలా ఆనందంగా వుంది, డైమండ్ డెకాయిట్ ఒక ఫ్యామిలీ ఎమోషనల్ రివంజ్ డ్రామా 2026 ఫిబ్రవరి లో ప్రేక్షకులు ముందుకు తీసుకువస్తున్నాం హీరోయిన్ మేఘన మాట్లాడుతూ ఇ సినిమాని చాలా కష్ట పడి పనిచేసాము ముఖ్యంగా మా డైరెక్టర్ గారు మరియు హీరో ప్రొడ్యూసర్ గా చేసిన పార్ధ గోపాల్ గారు అందరం కష్ట పడి పనిచేసాము మీ అందరి సపోర్ట్ కావాలి థాంక్ యు. మ్యూజిక్ డైరెక్టర్ పెద్దపల్లి రోహిత్ మాట్లాడుతూ ఇ మధ్య చిన్న సినిమాలు బాగా ఆడుతున్నాయి ఇ సినిమా కూడా అదే కోవలోకి వస్తుంది అని ఆశిస్తున్నాను డైరెక్టర్ సూర్య జి యాదవ్ గారు మాట్లాడుతూ ఇ సినిమా అంత కడప జిల్లాలో అరవై లొకేషన్స్ లో చాలా వ్యయ ప్రయాసలు పడి మా హీరో మరియు ప్రొడ్యూసర్ పార్ధ గోపాల్ గారు ఎక్కడ రాజి పడకుండా నిర్మించి నటించారు

भारतीय गुणवत्ता परिषद
QUALITY COUNCIL OF INDIA
QCI Creating an Ecosystem for Quality

Honouring the legacy of our beloved former Prime Minister, Bharat Ratna Late Shri Atal Bihari Vajpayee, aligned with the **Hon'ble Prime Minister Shri Narendra Modi**'s vision of Viksit Bharat 2047, and under the guidance of Shri Piyush Goyal, Hon'ble Minister of Commerce and Industry, on the eve of **Sushasan Divas**,

# Quality Council of India is Raising the Benchmark for Growth

# Introducing Next-Gen Reforms




QCI's Commitment

**In the last few years, QCI has been trying to transform India's quality ecosystem, making accreditation faster, smarter, and more accessible, with reforms that have delivered:**

**Clean Air Priority**
New accreditation scheme for calibration of air quality monitoring equipment

**Digital Ease**
NABL Portal revamp with **23,000+** test options and **2,500+** equipment types for smooth, hassle-free processing

**Rewarding Excellence with Ease**
Labs with **10+ years** of strong performance get simple desktop surveillance

**ZED Made Faster, Digital**
ZED Bronze Certification in **24 hours** and end-to-end online process for ZED Certification

**Fast Recognition**
**48-hour** recognition for Soil Health Card Labs and MELT Scheme Labs

**Longer Accreditation for Labs**
Labs now get **4-year** accreditation instead of **2 years**

*Our Humble Attempts: Listening to Stakeholders, Driving Change*

## QCI's Bold Reforms for Viksit Bharat

Building on the progress of our quality journey, we now accelerate the trajectory, driving the next wave of transformation.

*The Big Leap Forward*

### Powering the Quality Engine

**Unveiling the Q Mark - *Desh ka Haq***
Know your lab, hospital, and MSME through the QR-coded Mark of Quality. Full Disclosure, No Fake Certificates

**From Inspection to Trust**
Less paper. Less time. Fewer inspections. Higher trust. A low-friction ecosystem

**Expanding Assessor Pool across Boards and Divisions**
Lowering entry barriers to bring young experts to reach the last mile

**Quality Setu**
A secure ticket-based system for time-bound grievance and feedback resolution

**One-Stop Accreditation Platform**
Launching a single, paperless modular platform to replace multiple accreditation portals

### *Industry & MSMEs*

NDIE — National Division for Industry Excellence

***Empowering India's Economic Backbone-Our 6 Crore+ MSMEs***

**QCI-Industry Partnership**
QCI to mentor & support Tier-2 & Tier-3 suppliers to achieve ZED and Lean certification

**Making Indian products ready for global standards**
**1,00,000 MSMEs** and **SHGs (ODOP)** to be trained in quality, packaging and branding in 2026

**Shop floor Best Practices Playbook for MSMEs**
Empowering every small business to get accustomed to global quality practices, strengthening everyday shop floor performance

**Reducing Fees for ZED and Lean Certification**
Ensuring access affordability, quality and recognition to India's last mile entrepreneur

### *Industry & Labs*

NABL — National Accreditation Board for Testing and Calibration Laboratories

***Endeavouring to make India the Testing Capital of the World***

**Introducing Model Scope for Medical Testing Laboratories**
Ensuring uniformity in accredited scope of medical laboratories

**Technical Skilling for Laboratory Personnel**
**5,000** lab personnel to be trained in technical skills in 2026 to build a stronger, safer national testing ecosystem

**Self-declaration for Authorized Signatories**
Approval of proposed signatory for NABL assessor within **48 hours**

**Allowing 48-hour Scope Extension**
Removing long waits for laboratories to expand services-approval for similar product/method/test/analyte under existing scope

**Zero Additional Fee**
Eliminating additional fee for product-based accreditation when test parameters are already covered

### *Healthcare*

NABH — National Accreditation Board for Hospitals and Healthcare Providers

***Driving Patient Safety First, in Every Hospital, Every Pincode***

**Direct, trusted guidance through NABH's MITRA programme-no middlemen**
Trained, verified mentors officially empanelled to guide hospitals, especially in smaller towns

**Relaxed Occupancy Norm**
Opening accreditation to hospitals at **20% occupancy**

**Graded Penalties**
Shifting from blanket bans to graded penalties with guidance and course correction

**Gunvatta Pathshala**
Role-based skilling for doctors, nurses, and technicians in patient safety and accreditation

**Desktop Surveillance for Consistent Performers**
AI-assisted form filling and desk-based monitoring to reduce on-site inspections for consistently performing hospitals

NABCB — National Accreditation Board for Certification Bodies

***Ensuring Local Products Reach Global Markets***

**Introducing Accredited Certification for Indigenously Manufactured Products**
Ensuring seamless acceptance of Indian Products across Global Supply Chain

**Quality Passport for Indian Products & Services**
Globally aligned NABCB accredited Certifications for Faster Market Access

**Quality in New-Age Tech Areas**
Fast track accreditation of Certification Bodies for Drones and Cybersecurity Sectors

*As we soar towards our national vision, we remain firmly grounded in our purpose.*

*Scan to Know more*

QCI BOARDS: NABCB, NABH, NABL, NABET, NBQP

QCI DIVISIONS: PADD Project Analysis and Documentation Division, PPID Project Planning & Implementation Division, NDIE, QCI Strategy & Policy Division

QCI INITIATIVES: गुणवत्ता गुरुकुल, गुणवत्ता संकल्प, SARPANCH SAMVAAD, Quality City Nashik, ONDC FOUNDED & SUPPORTED BY QCI

*This pictorial representation of map of India does not purport to be the political map of India and is not in conformity with the map of India as published by Survey of India*

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.